ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 29, పేజీలు : 10+4 వెల : 6.50

**అమెరికా అధ్యక్ష బరిలోకి మళ్లీ జోబైడెన్!** 5లో

**అక్కడ స్కూలు ఫీజు యేడాదికి రూ.1.34 కోట్లు**

# 'ముందస్తు'కూ రెడీ



## సిఎం కెసిఆర్‌ను ఎదుర్కొనేందుకు బిజెపి వ్యూహరచన

### బిఆర్ఎస్ అవినీతిపైనే 'కమలం' పోరు

### రాష్ట్ర బిజెపి నేతలకు ఢిల్లీలో దిశానిర్దేశం చేసిన అధిష్ఠానం

### 3న అమిత్ షా, 22న ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణకు రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి28:** తెలంగాణలో అధికారమే లక్ష్యంగాబిజెపి పావులు కదుపుతోంది. బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముందస్తు ఎన్నికలకు ప్రాధాన్యత ఇస్తే ఏ విధంగా ఎదుర్కోవాలనే దానిపై బిజెపి అధిష్ఠానం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర బిజెపి నేతలను అప్రమత్తం చేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రానికి చెందిన బిజెపి జాతీయ కార్యవర్గ నేతలు మంగళవారం ఢిల్లీకి చేరుకుని ఢిల్లీలోని జేపీ నడ్డా నివాసంలో కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో సమావేశమయ్యారు. కేంద్ర పెద్దలు దాదాపు గంటన్నరపాటు రాష్ట్రంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ,వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అనుసరించాల్సిన వ్యూహాలు,ప్రణాళికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న పార్టీ కార్యక్రమాల గురించి ఆరా తీసిన అధినాయకత్వం.. బిజెపి బలోపేతానికి చేపట్టే కార్యాచరణపై స్పష్టతను ఇచ్చారు. నేతలమధ్య నెలకొన్న వివాదాలపై కూడా ఈ సమావేశంలో కీలకంగా దృష్టి సారించినట్లు సమాచారం. మద్యం కుంభకోణం,కెసిఆర్ కుటుంబ పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నేతలకు అమిత్ షా,నడ్డా సూచించారు. ముఖ్య నేతలు ప్రజల్లోకి వెళ్లాలని, అనవసరం అంశాల జోలికి వెళ్లకూడదని అధిష్ఠానం పలు సూచనలు చేసింది. రాష్ట్రంలో కార్యక్రమాలు నిర్వహించేందుకు బండి సంజయ్‌కి స్వేచ్ఛనిచ్చినట్లు సమాచారం. మార్చి 3వ తేదీన తెలంగాణకు అమిత్‌షా రానున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో అధికారిక కార్యక్రమంలో పాల్గొని బీదర్‌లో జరిగే పార్టీ కార్యక్రమంలో షా పాల్గొననున్నారు. అమిత్ షా హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పార్టీ ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. అదే విధంగా మార్చి22న తెలంగాణకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రానున్నట్లు తెలుస్తోంది. కెసిఆర్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టేలా కార్యక్రమాలను నిర్వహించాలని ≫2

## మంత్రి పదవులకు సిసోడియా, సత్యేంద్రజైన్

# రాజీనామా





### వెంటనే ఆమోదించిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

### మనీలాండరింగ్ కేసులో జైల్లో ఉన్న సత్యేంద్ర

### సిసోడియాకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

### సిబిఐ అరెస్టుపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం


### ఢిల్లీ హైకోర్టుకు అప్పీలు చేయొచ్చని సూచన

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో మంగళవారం నాడు మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. లిక్కర్ స్కాంలో ఎనిమిది నెలల క్రితం అరెస్టయిన సత్యేంద్ర జైన్‌తో పాటు ఆదివారం నాడు అరెస్టయిన ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలు తమ పదవులకు రాజీనామా చేశారు. వీటిని ఢిల్లీ సిఎం కే జ్రీవాల్ వెంటనే ఆమోదించారు. మరోవైపు మద్యం కుంభకోణంలో మనీష్ సిసోడియాకు సుప్రీం కోర్టులో చుక్కెదురయ్యింది. తన అరెస్టు విషయంలో జోక్యం చేసుకోవాలని, అరెస్టును కొట్టివేయాలని కోరుతూ సిసోడియా దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో వరుసగా చోటుచేసుకుంటున్న అనూహ్య పరిణామాలు అరవింద్ కేజ్రీవాల్ సర్కారును మరింత ఇర కాటంలో నెట్టింది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను గత ఆగస్టు నుంచి సిబిఐ, ఈడీఅరెస్టు చేయక పోవడం తెలిసిందే. సిసోడియాను సిబిఐ పలుమార్లు విచారించడంతో పాటు ఆయన ఇంటిని, కార్యాలయాన్ని సోదాలు చేయడం విదితమే. ఈ సందర్భంగా తన వద్ద ఏమీ లభిం చలేదని, సిబిఐ కావాలనే తనను టార్గెట్ చేసిందని సిసోడియా ఆరోపించగా దీనిపై సిబిఐ ≫2

**లిక్కర్ స్కాం...**

## ఐదుగురికి బెయిల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ గత ఏడాది నవంబర్ నెలలో దాఖలు చేసిన ఛార్జి షీట్‌లో ≫2



## భైంసాలో ఆర్ఎస్ఎస్ మార్చ్‌కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి28:** భైంసాలో ఆర్ఎస్ఎస్ మార్చ్‌కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.భైంసాలో నిర్వహించే ఆర్ఎస్ఎస్ మార్చ్‌కు ఉన్నత న్యాయస్థానం షరతులతో కూడిన అనుమతిచ్చింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ర్యాలీ నిర్వహించాలని ఆదేశించింది. 500 మంది మాత్రమే ర్యాలీలో పాల్గొనాలని సూచించింది. మసీదుకు 300 మీటర్ల దూరంలో ర్యాలీ నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. ఎటువంటి క్రిమినల్ హిస్టరీ లేనివారు మాత్రమే ర్యాలీలో పాల్గొనాలని ఆదేశించింది. మసీదు దగ్గర ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ర్యాలీలో ≫2

## స్వచ్ఛ భారత్‌లో తెలంగాణ నం.1

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** స్వచ్ఛ భారత్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిమూడు నెలల కోసారి ప్రకటిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్‌గ్రామీణ అవార్డుల్లో మరోసారి తెలంగాణ తన సత్తా చాటింది. రెండు వేర్వేరు విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో రెండు స్థానాలు దక్కించుకుని దేశంలోనే నెంబర్ వన్‌గా మరోసారి తెలంగాణ తలెత్తుకొని నిలిచింది. స్టార్‌త్రీ విభాగంలో తెలంగాణలోని సిద్దిపేట జిల్లా, జగిత్యాల జిల్లాలు దేశంలో మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. మూడో స్థానంలో కేరళ, రాష్ట్రంలోని కొట్టాయం జిల్లా నిలిచింది. అలాగే స్టార్ ఫోర్ విభాగంలో తెలంగాణలో రాజన్న సిరిసిల్ల జిల్లా, 2వ స్థానంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ జిల్లారాగా, మూడవ స్థానాన్ని తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా దక్కించుకుంది. కాగా గతంలోనూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రకటించే ప్రతి అవార్డుల్లోనూ తెలంగాణ మొదటి మూడు స్థానాల్లో నిలుస్తూనే ఉంది. గ్రామ, మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు వస్తూనే ఉన్నాయి. ఈ అవార్డులు రావడంలో రాష్ట్ర స్థాయిలో కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారుల నుంచి స్థానికంగా గ్రామ సిబ్బంది వరకు అందరి కృషి ఉందన్నారు. వాళ్లందరినీ మంత్రి ఎర్రబెల్లి అభినందించారు.

# 'సంక్షేమం'లేని ఇల్లు లేదు

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

### 26 వేల స్కూళ్లలో మౌలిక సదుపాయాలు

### ప్రభుత్వ ఆధ్వర్యంలో మొదటిసారి వృద్ధుల సంరక్షణ కేంద్రం: మంత్రి కెటిఆర్



ఎల్లారెడ్డిపేటలో మంగళవారం వృద్ధుల సరంక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణలో హనుమాన్ గుడిలేని ఊరులేనట్టే..ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. మంగళవారం మంత్రి కెటిఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాలలతో పాటు సిరిసిల్ల పట్టణంలో పర్యటించారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో రెండు పడక గదుల పట్టాలను లబ్దిదారులకు మంత్రి అందజేశారు. ఎల్లారెడ్డిపేటలో గిఫ్టఏ స్మైల్ కార్యక్రమంలో బాగంగా రెండు వేల మంది విద్యార్థులకు కెటిఆర్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆ తరువాత ప్రభుత్వ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వృద్దుల సంరక్షణ కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదవాని ముఖంలో చిరునవ్వు, ఆనందం చూసే ప్రభుత్వం తమదన్నారు. సమగ్ర కుటుంబ సర్వే క్షేత్రస్తాయి సమగ్ర విచారణ ఆదారంగా ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను పారదర్శకంగా అందిస్తున్నట్లు తెలిపారు. 1980 దశకంలో అప్పటి సిఎం ఎన్‌టిఆర్ హాయంలో బలహీన వర్గాలకు గృహ నిర్మాణ కార్యక్రమం ప్రారంబమైందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒక కోటి కుటుంబాలు ఉండగా 40 లక్షల ఇండ్లను మంజూరు చేసినట్లు లెక్కలు చెబుతున్నాయని క్షేత్ర స్థాయిలో మాత్రం లెక్కల్లో తేడాలున్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితి లేకుండ ఉండేందుకు అర్హులకు మాత్రమే గృహాలు అందేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు ప్రభుత్వం సాగుతుందన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాను ≫2



### తప్పుడు సమాచారం ఇచ్చిన వారిని

# వదలొద్దు

## ప్రీతి కేసులో మెడికల్ కాలేజీపై గవర్నర్ తమిళిసై సీరియస్

### అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని కాళోజీ వర్సిటీకి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి28:** డాక్టర్ ప్రీతి ఘటనతో మెడికల్ కాలేజీలపై గవర్నర్ తమిళిసై దృష్టి సారించారు. డాక్టర్ ప్రీతి అరోగ్యం సరిగా లేదని సమాచారం ఇచ్చిన కాళోజీ హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీ వీసీకి గవర్నర్ లేఖ రాశారు. ప్రీతి ఆరోగ్యంపై తప్పుడు సమాచారం ఇచ్చి నిందితుడ్ని కాపాడేందుకు ప్రయత్నించారని యూనివర్సిటీ అధికారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. మెడికల్ కాలేజీలో యాంటి రాగింగ్ చర్యలు గట్టిగా తీసుకోవాలని గవర్నర్ తమిళిసై సూచించారు. మహిళా మెడికోలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

ఇలాంటి సంఘటనలతో ఎలాంటి ఉదాసీనత లేకుండా తక్షణం స్పందించి కాలేజీలలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతి మెడికల్ కాలేజీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే... పీజీ మెడికోల డ్యూటీ సమయాలు,వారికి సంబంధించి సరైన విశ్రాంతి లాంటి అంశాలపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. మహిళా మెడికోల కోసం కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని గవర్నర్ తమిళిసై ఆదేశించారు.

ర్యాగింగ్ వేధింపుల తరహా ఘటనలు జరిగినప్పుడు తీసుకునే చర్యలకు సంబంధించిన ఎస్‌ఓపీలపై సమగ్ర నివేదిక అందించాలని కాళోజీ విశ్వవిద్యాలయం వీసీని రాజ్‌భవన్ కోరింది. మెడికోలు,అసిస్టెంట్ ప్రొఫెసర్ల పనిగంటలు... మెడికల్ కాలేజీలు,ఆసుపత్రుల్లో ఈససీ కెమెరాల ఏర్పాటు,పనితీరుపైనా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ప్రీతిని నిమ్స్‌కు తరలించి అత్యంత కీలకమైన సమయాన్ని కోల్పోయినట్లు లేఖలో రాజ్‌భవన్ పేర్కొంది. ఆమెను నిమ్స్‌కు తరలించకుండా వరంగల్ ఎంజీఎంకే వైద్య నిపుణులు,అత్యాధునిక పరికరాలను తరలించి మెరుగైన చికిత్స అందించాల్సిందని అభిప్రాయపడింది.



మంగళవారం యాదాద్రిలో బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తజన సందోహం

## కన్నుల పండువగా లక్ష్మీనరసింహుని కల్యాణం

### బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా సిఎం సతీమణి శోభ

### ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అతి ముఖ్య ఘట్టమైన శ్రీస్వామివారి తిరుకల్యాణోత్సవ వేడుకలను మంగళవారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ప్రధానాలయం కొత్తగా నిర్మాణం జరిగిన అనంతరం మొదటిసారిగా శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలు కళ్యాణోత్సవం జరగడంతో ఎంతో శోభను సంతరించుకుంది. ప్రధానాలయం తూర్పు రాజగోపురం ముందు మాఢవీధులలో ప్రత్యేక మంటపాన్ని ఏర్పాటు చేసి ఈ వేడుకలు నిర్వహించారు. రాత్రి8 గంటలకు శ్రీస్వామి వారు గజవాహన సేవలో ఊరేగుతూ మాఢవీధుల ≫2

# కేటుగాళ్లు.. డూప్లికేటుగాళ్లు!



రీ సైక్లింగ్ చేసిన చాక్లెట్ల డబ్బాలు


### కాలం చెల్లిన చాక్లెట్లకు కొత్తలేబుళ్లు

### పిల్లలు తినే బిస్కట్లు, చిప్స్‌కూ రీసైక్లింగ్

### ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న ముఠా అరెస్టు

**బోడుప్పల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** కాలం చెల్లిన వస్తువులను రీ సైక్లింగ్ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ముఠా ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడిపల్లి పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బోడుప్పల్‌లో బొమ్మకు శాంతమ్మ గార్డెన్ ఎదురుగా ఉన్న రెడ్డి కాలనీలోని బిల్డింగ్‌లోని రెండవ అంతస్తులో రెండు రూములలో రీ సైక్లింగ్ చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు దాడి చేశారు. కాలం చెల్లిన చాక్లెట్లు,

బిస్కెట్లు, లాలీపాప్స్, చిప్స్, సబ్బులు, డిటర్జెంట్లు, మహిళలు వాడుకునే శానిటరీ ప్యాడ్స్‌కు కొత్త లేబుళ్లు వేసి మార్కెట్లలోకి విడుదల చేస్తున్నారని పోలీసులు తెలిపారు. 2020, 2021లలో కాలం చెల్లిన వస్తువులకు 2023, 2024 వరకు తేదీలు మారుస్తూ కొత్త లేబుళ్లు ప్రింట్ చేసి అమ్మకాలు చేస్తున్నారని తెలిపారు. నకిలీ వస్తువులు రీ సైక్లింగ్ చేస్తున్న ప్రాంతం నుండి సుమారు 6.50 లక్షల విలువ చేసే వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వస్తువుల సేకరణ కోటీ ప్రాంతం నుండి జరుగుతున్నట్లు తెలిసిందన్నారు. ఇందులో జైన్ కుటుంబానికి చెందిన వ్యక్తి ఉన్నట్లు అక్కడ పనిచేస్తున్న కార్మికులు తెలిపారన్నారు. ముగ్గురు కార్మికులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ప్రధాన నిందితుడు జైన్‌తోపాటు మరో ఇద్దరు కార్మికులు పరారీలో ఉన్నారన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



నకిలీ స్టాంపులు



రీ సైక్లింగ్ చేసిన చిప్స్ ప్యాకెట్లు

## త్వరలోనే వర్సిటీల్లో 1062 టీచర్ల భర్తీ 2లో



ఎల్లారెడ్డిపేటలో మంగళవారం వృద్ధుల సరంక్షణ కేంద్రాన్ని ప్రారంభించి వారితో క్యారం ఆడుతున్న మంత్రి కెటిఆర్

# 'సంక్షేమం'లేని ఇల్లు లేదు

≫ ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇండ్లు లేని పేద వారందరికి కొంత ఆలస్యం అయినా వస్తాయని ఇచ్చే బాద్యత కూడ నాదేనన్నారు. మంచిగా చదువుకొని ఐఐటి, నీట్ ఎంట్రన్స్‌లతోపాటు ఇతర రంగాల్లో మంచి ర్యాంకులు సాదించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రపంచంతో పోటీ పౌరులుగా తయారు కావాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎల్లారెడ్డిపేట పాఠశాల 7 కోట్ల రూపాయలతో అద్భుతంగా తయారవుతోందని రాబోయే రెండు, మూడు నెలల్లోనే ఈ పాఠశాలను ప్రారంబించుకుందమన్నారు. జిల్లాలోని పాఠశాలలను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో బాగంగా రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దడంతో పాటు ఇంగ్లీషు మీడియంలో కూడ బోదన అందిస్తామని మంత్రి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మనందరికి గర్వకారణమన్నారు. మలి సంధ్యలో ఆదరణకు నోచుకోలేక నిలువనీడ కరువవుతున్న వృద్ధులకు చివరి దశలో ఆత్మగౌరవంతో బతికేందుకు వృద్ధుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కెటిఆర్ తెలిపారు. అన్ని పడకలకు దోమల తెరలు, పుస్తక పఠనాబిలాషుల కోసం గ్రంథాలయం, మానసికోల్లాసానికి యోగా, ఆటగదిలాంటి ఆధునిక వసతులతో కాలక్షేపానికి టివీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెస్, వైకుంఠపాళి, క్యారంబోర్డు తదితర ఆట వస్తువులను కూడ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా ఎల్లారెడ్డిపేటలో ప్రభుత్వ ఆద్వర్యంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంరక్షణ కేంద్రంలోని వృద్ధుల యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో బోజనం చేశారు. క్యారంబోర్డు, టేబుల్ టెన్నిస్ వృద్ధులతో మంత్రి ఆడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే వర్సిటీల్లో 1062 టీచర్ల భర్తీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి28:** రాష్ట్ర గవర్నర్ వద్ద గత ఐదు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న రాష్ట్రంలోని యూనివర్సిటీల కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లు ఆమోదం పొందగానే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులు 1062 ఖాళీలను తక్షణం భర్తీ చేస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(ఔటా) ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, జెఎన్టీయు, ఆచార్య జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, మహాత్మాగాంధీమ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ(11) తదితర యూనివర్సిటీల అధ్యాపక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ప్రధానంగా ఉన్న పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో వినోద్ మాట్లాడుతూ యూనివర్సిటీల కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లు రాష్ట్ర అసెంబ్లీలో, మండలిలో ఆమోదించి రాజముద్ర కోసం గవర్నర్‌కు పంపగా, గద ఐదు నెలలుగా ఈ బిల్లు రాజ్‌భవన్‌లో పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ఈ బిల్లుపై గవర్నర్ ఆమోదం లభించగానే ఇప్పటికే ప్రకటించిన 1061 అధ్యాపక ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ పోస్టులకు అదనంగా మరో వేయి అధ్యాపక పోస్టులను మంజూరు చేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఆయన వెల్లడించారు. ఔటా వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ జి.మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఔటా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసోడియా, సత్యేంద్రజైన్ రాజీనామా

≫ మౌనం వహించింది. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి సిబిఐ రెం డు ఛార్జిషీట్లు దాఖలు చేసినా సిసోడియా పేరును ఎక్కడా ప్రస్తావించలేదు. దీంతో లిక్కర్ స్కాంలో సిసోడియా అరెస్టు వుండక పోవచ్చని ఆప్ సర్కారు భావనకు వచ్చి ంది. అయితే ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి అరెస్టు తరువాత వెలుగు చూసిన వివరాల ఆధారంగా గత ఆదివారం నాడు సిసోడియాను సిబిఐ మరోసారి విచారణకు పిలిచింది. ఈ సందర్భంగా తనను సిబిఐ అరెస్టు చేసే వీలుందని సిసోడియా ముందుగానే అంచనాకు వచ్చారు. ఆ యన అనుకున్నట్లుగానే ఆదివారం నాడు ఎనిమిదిన్నర గంటల పాటు సిబిఐ విచారించి చివరకు అరెస్టు చేసింది. దీని తరువాత వెంటవెంటనే చోటుచేసుకున్న నాటకీయ పరిణామల మధ్య సోమవారం సిసోడియాను సిబిఐ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. సిసో డియాను మంగళవారం నుంచి మార్చి నాలుగవ తేదీ వరకు సిబిఐ విచారించనుంది. మరోవైపు సిసిడియా అరెస్టు అక్రమమని ఆయన తరఫున మంగళవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. సిసోడియా తరపు న్యాయవాది కృష్ణన్ ఈ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఈ కేసులో వెంటనే బెయిల్ ఇవ్వాలని తన పిటిషన్‌లో కోరారు. దీనిపై మధ్యాహ్నం తరువాత సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణకు స్వీకరించింది. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని పేర్కొంది. సిబిఐ అరెస్టులో సుప్రీం ధర్మాసనం జోక్యం చేసుకోలేదని తేల్చి చెప్పిన కోర్టు, బెయిలుపై సైతం విచారించేందుకు నిరాకరించింది. సిసోడియా తమ వద్దకు వచ్చే ముందు ఢిల్లీ హైకోర్టును ఎందుకు సంప్రదించలేదని కోరింది. ఢిల్లీ హైకోర్టులో మొదట పిటిషన్ దాఖలు చేయాలని, అక్కడ విచారణ జరిగిన తరువాత తమ వద్దకు రావాలని, అప్పటి వరకు రావద్దని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ కేసులో సిబిఐ అరెస్టును తాము నివారించలేమని, దీనికి సంబంధించి సిసోడియా కు న్యాయపరంగా అనేక ప్రత్యామ్నాయాలు వున్నాయని వాటిద్వారా ముందుకు పోవాలని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ఈ సమయంలో తాము జోక్యం చేసు కుంటే సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లవుతుందని ధర్మాసనం పేర్కొంది. ఇక బెయిలు విషయంలో ధర్మాసనం వ్యాఖ్యలు చేస్తూ దీనిపై హైకోర్టులో కూడా ప్ర యత్నాలు చేయవచ్చని పేర్కొంది. దీంతో తన అరెస్టు విషయంలో సుప్రీం కోర్టును ఆశ్ర యించి ఊరట పొందాలనుకున్న సిసోడియాకు నిరాశ తప్పలేదు.

**మంత్రి పదవులకు సిసోడియా, జైన్‌ల రాజీనామా...ఆమోదించిన కేజ్రీవాల్**

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో అరెస్టయి సిబిఐ కస్టడీలో వున్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు అంతకు తొమ్మిది నెలల ముందు మనీలాండ్‌రింగ్ కేసులో అరెస్టయిన ఆరోగ్య మంత్రి సత్యేంద్ర జైన్‌లు తమ మంత్రి పదవులకు మంగళవారం రాజీనామా చేశారు. వీరిద్దరి రాజీనామాలను ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ వెంటనే ఆమోదించారు. సత్యేంద్ర జైన్ అరెస్టు తరువాత ఆయన నిర్వహించిన శాఖలతో పాటు మొత్తం 18 శాఖలను సిసోడియా నిర్వహించేవారు. అరెస్టయి న మంత్రులు ఇంకా కేబినెట్‌లో వుండడం ఏమిటని బిజెపి నేతలు విమర్శిస్తుండడంతో సిసోడియా, సత్యేంద్ర జైన్‌లు తమ మంత్రి పదవులకు రాజీనామా చేయగా వీ టిని కేజ్రీవాల్ ఆమోదం తెలిపారు. వీరిద్దరి రాజీనామాతో ఢిల్లీ కేబినెట్‌లో సిఎంగా అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు కేవలం ఐదుగురు మంత్రులు మాత్రమే వున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో నాలుగైదురోజుల్లో ఢిల్లీ మంత్రివర్గవిస్తరణ జరిగేవీలుందని వార్తలువినవస్తున్నాయి.

## ఐదుగురికి బెయిల్

≫ నిందితులుగా వున్న ఐదుగురికి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం బెయిలు మంజూరు చేసింది. ఈ ఛార్జిషీట్‌కు సంబంధించి సిబిఐ ఇప్పటికే అరెస్టు చేసిన అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్‌లకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిలు మంజూరు చేసిన ఈడీ కేసులో వారిద్దరు వాంటెడ్‌గా వుండడంతో ఇంకా తీహార్ జై ల్లో వున్నారు. కాగా ఇదే కేసులో అరెస్టు కాకుండా వున్న హైదరాబాద్ వాస్తవ్యులు ముత్తా గౌతం, అరుణ్ రామచంద్ర పిళ్లై, ఢిల్లీకి చెందిన కుల్‌దీప్‌సింగ్, నరేంద్ర సింగ్ లకు తాజాగా బెయిలు లభించింది. ఇదే కేసులో సమీర్ మహేంద్రుకు కూడా బెయిలు లభించింది. కాగా ఈ కేసులో సిబిఐ, ఈడీలు ఇప్పటి వరకు 13 మందిని అరె స్టు చేయడం తెలిసిందే.




మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ధర్నాలో సిపిఐ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

## కన్నుల పండువగా లక్ష్మీనరసింహుని కల్యాణం

≫ గుండా భక్తుల జయ జయ ధ్వానాల మధ్య కళ్యాణ మంటపానికి చేరుకున్నారు. రాత్రి 8.45 గంటలకు కళ్యాణ తంతు ప్రారంభైంది. ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు ముఖ్యమంత్రి సతీమణి శోభమ్మ, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్పతి, వైటిడిఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, పలువురు ప్రముఖులు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లని తీగల్ లక్ష్మీ నరసింహాచార్యులు ఇతర ఆలయ అచర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో కళ్యాణ తంతును నిర్వహించారు. ఈ కార్యక్రమ వ్యాఖ్యతగా ధరూరి రామానుజాచార్యులు వ్యవహరించారు. కొండపై 14 ఎకరాల్లో భూ వైకుంఠాన్ని తలపించేలా విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలు, పూలమాలలతో అలంకరించారు. కళ్యాణ ఘట్టంలో ముఖ్యమైన విశ్వక్సేన ఆరాధన, కన్యాధానం, రక్షాబంధనం రాత్రి 9.45 గంటలకు జరుగగా అనంతరం యజ్ఞోపవేతం, మంగళసూత్రాధారణ తలంబ్రాలు, కార్యక్రమాల సమయంలో భక్తులు జయ జయ ధ్వారాలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. ప్రభుత్వం తరుపున, దేవాదాయశాఖ తరుపున, యాదాద్రి దేవస్థానం తరుపున పట్టు వస్త్రాలు సర్వాభరణ అలంకారాలు రాత్రి 10 గంటలకు సమర్పించారు.

## 'ముందస్తు'కూ రెడీ

≫నేతలను అధిష్ఠానంఆదేశించింది. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పాత, కొత్త కలయికతో సమిష్టిగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించింది. భేటీ అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర నేతలు మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలోని నడ్డా నివాసంలో ఈ భేటీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్‌చుగ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ మంత్రి డికె అరుణ, మాజీ ఎంపీలు రాజగోపాల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, విజయశాంతి, వివేక్ తదితరులు పాల్గొన్నారు. మొదట అమిత్ షా నివాసంలో సమావేశం నిర్వహించడానికి ఏర్పాటు చేయగా... కొన్ని అనివార్య కారణాల వల్ల అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఈ సమావేశం నిర్వహించారు.

**తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బిజెపి పావులు**

దక్షిణ భారతదేశంలో కర్ణాటక తర్వాత తెలంగాణలోనే బిజెపికి అనుకూల పవనాలు వీస్తున్నట్లు అధిష్ఠానం బలంగా నమ్ముతుంది. అందుకు తిగిన సమయం ఇదేనని, ఇప్పటి నుంచి తెలంగాణలోని బిజెపి నాయకులు బిఆర్‌ఎస్‌పై పోరుకు సిద్దమవ్వాలని భావిస్తోంది. అయితే బిఆర్‌ఎస్‌పై పోరు సాగిస్తూనే... అసలు తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఏం చేసిందో... ఎన్ని నిధులు మంజూరు చేసిందో తెలియజేయాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. బిఆర్‌ఎస్ వ్యూహాలకు ఎలా ఎదురెళ్లాలి... ఢిల్లీ మద్యం స్కామ్ వల్ల ఆ పార్టీ జరిగే నష్టం ఏంటో అన్నవి ఈ సమావేశంలో మాట్లాడినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో బిజెపి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 11వేల కార్నర్ మీటింగ్స్ మంగళవారం సాయంత్రం ముగిశాయి. రాష్ట్రంలో పార్లమెంట్ ప్రవాస్‌యోజన, ప్రజా గోస-బిజెపి భరోసా వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. వచ్చే మార్చి నుంచి పోలింగ్ బూత్ స్వశక్తి కరణ్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. బిఆర్‌ఎస్ చేసే విమర్శలను ఏ విధంగా తిప్పికొట్టాలో అమిత్ షా, జేపీ నడ్డా దిశానిర్దేశం చేశారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వచ్చే నెల రోజుల పాటు బిజెపి అగ్రనేతలు ర్యాలీలు, సభలు నిర్వహించనున్నారు. బిజెపి భరోసా, ప్రజాగోస పేరుతో 119 నియోజకవర్గాల్లో ర్యాలీలు... వీటితో పాటు కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, స్మృతి ఇరానీ సహా బిజెపి సీనియర్ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 10 భారీ ర్యాలీలు నిర్వహించనున్నారు. అనంతరం ప్రధాని మోడీతో హైదరాబాద్‌లో ముగింపు సభ నిర్వహించనున్నారు.

## వారం - వర్జ్యం

**1-3-2023 బుధవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
దశమి పూర్తి; మృగశిర ఉ.11-48
వర్జ్యం రా.08-55 ల 10-39
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమస్యలుంటాయి.

**మిథునం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అనుకూలం. శుభ వార్తలు వింటారు.

**సింహం:** శత్రువుల వల్ల సమస్యలు వచ్చే అవకాశం. ప్రయాణ సూచన.

**కన్య:** శుభ కార్యాల గురించి చర్చిస్తారు. రుణాలు చేస్తారు.

**తుల:** రుణాలు లభిస్తాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృశ్చికం:** వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది, ప్రశంసలు లభిస్తాయి.

**ధనస్సు:** వృత్తి వ్యాపారస్తులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు. సంతానం వల్ల సమస్యలు.

**మీనం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాలకు అనుకూలమైన సమయం.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

## ఆర్ఎస్ఎస్ మార్చ్‌కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

≫ పాల్గొనేవారు ఎటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయకూడదని తెలిపింది. మార్చి 5వ తేదీన భైంసాలో ఆర్ఎస్ఎస్ మార్చ్‌కి అనుమతి ఇవ్వాలని దాఖలైన పిటీషన్‌పై మంగళవారం న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ మేరకు హైకోర్టు ఆర్ఎస్ఎస్ మార్చ్‌కు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది.

**షర్మిల పాదయాత్ర పిటీషన్‌పై హైకోర్టు విచారణ**

వైఎస్ షర్మిల పాదయాత్ర పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిగింది. పాదయాత్ర అనుమతికి ఎన్నిసార్లు కోర్టుకు వస్తారని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు నిబంధనలను ధిక్కరించి మాట్లాడుతున్నారని జీపీ పేర్కొన్నారు. ఎంఎల్ఏ శంకర్‌నాయక్‌పై అభ్యంతరకర వ్యాఖ్యల వీడియోను జిపి న్యాయస్థానానికి అందజేశారు. వ్యక్తులను టార్గెట్ చేసి ఎందుకు మాట్లాడుతున్నారు? అని హైకోర్టు విచారణ సందర్భంగా ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని షర్మిలకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వచ్చే శుక్రవారానికి కోర్టు వాయిదా వేసింది.

## రెరా చీఫ్‌గా మజీ ఐఎఎస్ సోమేశ్‌కుమార్!

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వీసు నుండి స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన మాజీ ఐఎఎస్ అధికారి సోమేశ్‌కుమార్ తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ఛైర్మన్‌గా నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే రెరా చీఫ్ పదవికి సోమేశ్‌కుమార్ ఇటీవలే దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సమయంలో రెరాకు పూర్తి స్థాయి ఛైర్మన్ లేకపోవడంతో సోమేశ్‌కుమార్ ఇన్‌చార్జి ఛైర్ పర్సన్ పదవిని కూడా నిర్వహించారు. ఇదే సమయంలో తెలంగాణలో జీఎస్టీ వసూళ్లు, భూముల వేలం తదితర అంశాలను మెరుగుపర్చడం ద్వారా రెవెన్యూ మాప్ అప్ కసరత్తులో సోమేశ్‌కుమార్ కీలక పాత్ర పోషించారు.
స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న తర్వాత ఆయనకు రెవెన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన బాధ్యతలు అప్పగిస్తారే ప్రచారం జరిగింది. పదవీ విరమణ చేసిన తర్వాత రాజీవ్‌శర్మ, ఎస్‌కె జోషి వంటి వారి మాదిరిగానే సోమేశ్‌కుమార్‌ను సలహాదారునిగా చేస్తారనే మరో పక్క ఊహాగానాలు వచ్చాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/02/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 572973
2nd Prize Rs.7000/- 27541
3rd Prize Rs.3500/-
08382 13175 15159 29102 32817
61158 65076 74923 88205 91726
4th Prize Rs.200/-
0569 1079 2218 2781 2882 6202 7787
8578 9187 9567
5th Prize Rs.100/-
0420 0510 1781 1804 2375 4536 6016
6217 7139 9418
6th Prize Rs.50/-
0071 1289 2411 4632 5945 6886 9193
0109 1292 2467 4650 5958 6956 9291
0155 1425 2630 4887 6084 7041 9327
0243 1620 2708 4925 6086 7672 9428
0260 1648 2936 4968 6128 7695 9626
0341 1654 3193 4975 6136 7995 9647
0465 1867 3374 5209 6225 8183 9813
0527 1885 3399 5361 6398 8265 9875
0566 1942 3444 5368 6465 8268 9923
0651 1949 3634 5398 6499 8279 9933
0711 2166 3969 5486 6542 8496
0797 2308 4018 5712 6550 8764
0960 2341 4140 5714 6637 8997
1113 2368 4152 5831 6695 9041
1212 2385 4186 5865 6706 9123

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 173652
2nd Prize Rs.7000/- 85041
3rd Prize Rs.3500/-
17603 17712 18680 21053 50768
53863 64238 73967 93081 97345
4th Prize Rs.200/-
0132 0634 0959 1363 2784 4791 5902
8459 9054 9236
5th Prize Rs.100/-
1011 1469 2494 4204 4775 6006 6464
8054 9548 9573
6th Prize Rs.50/-
0118 1735 3365 5187 6413 7917 9181
0134 1811 3394 5192 6467 8019 9283
0178 1836 4003 5349 6506 8221 9403
0243 1855 4205 5371 6601 8290 9440
0270 1985 4341 5376 6681 8324 9497
0665 2223 4380 5740 6714 8353 9651
0692 2278 4524 5756 6826 8457 9670
0741 2646 4545 5858 7004 8584 9685
1193 2675 4559 5969 7320 8747 9869
1357 2777 4727 6021 7321 8771 9913
1477 3059 4746 6118 7348 8796
1521 3222 4773 6188 7471 8846
1528 3241 4802 6208 7491 8880
1594 3252 4865 6299 7540 8888
1627 3347 4909 6363 7828 8916

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/02/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 432941
2nd Prize Rs.7000/- 27158
3rd Prize Rs.3500/-
05356 36730 42409 56817 60875
82726 84531 88614 91143 97088
4th Prize Rs.200/-
0934 1044 2451 2905 5311 5891 7770
7843 8351 8364
5th Prize Rs.100/-
1030 3648 4602 5015 5059 6265 6383
6592 8115 8434
6th Prize Rs.50/-
0085 1925 2924 4388 6257 7892 9268
0194 2022 2939 4475 6424 7930 9308
0361 2048 3013 4616 6581 7947 9341
0413 2049 3014 4753 6670 7958 9364
0421 2126 3069 4816 6743 8167 9513
0528 2127 3242 5064 6774 8171 9525
0736 2152 3583 5071 6844 8194 9593
0748 2153 3680 5139 6897 8555 9635
0765 2185 3742 5650 6925 8602 9972
1107 2225 3776 5662 6928 8920 9982
1128 2244 4067 5924 6932 8981
1265 2309 4144 5964 7134 9087
1352 2494 4260 6127 7576 9123
1589 2793 4336 6177 7739 9224
1800 2806 4384 6231 7785 9249

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 342168
2nd Prize Rs.7000/- 92063
3rd Prize Rs.3500/-
02292 18505 20851 23488 45617
51983 56307 68264 80190 87606
4th Prize Rs.200/-
1211 1695 3330 5279 5434 5877 6729
7956 8134 9880
5th Prize Rs.100/-
0177 1201 2050 2348 2371 4196 6485
8065 8352 9093
6th Prize Rs.50/-
0146 1117 2927 4495 6041 7366 8749
0218 1380 3107 4599 6050 7435 8895
0323 1637 3163 4834 6160 7579 8956
0522 1816 3201 4914 6172 7676 9054
0542 1914 3315 5022 6256 7694 9454
0546 1920 3374 5162 6275 7699 9479
0550 2073 3415 5185 6665 7765 9833
0655 2140 3722 5203 6710 7843 9877
0693 2225 3909 5272 6725 7932 9890
0776 2353 3945 5439 6866 7940 9961
0778 2570 3965 5753 6901 7974
0790 2706 4378 5777 6933 8227
0916 2753 4418 5825 7113 8543
0947 2822 4435 5869 7281 8692
0949 2826 4473 5961 7322 8721

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/02/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 638794
2nd Prize Rs.7000/- 10045
3rd Prize Rs.3500/-
03330 10170 27936 44859 48366
54298 55532 57089 62653 73699
4th Prize Rs.200/-
0478 2424 3277 3422 3658 5300 6808
9087 9121 9126
5th Prize Rs.100/-
0154 0261 2421 3638 4500 4547 4699
5503 7304 9841
6th Prize Rs.50/-
0284 1669 2975 4325 5862 7698 9119
0290 1715 3018 4378 5950 8029 9148
0305 1812 3093 4768 6143 8044 9475
0414 1888 3275 4875 6233 8166 9521
0844 1911 3324 4936 6246 8181 9642
0863 2264 3381 5228 6269 8389 9731
0930 2307 3426 5272 6365 8420 9805
1065 2362 3476 5287 6478 8478 9956
1143 2410 3511 5288 6748 8497 9957
1189 2429 3590 5448 6896 8582 9971
1324 2503 3608 5618 6982 8615
1355 2597 3726 5655 7050 8827
1366 2671 3886 5702 7075 8932
1448 2745 3929 5732 7250 9009
1543 2776 3995 5820 7683 9024

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 256115
2nd Prize Rs.7000/- 24682
3rd Prize Rs.3500/-
04361 12792 21995 35749 38340
40916 41250 43465 77885 87924
4th Prize Rs.200/-
0956 3851 3995 4551 6123 6201 6674
6756 6792 9909
5th Prize Rs.100/-
1623 2783 2865 3245 3247 5524 5551
6754 6884 9523
6th Prize Rs.50/-
0065 1280 2536 4096 5702 7552 9163
0116 1301 2551 4206 5716 7587 9210
0181 1425 2557 4242 6150 7641 9237
0310 1473 2721 4339 6269 7776 9293
0486 1591 2771 4469 6290 7905 9419
0539 1783 2786 4502 6516 8044 9553
0548 1835 2866 4623 6528 8194 9610
0594 1911 2992 4806 6600 8524 9656
0771 2106 3063 5029 6757 8566 9684
0822 2182 3069 5205 7050 8571 9800
0862 2226 3706 5257 7078 8672
0952 2266 3733 5273 7183 8819
0968 2379 3787 5444 7365 8900
1145 2426 3936 5604 7457 8970
1172 2491 4062 5696 7551 8996

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/02/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 227931
2nd Prize Rs.7000/- 94129
3rd Prize Rs.3500/-
06318 08798 11782 12693 56956
63380 70880 80010 81121 90690
4th Prize Rs.200/-
0347 0660 0822 4104 5546 5727 6080
7480 7874 9532
5th Prize Rs.100/-
0180 0541 0751 1091 1219 6851 7052
8000 8081 9666
6th Prize Rs.50/-
0040 1603 3295 5003 6846 8256 9209
0116 1751 3314 5037 6959 8272 9236
0428 1779 3325 5076 7011 8279 9295
0554 1840 3432 5081 7086 8327 9433
0557 2139 3533 5348 7141 8380 9505
0731 2387 3695 5411 7290 8385 9633
0784 2523 3706 5514 7440 8472 9831
0902 2680 3825 5529 7451 8484 9922
0943 2714 3980 5537 7499 8667 9939
0966 2795 4111 6094 7591 8690 9973
1160 2847 4112 6125 7613 8878
1161 2849 4386 6180 7656 9033
1278 3056 4575 6597 7665 9035
1284 3109 4673 6610 7997 9130
1558 3141 4785 6620 8170 9205

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 791794
2nd Prize Rs.7000/- 90657
3rd Prize Rs.3500/-
09996 10287 17132 33834 74901
75636 76637 80678 92016 99245
4th Prize Rs.200/-
0715 3984 4200 4780 5088 6769 6776
7345 8285 8765
5th Prize Rs.100/-
0549 0581 0823 0959 1468 6188 6464
7131 7925 7992
6th Prize Rs.50/-
0037 1387 2682 4313 5645 6588 8668
0169 1486 2786 4335 5658 7060 8682
0216 1760 2850 4526 5686 7085 8758
0322 1804 3094 4591 5689 7232 8787
0351 1826 3188 4628 5728 7295 8926
0355 1828 3320 4747 5738 7307 9070
0466 1893 3321 4772 5793 7371 9271
0514 1896 3396 4867 5794 7395 9586
0902 2195 3440 4908 5823 7761 9758
1003 2256 4045 4982 5835 8117 9901
1004 2263 4046 5064 5931 8131
1017 2392 4068 5065 6013 8237
1064 2508 4115 5215 6028 8242
1089 2550 4265 5486 6171 8517
1298 2658 4286 5548 6307 8531

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/02/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 524953
2nd Prize Rs.7000/- 48530
3rd Prize Rs.3500/-
04057 04478 11103 12556 18035
18188 44481 68804 89813 90041
4th Prize Rs.200/-
0036 0976 3507 3809 6330 6813 7134
7759 7836 8344
5th Prize Rs.100/-
0994 1060 3601 4173 5463 6435 6754
6860 8649 9186
6th Prize Rs.50/-
0167 1305 2378 4480 6306 7852 8947
0196 1316 2405 4503 6558 7867 8966
0204 1341 2422 4531 6589 7987 8985
0486 1358 2914 4557 6705 8008 9071
0589 1481 3054 4677 6732 8063 9379
0636 1723 3186 5025 6823 8145 9614
0699 1750 3588 5312 6919 8362 9806
0729 1864 3754 5354 7101 8370 9839
0783 1904 3782 5400 7110 8588 9899
0787 1926 4215 5586 7177 8627 9974
0841 1967 4242 5820 7235 8631
1153 2009 4243 6074 7490 8680
1218 2183 4396 6086 7508 8755
1237 2212 4415 6114 7697 8761
1265 2257 4460 6136 7741 8847

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 635747
2nd Prize Rs.7000/- 73426
3rd Prize Rs.3500/-
03526 11219 14925 22090 27291
57725 60600 70299 90367 99019
4th Prize Rs.200/-
0243 0610 2091 3056 3797 3942 4483
7400 7814 7968
5th Prize Rs.100/-
0370 0385 0422 0858 1355 2559 4962
6534 7017 8561
6th Prize Rs.50/-
0067 2197 3876 5419 6901 7852 8976
0109 2410 4055 5499 7073 7856 9162
0254 2530 4150 5637 7081 7868 9267
0328 2650 4180 5709 7180 7886 9499
0345 2689 4238 5777 7192 7973 9540
0374 2691 4268 5818 7205 8088 9573
0551 2694 4314 6231 7257 8159 9611
0723 2728 4750 6233 7600 8166 9708
0908 2942 4901 6237 7639 8298 9941
0947 3103 5058 6249 7641 8573 9944
0990 3141 5113 6264 7672 8611
1449 3434 5229 6332 7697 8627
1924 3449 5378 6711 7702 8653
1996 3542 5399 6874 7767 8790
2150 3844 5401 6894 7804 8837

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/02/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 454605
2nd Prize Rs.7000/- 98345
3rd Prize Rs.3500/-
19505 21617 32236 32787 43951
54895 65536 76335 87102 87816
4th Prize Rs.200/-
0954 2622 4436 5503 6927 6981 7279
7696 8210 9291
5th Prize Rs.100/-
0512 2094 2368 3718 4387 5028 5197
6006 8679 9741
6th Prize Rs.50/-
0030 1198 2676 4594 5996 7461 8986
0045 1504 2793 4649 6088 7672 9264
0084 1553 2873 4698 6537 7695 9447
0110 1676 2917 4752 6538 7852 9476
0129 1882 3040 4823 6554 7935 9501
0227 2048 3173 4850 6565 7941 9685
0425 2161 3351 5123 6760 8079 9736
0517 2178 3541 5191 6797 8133 9828
0703 2320 3592 5203 6893 8174 9846
0712 2369 3832 5502 6966 8204 9952
0829 2477 3923 5600 7113 8240
0931 2534 3987 5735 7234 8243
0948 2550 4035 5745 7268 8316
1021 2652 4094 5876 7316 8386
1138 2654 4428 5954 7402 8941

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 831946
2nd Prize Rs.7000/- 75112
3rd Prize Rs.3500/-
18750 29215 31244 42481 53422
64333 75331 75860 86873 97366
4th Prize Rs.200/-
1397 2097 3271 3496 4920 6077 7510
7644 9156 9484
5th Prize Rs.100/-
0018 0521 0872 1742 4767 4955 5412
5730 6796 8035
6th Prize Rs.50/-
0146 1174 3029 4120 5827 7647 9270
0275 1272 3329 4246 5954 8026 9314
0290 1353 3380 4320 6039 8119 9673
0305 1473 3411 4379 6086 8165 9735
0336 1689 3435 4612 6087 8216 9813
0379 2195 3534 4655 6266 8464 9818
0477 2541 3709 4844 6417 8567 9848
0483 2676 3775 4896 6890 8720 9851
0490 2697 3806 5219 6900 8786 9881
0514 2714 3850 5426 7162 8790 9904
0541 2746 3859 5500 7203 8813
0560 2775 3894 5588 7325 8893
0966 2858 3942 5683 7497 8897
0983 2908 3995 5699 7508 9212
1004 2942 4045 5741 7576 9235

**FORM - IV**
**(See Rule 8)**

1. Place of Publication : AGA Publications Limited
Warangal cross Road, Edulapuram,
Khammam-507003,
: No.H/SD/337/12-14 **postal liance :L/R NP KHM-8/12-14.**
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : Dr.Gireesh Sanghi
Nationality : Indian
Address : 396, Lower Tank Bund
Hyderabad - 500 080.
4. Publisher's Name : Dr.Gireesh Sanghi
Nationality : Indian
Address : 396,Lower Tank Bund
Hyderabad - 500 080.
5. Editor's Name : Sai Baba Damerla
Nationality : Indian
Address : 396,Lower Tank Bund
Hyderabad - 500 080.
6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. : AGA PUBLICATIONS LIMITED
396,Lower Tank Bund
Hyderabad - 500 080.
i) Dr. Giresh Kumar Sanghi
1-144, Omar Khan Diara, Sanghinagar, Hayathnagar(M)
R.R.Dist - 501 511, Telangana.
ii) Smt. Alka Sanghi,
1-143, Sanghinagar,
R.R.Dist-501 511, Telangana
iii) Gaurav Sanghi,
Omar Khan Diara, Sanghinagar,
Koheda, R.R.Dist, Hyd-501 511,
Telangana
iv) Aashish Sanghi,
Omer Khan Diara, Sanghinagar,
Koheda, R.R.Dist, Hyd-501 511,
Telangana

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date: 01.03.2023

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)

# భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

## అధికారంలోకి వస్తే రూ. 500కే గ్యాస్ సిలిండర్

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ జండాను ఎగురవేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోరారు. జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు,



భూపాలపల్లిలో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి వైఖరి పట్ల తీవ్రంగా దుయ్యబట్టారు. ఎంతో మంది మంది త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కోతుల గుంపు చేరి దోచుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలిపించిన ఇక్కడి ఎంఎల్ఏ దొరగడిలో గడ్డి తీనేందుకు పార్టీ పిరాయించాడని ఆరోపించారు. మీ అభిమానాన్ని తాకట్టు పెట్టిన పార్టీ పిరాయించిన సన్నాసులకు బుద్ది చెప్పాలని ప్రజలను కోరారు. వంద మందిని తీసుకొచ్చి మా సభపై దాడి చేయిస్తావా, దమ్ముంటే నువ్వు రా బిడ్డా, ఎవరినో పంపించి వేషాలు వేస్తున్నావా అని ఘాటుగా విమర్శించారు. నేను అనుకుంటే నీ థిమోటర్ కాదు నీ ఇల్లు కూడా ఉండదని, రెండు పార్టీలు ఒకే రోజు సభ పెట్టకూడదని యాత్రకు విరామం ఇవ్వగా అవారా గాళ్ల దాడులు చేస్తే పోలీసులు అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారని, ఎస్పీ ఎంఎల్ఏ చుట్టమని ఇల్లా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని, ఇళ్లు లేని పేదలకు రూ 5 లక్షల సాయం చేస్తామని ప్రకటించారు. మరో సారి తెలంగాణ ప్రజలు మోసపోయేందుకు సిద్దంగా లేరని, రెండు సార్లు అవకాశం ఇచ్చి తెలంగాణ ప్రజలు ఎంతో నష్టపోయారని అన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రులాంటి వారు దేశ స్వాతంత్ర్యం కోసం పదేళ్లు జైల్లో ఉన్నారని, ఇందిరాగాంధీ దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించగా, విచ్చిన్నకర శక్తుల చేతులో రాజీవ్‌గాంధీకి ప్రాణాలు కోల్పోయారన్నారు. తెలంగాణలోని నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రంను సోనియాగాంధీ ఇచ్చిందని గుర్తు చేశారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు 3 ఎకరాల భూమి, మైనార్టీ, గిరిజనులకు రిజర్వేషన్లు, పోడు భూములకు పట్టాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, లక్ష ఎకరాలకు సాగునీరు వంటి అనేక వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసిఆర్ 9 ఏళ్లలో మిగులు బడ్జెట్ కలిగిన తెలంగాణ రాష్ట్రంను అప్పుల తెలంగాణగా మార్చి వేశారని ధ్వజమెత్తారు. మూడో సారి అధికారం ఇస్తే తెలంగాణ రాష్ట్రంను తాకట్టుపెడతారని, అబద్దాల కోరు, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని రేవంత్‌రెడ్డి ప్రజలను ఈ సందర్భంగా కోరారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే మరో మారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బలహీన వర్గాల సంక్షేమానికి కేవలం 6 వేల కోట్లు మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో ఏ దళితుడికైనా మేలు జరిగిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో రేషన్ షాపులలో 9 వస్తువులు పంపిణీ చేయగా బిఆర్ఎస్ పాలనలో రేషన్ షాపులు కాస్తా బియ్యం షాపులుగా మారాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో భూపాలపల్లి, మంథని ప్రాంతాలకు చెందిన అనేక మంది రైతులు భూములు కోల్పోయారని, చాలా మందికి నష్టపరిహారం అందలేదని, నీరు రాని ప్రాజెక్టులను చూసి మనం ఎందుకు గర్వపడాలని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలోని ఒక్క ఎకరానికి నీరు రావటం లేదని, ఈ ప్రాంతంలో కాంగ్రెస్‌కు అన్యాయం చేసిన వారికి దేవుడు బుద్ధి చెబుతారని అన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
అటవీశాఖ

రెఫ.నెం.325/NGKL/2023/S4 ఇ-ప్రొక్యూర్‌మెంట్ తేదీ:28.02.2023

నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేటలో FSO క్వార్టరు నిర్మాణం, మన్ననూర్‌లో FRO క్వార్టరు నిర్మాణం, అమ్రాబాద్‌లో FSO క్వార్టరు నిర్మాణం, మన్ననూరులో FBO క్వార్టరుల నిర్మాణం కోసం అర్హత గల సంస్థలు/బిడ్డర్ల నుండి ఇ-టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. మొత్తం ECV: రూ. 99,03,989/-. డౌన్‌లోడింగ్ ప్రారంభం: 01/03/2023న సా.4.00గం.లు. చివరి తేదీ: 08/03/2023. ఇ-టెండర్లు తెరచుట: 09/03/2023న మ.3.00గం.లు.

సం/-.జిల్లా అటవీఅధికారి, నాగర్‌కర్నూల్.

DIPR.No.3667-DP/CL/Advt/1/2022-23 తేదీ: 28.02.2023



BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

ఆదిలాబాద్ (13-03-23): PV97GOL3736863, 3770430, 3700917, 3736732, 3676415, 3688532, 3750542, 3736824, 3700143 ఆర్మూర్ జీఎల్ (13-03-23): PB56GOL3671904, 3802832, 3822431, 3771771, 3787090, 3765053 భద్రాచలం (13-03-23): PX73GOL3786846 భోధన్ (13-03-23): P90HGOL3686585, 3786097, 3795922, 3750421, 3706690, 3683521, 3781223, 3699548, 3682062, 3770622, 3682600 భోంగీర్ (13-03-23): P93HGOL3702633 భూపాలపల్లి (13-03-23): PZ34GOL3795917, 3769508, 3713869, 3809713, 3769292, 3779048, 3698419, 3666695, 3821272, 3756429 చౌటుప్పల్ (13-03-23): P56MGOL3804198, 3797574, 3786619, 3811207, 3707669, 3677622 గద్వాల్ (14-03-23): P4J7GOL3750245, 3819578 గజ్వేల్ (14-03-23): P99CGOL3722597, 3759658, 3684175 హాలియా (14-03-23): P96UGOL3811802, 3714084 హుంస్నాబాద్ (14-03-23): P59MGOL3797417, 3779392 ఇబ్రహీంపట్నం (14-03-23): P19WGOL3778893, 3750702 జగిత్యాల (15-03-23): PU61GOL3787130, 3689601, 3690089 జమ్మికుంట (15-03-23): P6V1GOL3809787 కామరెడ్డి జీఎల్ (15-03-23): P86QGOL3664369, 3812520, 3779325, 3672745, 3751312, 3751837, 3751013, 3785126, 3763470, 3763788, 3811553, 3681341, 3675334, 3769492, 3753298, 3780815, 3701129, 3769229, 3683249, 3812073 ఖమ్మం (15-03-23): P546GOL3765774, 3711862, 3688855, 3698739, 3681297, 3766049, 3810184, 3795616, 3681815, 3711884, 3705458, 3665751, 3701392, 3780546, 3744282, 3808957, 3699365, 3700639 ఖమ్మం జీఎల్ (15-03-23): PB54GOL3736456, 3769647, 3809548, 3799455, 3736797, 3787948, 3681894, 3692370, 3700858, 3763135, 3763681 కోరుట్ల (15-03-23): PV44GOL3820436 కొత్తగూడెం (15-03-23): P7B6GOL3780289 మహబూబ్‌నగర్ (16-03-23): P551GOL3672901, 3682640 మంచిర్యాల (16-03-23): P544GOL3795301, 3666367, 3810226, 3737155 మణుగూరు (16-03-23): P21QGOL3803008 మెదక్ టీఎల్ (16-03-23): P92HGOL3725464, 3770257, 3765167, 3779440 మిర్యాలగూడ (16-03-23): P7B7GOL3683460, 3778817, 3779175, 3745479 నాగర్‌కర్నూల్ (16-03-23): P21DGOL3667162, 3780413, 3672780, 3820557, 3811016, 3675889, 3666578, 3779736 నల్గొండ (16-03-23): P558GOL3820368, 3698584, 3786889, 3751517, 3720326 నర్సంపేట (17-03-23): P23DGOL3725750 నిర్మల్ (17-03-23): PU60GOL3819338, 3689084, 3771852, 3693624 నిజామాబాద్ (17-03-23): P561GOL3683141, 3702399, 3736420, 3745216, 3726370, 3666678, 3712978, 3752106 నిజామాబాద్ జీఎల్ (17-03-23): PB94GOL3804218, 3759326 పెద్దపల్లె (17-03-23): PZ33GOL3743046, 3694681, 3667767, 3780059, 3712076 రామగుండం (18-03-23): P6W4GOL3796273, 3720329, 3821754, 3725249, 3677222, 3699547 సదాశివపేట (18-03-23): P91HGOL3810579, 3811445, 3771839, 3720434, 3686459, 3749659, 3743117 సహద్‌నగర్ (18-03-23): P22DGOL3687359, 3677772, 3758596, 3689559 సంగారెడ్డి (18-03-23): P4D3GOL3725233, 3675931, 3737283, 3749978, 3811232, 3682798, 3664436 సతుపల్లి (18-03-23): P94HGOL3738527, 3722438, 3736177, 3769341, 3756352, 3698732, 3750261, 3750346, 3758053 శంషాబాద్ (18-03-23): PY30GOL3787987, 3771632 వనపర్తి (20-03-23): PU55GOL3670350, 3749648, 3692143 వరంగల్ (20-03-23): P592GOL3796369, 3682177, 3755826 వరంగల్ జీఎల్ (20-03-23): P04IGOL3725505, 3744268, 3786610, 3752870, 3796958, 3753164, 3811752 వరంగల్ జీఎల్ రెండు (20-03-23): PB55GOL3706727, 3725130, 3819483

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# పశుపోషణ ద్వారా వ్యవసాయ వైవిధ్యీకరణ

- కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా
- పాడిపరిశ్రమాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం విశేష కృషి: మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పశుపోషణ ద్వారా వ్యవసాయ వైవిధ్య కరణ జరుగుతుందని కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు. మంగళవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని హోటల్ మ్యారియట్ కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రాండ్ స్టార్టప్ కాంక్లేవ్ 2023లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ఆయన పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆదాయవృద్ధికి పశుసంపద ఎంతగానో ఉపయోగ పడుతుందని, దీనిద్వారా వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి చెందుతుందని, అందుచేతనే అత్యధిక జనాభా దీనిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు అవసర మని, పశుసంవర్ధక రంగంలో వృద్ధిని మరింత పెంచటానికి కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ వాటాదారులతో కలసి పనిచేసేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.

అనంతరం తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ పాడి పరిశ్రమాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అనేక విధాలుగా చేయూతను అందించి, అభివృద్ధికి తోడ్పడుతోందని వివరించారు. రాష్ట్రం ఏర్పడకముందు నష్టాలలో ఉన్న విజయ డెయిరీ నేడు 800 కోట్ల టర్నోవర్‌కు చేరుకుందని గుర్తు చేశారు. త్వరలోనే రూ. 250 కోట్ల వ్యయంతో నూతనంగా మెగా డెయిరీ ప్లాంట్ నిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. వీటివల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించటమే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన గొల్ల, కురుమలకు గొర్రెల యూనిట్ల పంపిణీ చేయటంతో రాష్ట్రంలో గొర్రెల సంపద గణనీయంగా పెరిగిందని అన్నారు. గ్రామాలలో అధికంగా పాడి పరిశ్రమ, పశుపోషణపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వారికి మరింత చేయూ త అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ సహాయమంత్రి డాక్టర్ సంజీవ్‌కుమార్ బల్యాన్, కేంద్ర మత్స్య, పాడి పశుసంవర్ధక శాఖ రాష్ట్ర సహాయమంత్రి డాక్టర్ ఎల్. మురుగన్, కేంద్ర పాడి పశుసంవర్ధక శాఖ కార్యదర్శి రాజేశ్‌కుమార్ సింగ్, వర్షా జ్యోషి, ఎన్‌డిడిబి ఛైర్మన్ మీనేష్‌షా, షీప్ ఫెడరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, పశుసంవర్ధక శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ అధర్ సిన్హా, విజయ డైరీ ఛైర్మన్ సోమా భరత్‌కుమార్, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్, టిఎస్ఎల్‌డిఏ సిఇఒ మంజువాణి తదితరులు పాల్గొన్నారు.



స్టార్టప్ కాంక్లేవ్ 2023ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా, రాష్ట మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

# 6 నుంచి ఐ సెట్ దరఖాస్తుల స్వీకరణ

## మే 6 ఆన్‌లైన్ దరఖాస్తుకు తుదిగడువు

## అపరాధ రుసుంతో మే 18 వరకు అవకాశం

### నోటిఫికేషన్‌ను విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. లింబాద్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023కి సంబంధించిన దరఖాస్తులను 6 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిం చనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను మంగళవారం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి కాకతీయ యూనివర్సిటీలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి శ్రీనివాసరావు, టీఎస్ఐసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి పాల్గొన్నారు. మార్చి 6 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. మే 6 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 250తో మే 12 వరకు, రూ. 500 అపరాధ రుసుంతో మే 18 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 12 నుంచి 15 వరకు దరఖాస్తులో తప్పులను సరిచేసుకోవడానికి అకాశం కల్పించారు. మే 22 నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. పరీక్షలను 26, 27 తేదిల్లో రెండు సెషన్‌లలో నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తారు. 14 రీజినల్ కేంద్రాల్లో 72 పరీక్షా కేంద్రాల్లో పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్ష ముగిసిన అనంతరం జూన్ 5న ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్లు తెలిపారు. జూన్ 8 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. జూన్ 20న ఫైనల్ కీతోపాటు ఫలితాలను విడుదల చేయనున్నట్లు కన్వీనర్ ప్రకటించారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -18

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 18 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,698 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4570 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,96,121 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,492 మంది కోలుకోగా (99.50శాతం) మంగళవారం 13 మంది కోలుకు న్నారు. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 13 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# నేడు కామారెడ్డికి సిఎం కెసిఆర్..

## తిమ్మాపూర్ వెంకన్న బ్రహ్మోత్సవాలకు హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. తెలంగాణ తిరుమలగా ప్రసిద్ది బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం తిమ్మాపూర్ వెంకటేశ్వరస్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొననున్నారు. ఉదయం బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి బాన్సువాడ లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు 10.40 గంటలకు చేరుకుంటారు. అనంతరం అక్కడి నుంచి కాన్వాయ్‌లో 10.55 గంటలకు తిమ్మాపూర్‌లోని తిరుమల వెంకటేశ్వర ఆలయానికి చేరుకుం టారు. శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణోత్స వంలో సిఎం కెసిఆర్ స్వయంగా పాల్గొంటారు. అనంతరం ఇక్కడే ఏర్పాటు చేసిన కృతజ్ఞత కార్యక్రమానికి హాజరవుతారు. బ్రహ్మోత్సవ క్రతువులో పాల్గొన్న అనంతరం సిఎం కెసిఆర్ హైదరాబాద్‌కు హెలికాప్టర్‌లో పయనమవుతారు. తిరిగి బాన్సువాడ నుంచి బయల్దేరి మధ్యాహ్నం 2.15 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారని సిఎంవో తెలిపింది. రెండున్నర గంటల పాటు సిఎం కెసిఆర్ పర్యటన కొనసాగనున్నది.

# కెసిఆర్ నుంచి ప్రజలు విముక్తి కోరుతున్నారు

## బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు సిఎం కెసిఆర్ నుంచి విముక్తి కోరుతున్నారని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. ఢిల్లీలో రాష్ట్ర నేతలతో సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం నుంచి తెలంగాణకు ముక్తి కలిగించేందుకు బిజెపి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు ఆక్రోషంతో ఉన్నారని, కెసిఆర్ నుంచి విముక్తి కావాలని కోరుతున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ పాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలని కోరుతున్నారన్నారు. కెసిఆర్‌ను గద్దె దించడమే బిజెపి లక్ష్యం అన్నారు.

# బిసి ఓవర్సీస్ దరఖాస్త గడువు పెంపు

## 8వరకు పెంచుతున్నట్టు ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను చదువుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బీసీ ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు. మహాత్మా జ్యోతిబాపూలే బీసీ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 8 వరకు గడువును పొడిగించినట్లు బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేషం తెలిపారు. ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియను మార్చి 8 వరకు పొడిగించినట్లు ఆయన మంగళవారం తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంపికైన బీసీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను చదివేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ. 20 లక్షల ఆర్థికసాయం అందిస్తోందన్నారు. విద్యార్తులు వీసా, పాస్‌పోర్ట్ కాపీతోపాటు ఆధార్ కార్డు, స్థానికత, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు ఇతర అవసరమైన అన్ని సర్టిఫికెట్లను జత చేస్తూ ఈపాస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బుర్రా వెంకటేషం సూచించారు.

# 8న పాఠశాల విద్య డైరెక్టరేట్ ముట్టడి

## తెలంగాణ రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్‌ను జారీ చేయాలని తెలంగాణ డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. వెంటనే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయం ముట్టడించనున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీను నాయక్, నరేష్, హరీష్, బాను, మౌనిక, కవిత, స్వప్న, కోటేష్, ఇర్ఫాన్, చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఖాళీగా ఉన్న 15వేల ఉపాధ్యాయ పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వగానే టీఆర్‌టీ నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు.


15th DEATH ANNIVERSARY

"He Whose Mind is Not Shaken By Adversity, Who Does Not Hanker After Pleasures, Who is free from Attachment, fear and Anger, He is The Saga of Steady Wisdom". Bhagvad Gita



D.O.B : 03 - 07 - 1921

D.O.D : 01 - 03 - 2008

SHRI RAM SHARANJI SANGHI
Founder Chairman
Sanghi Group of Industries

IN LOVING MEMORY

His Guiding Spirit has Been and will always be the Source of Inspiration for all of us.

ANJANA ANAND SANGHI
SUDHIR - USHA SANGHI
RAVI - ANITA SANGHI
GIREESH - ALKA SANGHI
SHOBHA - RAMESH JAIN
JAISHREE - SHASHI MITTAL
ALL GRAND CHILDREN & GREAT GRAND CHILDREN
AND ENTIRE FAMILY

వార్త

శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.

-చాణక్యుడు

# విద్యావ్యాపారాన్ని నియంత్రించలేరా?

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగిఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఎందరో విద్యార్థినీవిద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా ముగిసిపోతున్నాయి. విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుంచి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. విద్యార్థులకు జరుగుతున్న కష్టనష్టాలపై అధ్యయనం చేసి లొసుగులను, లోపాలను సరిదిద్దే పర్యవేక్షక యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. ఎల్‌కెజి ముందు నుంచే ఈవ్యాపారం విస్తృతరూపం దాలుస్తున్నది. 'అమ్మా' అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీస్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూళ్లు చేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్‌పేరుతో ఎయిర్‌కండిషన్ గదులు, బస్సులు తదితర ఆకర్షణ చూపి ఒకటోతరగతి చదువులకే వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రధానంగా కొవిడ్ మహమ్మారి సృష్టించిన బీభత్సం తర్వాత ఆ నష్టాలను పూడ్చుకునేందుకు అదనపు ఫీజులు వసూలు చేసే పాఠశాలలు కూడా లేకపోలేదు. ఇక ఏ గుర్తింపులేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయో చెప్పలేని పరిస్థితి. హైదరాబాద్ లాంటి రాజధాని నగరంలోనే వందలసంఖ్యలో అనుమతి లేకుండా గుర్తింపులేని పాఠశాలలు ఏళ్లతరబడి నడుస్తున్నాయంటే పర్యవేక్షణ, తనిఖీలు ఏస్థాయిలో ఉన్నాయో చెప్పకనే చెబుతున్నాయి. ఇకప్రాథమిక విద్య పరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు వారధిగా ఉంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని అందుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఆ దశలో పాలకులకు కూడా ఒక నిర్దిష్టమైన విధానం ఉండాలి. గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో పార్టీలు మారినప్పుడే కాదు, ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పు డు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యా ర్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దాన్ని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పట్లో దాదాపు రెండువేల కేంద్రాల్లో పైగా ఇంటర్ పరీక్షలు నిర్వహించి ఎంసెట్‌ను మూడువందలకే పరిమితం చేసి పకడ్బందీ పర్యవేక్షణతో అవకతవకలకు అవకాశాలు లేకుండా నిర్వహించాలని నిర్దేశించారు. కానీ అందులో కూడా నాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. ఎంసెట్ అనేది ఎంతో కీలకంగా మారిపోయింది. దీన్ని సొమ్ము చేసుకు నేందుకు ప్రైవేట్‌కాలేజీల యాజమాన్యాలు పోటీపడ్డాయి. గత రెండు దశాబ్దాలుగా ఎంసెట్ పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల లీక్, కాపీయింగ్ పరాకాష్ఠకు చేరిందనే చెప్పొచ్చు. కొన్నిసార్లు పేపర్లు రూపొందించే అధ్యాపకులు ప్రశ్నాపత్రాలు లీక్ చేస్తే మరికొన్నిసార్లు అవి ముద్రించే ప్రింటింగ్ ప్రెస్ యజమానులే లీక్ చేశారు. పోలీసులు అరెస్టులు, కేసులు ఏమీ చేయలేకపోయాయి. ఇక ఎంసెట్ పరీక్షల నిర్వహణలో ఒక్కసారి కూడా ప్రశ్నాపత్రాలు తప్పులులేకుండా ఇవ్వలేకపోయారంటే నిర్వహణ సామర్థ్యం ఏమాత్రం ఉందో అర్థమవుతుంది. ఇలా మార్పులు, చేర్పులు చేసుకుంటూ ఇంటర్ మార్కులు కలిపే (వేయిటేజ్) విధానానికి శ్రీకారం చుట్టారు. ఈ వేయిటేజ్ ఇవ్వడంవల్ల అరకొర వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని పెద్దఎత్తున అభ్యంతరాలు వచ్చినా పట్టించుకోలేదు. ఒక దశలోఎంసెట్ పూర్తిగా ఎత్తివేయాలనే విషయం కూడా చర్చకు వచ్చింది. ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ఒక కమిటీని కూడా అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ మొత్తం అన్నిజిల్లాల్లో పర్యటించి విద్యాకేంద్రాల్లో సమావేశాలు పెట్టి అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇంటర్ సిలబస్ బోధన, పరీక్షా విధానాలను పటిష్టపరిచి పేపర్ లీకేజీని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలన్నీ అమలుపరిచి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరించాలని స్పష్టంగా పేర్కొంది. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను కూడా రూపుదిద్దాలని, అందుకు అవసరమైన వనరులను కల్పించాలని ఇంటర్ బోర్డుపై రాజకీయ జోక్యం లేకుండా సంస్కరణలు చేపట్టాలని సూచించింది. వేయిటేజ్ విషయంలో కూడా ఆలోచించాలని సలహా ఇచ్చింది. అవన్నీ పక్కకుపెట్టి దశలవారీగా ఇంటర్ వెయిటేజ్ అమలుకు శ్రీకారం చుట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వపరంగా నడుస్తున్న జూనియర్ కాలేజీలలో తీవ్రమైన సిబ్బంది కొరత, వేలాదిమంది కాంట్రాక్టు గెస్ట్ లెక్చరర్లతో కాలం గడుపుతున్నారు. ఇంటర్ వెయిటేజ్ మార్కులు కలపడంతో జూనియర్ కాలేజీలకు ఎక్కడలేని ప్రాధాన్యత పెరిగింది. కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు సొమ్ము చేసుకోవడం ఆరంభించాయి. ఇప్పుడు తాజాగా వెయిటేజ్‌ను తీసివేయాలని ప్రతిపాదనలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఏ నిర్ణయాలు తీసుకున్నా దాని ప్రభావం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై పడుతుందనే విషయాన్ని పాలకులు విస్మరించకూడదు.

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

# ప్రజావాక్కు



## యువతలో పెరుగుతున్న నేర చరిత

దేశానికి యువత వెన్నెముకలాంటివాళ్లు. దేశ ప్రగతిలో వారిది కీలకపాత్ర. మరి అలాంటి యువత రానురాను నేరచరిత్రను మూటకట్టుకొంటోంది. చిన్నగొడవలు, క్షణికావేశంలో దారుణాలు, హత్యలకు పాల్పడి వారి చేతులకు నెత్తురు మరకలు అంటించుకుంటున్నారు. ఇష్టపడిన అమ్మాయి దక్కలేదనో, తాను ప్రేమించిన యువతిని మరొకరు, ఆమె ఇంకొకరితో చనువుగా ఉంటుందని కోపంతో మట్టుపెడుతున్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ పరిధిలో అత్యంత దారుణంగా తన స్నేహితుడిని హత్య చేసిన ఘటనే దీనికి ప్రత్యేక నిదర్శనం. అయితే ఇలాంటి హత్యలు,దారుణాల్లోడ్రగ్స్,గంజాయి,మద్యం సింహభాగంకారణమవుతున్నాయి. వీటిమత్తులో ఎంతటి ఘాతుకానికైనా తెగిడిస్తున్నారు. పాత కక్షలతో సైతం అత్యంత పాశవికంగా చంపుతున్నారు. వీటికి అడ్డుకట్ట వేయాలంటే యువతకు పోలీసులు, ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థలు నేరాల అనర్థాలు, జీవితం పట్ల అవగాహన కల్పించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## అమ్మాయిలు తెగువ చూపాలి

**అమ్మాయిలు** అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని చెప్పుకునేందుకు గొప్పగాఉన్నా,నిత్యం వాళ్లపైఅఘాయిత్యాలు దాడులు పెరుగుతూనే ఉన్నాయి. వేధింపులు, హేళనలు, అవమానాలకుభయపడుతూ ప్రాణాలుతీసుకోవడంబాధాకరం. అమ్మాయిలు తెగువ చూపించడమే వీటన్నింటికి పరిష్కారం. ఎవరికోసమో చూడకుండా ఎవరిపైనా ఆధారపడకుండా తనను తాను రక్షించుకునే శక్తిని పొందాలి. ఇప్పటికే ప్రగతిపథంలో దూసుకుపోతున్న అమ్మాయిల జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. ప్రతిఒక్కరూ స్త్రీలను కన్నతల్లిగా గౌరవించినప్పుడే దేశంప్రగతిపదంలో పయనిస్తుంది.అమ్మాయిలు ప్రతిరంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటూ అవరోధాలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసం పెంచుకుంటూ ముందడుగు వేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## రైతులను ఆదుకోండి

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి రైతుకు కేంద్రం విడుదల చేసిన డబ్బు ఆయా రైతుల ఖాతాల్లోకి జమకావడానికి మీరుఎంతో ఉదారంగా మరోసారి బటన్ నొక్కడం రైతులందరికీ చాలా సంతోషదాయకం. పంచాయతీ నిధుల్లా రైతుల అప్పులనో, కరెంట్ బిల్లు కట్టలేదనో దారి మళ్లించకుండా రైతులకు దక్కడం మీకు రైతుల పట్ల ఉన్న ప్రేమకు అద్దంపడుతున్నది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పాలకులకు వాస్తవాలు తెలియవా?

**వేసవిలో** విద్యుత్ కోతలు ఉండకూడదని ముఖ్యమంత్రి యధావిధిగా ఆదేశాలు జారీచేశారు.వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా అనధికారికంగా గత నెలరోజుల నుంచి విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయి. వ్యవసాయ పంప్‌సెట్లకు కనీసం నాలుగు గంటలు కూడా విద్యుత్ సరఫరా ఉండటం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలులేక దాదాపుసగం భూములు పంటలు వేయకుండా వదిలేశారు.అయినా వేసినపైర్లు విద్యుత్ లేక ఎండిపోతున్నాయి. రానున్న మూడు, నాలుగు నెలలు గడ్డు పరిస్థితి అనిచెప్పక తప్పదు. విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి నిర్మాణాత్మక చర్యలు లేకపోవడమే ఈ దురవస్థకు కారణం. బయట నుంచి అత్యధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులపై మోయలేని భారం మోపడం సరైన విధానం కాదు. తిరోగమన విధానాలతో రాష్ట్రం సర్వనాశనం అయిపోతున్నది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

## ప్రజలు బుద్ధిచెబుతారు

**డబ్బులున్న** ధనవంతులే రాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతి పనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు.అధికారంలోకి వచ్చి మంత్రులయి సీట్లకు అతుక్కుపోతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండటంలేదు. ఎంతోమంది ఏకమయినా వీరినేమీ చేయలేకపోతున్నారు. ఎన్నికలలో ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమేలేదని విర్రవీగుతున్నారు.అన్నివర్గాల వారిని ఇబ్బంది పెడుతూ పాలన చేస్తున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికే అలాంటి పరిస్థితే రాకమానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించకమానరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## విద్యార్థుల ఆత్మహత్యలు విషాదకరం

వరంగల్ వైద్యకళాశాలలో పిజివిద్యార్థి ప్రీతి ఆత్మహత్య అత్యంత విషాదకరం.ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు తరచుగా బలవన్మరణాలకు పాల్పడడంఅసాధారణం. ఆత్మహత్యలకు పురిగొల్పిన పరిస్థితుల్ని, అధిగమించలేని బలహీన స్థితిని,వాటికి ఊతమిస్తున్న వాతావరణాన్ని లోతుగా పరిశీలించాల్సినఅవసరంఉంది.దశాబ్దకాలంలో ఉన్నత విద్యాలయాల్లో 122మంది ఇలా బలవన్మరణాలకు పాల్పడగా అందులో సగానికి పైగా బలహీనవర్గాల నుండి వచ్చిన వారే.పక్షపాతం లేని విధంగా పాలనా విధానాలు యూనివర్సిటీల్లో అమలు కావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రాథమిక హక్కుల పట్ల అవగాహన అవసరం

*ఇంటర్నేషనల్ సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ (ఐసిడిఒ) ఈ రోజును ప్రపంచ పౌర రక్షణ దినంగా ప్రకటించింది. ఐసిడిఒ అనేది ఒక లాభాపేక్ష లేని ఇంటర్ గవర్న మెంటల్ ఆర్గనైజేషన్. పౌరహక్కుల పరిరక్షణ, సౌకర్యాల కల్పన, ప్రజల ఎదుగుదల, సురక్షితంగా ఉండటానికి సహాయపడుతుంది. 59 దేశాలు ఐసిడిఒలో సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇది ఆయా దేశాలలోని పౌరరక్షణ దళాల మానవ వనరుల నిర్వహణను మెరుగుపరచడానికి అనేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అన్ని దేశాలు, ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా పత్రాన్ని నిర్దేశిస్తూ 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించి, ప్రపంచ మంతటా పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా నిర్దేశించింది.*

**రామ కిష్టయ్య సంగనభట్ల**

ప్రతి సంవత్సరం మార్చి మొదటి తేదీన, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రపంచ పౌరరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1990లో ఇంటర్నేషనల్ సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ (ఐసిడిఒ) ఈ రోజును ప్రపంచ పౌర రక్షణ దినంగా ప్రకటించింది. ఐసిడిఒ అనేది ఒక లాభాపేక్ష లేని ఇంటర్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్. పౌరహక్కుల పరిరక్షణ, సౌకర్యాల కల్పన, ప్రజల ఎదుగుదల, సురక్షితంగా ఉండటానికి సహాయపడుతుంది. 59 దేశాలు ఐసిడిఒలో సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇది ఆయా దేశాలలోని పౌరరక్షణ దళాల మానవ వనరుల నిర్వహణను మెరుగుపరచడానికి అనేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అన్ని దేశాలు, ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా పత్రాన్ని నిర్దేశిస్తూ 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించి, ప్రపంచమంతటా పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా నిర్దేశించింది.ఆర్టికల్ ఒకటి ప్రకారం మనుషులందరికీ పుట్టుకతోనే స్వేచ్ఛ, సమానత్వం లభిస్తాయి.గౌరవం, హక్కుల విషయంలో అందరూ సమానులే. ఒకరితో మరొకరు సోదరాభావంతో మెలగాలి.ఆర్టికల్ రెండు ప్రకారం ఈ పత్రంలోని అన్ని హక్కులూ,స్వేచ్ఛలూ ప్రతిఒక్కరికీ ఉంటాయి. జాతి, రంగు, లింగం, భాష, మతంలాంటి అంశాల ప్రాతిపదికగాగాని,రాజకీయ నేపథ్యం వల్లగాని, భిన్నాభిప్రాయం వల్లగాని, జాతీయ లేదా సామాజిక మూలాలవల్లగాని, సంపదలో వ్యత్యాసాల వల్లగాని, పుట్టుక లేదా ఇతర ప్రాతిపదికల వల్లగాని వివక్ష చూపడానికి వీల్లేదు. వ్యక్తులను వారి దేశం, లేదా భూభాగం రాజకీయ లేదా అంతర్జాతీయ హోదా ఏమిటనేదాని ప్రాతిపదికగా ఎలాంటి విక్షా చూపరాదు. ఆర్టికల్ మూడు ప్రకారం జీవించే హక్కు, స్వేచ్ఛా హక్కు, స్వీయ భద్రతా హక్కు ప్రతి మనిషికీ ఉంటాయి. ఆర్టికల్ నాలుగు ప్రకారం ఎవ్వరినీ బానిసగా చేసుకోవడానికి వీల్లేదు. బానిసత్వా న్ని, బానిసవ్యాపారాన్ని అన్ని రూపాల్లో నిషేధించాలి. ఆర్టికల్ ఐదు ఎవ్వరినీ చిత్రహింసలకు గురిచేయరాదు.ఎవ్వరినీ క్రూరమైన అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదు.ఆర్టికల్ ఆరు ప్రకారం ప్రతిచోట చట్టం ముందు వ్యక్తిగా గుర్తింపు పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.ఆర్టికల్ ఏడు ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే. ఎలాంటి వివక్ష లేకుండా చట్టపరమైన రక్షణ పొందే హక్కు అందరికీ ఉంది. ఆర్టికల్ ఎనిమిది ప్రకారం రాజ్యాంగం, లేదా చట్టం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే చర్యల విషయంలో సంబంధిత జాతీయ ట్రైబ్యునల్ నుంచి పరిష్కారం పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఆర్టికల్ తొమ్మిది ప్రకారం ఎవ్వరినీ ఏకపక్షంగా అరెస్టు చేయడానికిగాని, నిర్బంధించడానికి కాని ప్రవాసానికి పంపించడానికిగాని వీల్లేదు. ఆర్టికల్ పది ప్రకారం క్రిమినల్ నేరాభియోగాలపైగాని, తన హక్కు లను, బాధ్యతలను నిర్ణయించే విషయంలోగాని స్వతంత్రనిష్పాక్షిక ట్రైబ్యునల్ ఆధ్వర్యంలో నిష్పాక్షిక,బహిరంగ విచారణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ సమానంగా ఉంది. ఆర్టికల్ 11 (1) ప్రకారం శిక్షార్హమైన నేరాభియోగాన్ని ఎదుర్కొంటున్న ప్రతిఒక్కరూ, బహి రంగ విచారణలో చట్టప్రకారం దోషిగా తేలేవరకు నిర్దోషిగానే భావించాలి. ఈమేరకు ఆ వ్యక్తికి హక్కుఉంది. ఈ విచారణలో తనను తాను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని హామీలూ వ్యక్తికి ఉంటాయి. (2) ఎవరైనా వ్యక్తి చేసిన తప్పిదం లేదా పని అది జరిగిన సమయానికి జాతీయ, లేదా, అంతర్జాతీయ చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరం కాకపోతే, ఆ వ్యక్తిని శిక్షార్హమైన నేరంలో దోషిగా ప్రకటించడానికి వీల్లేదు. శిక్షార్హమైన నేరం జరిగినప్పుడు వర్తించే శిక్షకన్నా తీవ్రమైన శిక్షను విధించడానికి కూడావీల్లేదు. ఆర్టికల్ 12 ప్రకారం ఏ ఒక్కరి వ్యక్తిగత గోప్యత, కుటుంబం, ఇల్లు,ఉత్తరప్రత్యుత్తరాల విషయాల్లో ఏకపక్షంగా జోక్యం చేసుకో




వడానికిగాని, గౌరవ ప్రతిష్టలపై దాడి చేయడానికి కాని వీల్లేదు. అలాంటి జోక్యం, దాడుల నుంచి చట్టపరమైన రక్షణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఆర్టికల్ 13(1) దేశంలో స్వేచ్ఛగా తిరిగే నివసించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. (2) సొంత దేశం నుంచి లేదా ఏ దేశం నుంచి అయినా వెళ్లిపోయే హక్కు, తన దేశానికి తిరిగి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నాయి. ఆర్టికల్ 14 (1) పీడన నుంచి తప్పించుకొనేందుకు ఇతర దేశాలను ఆశ్రయం అడిగే, పొందే హక్కు ప్రతిఒక్కరికీ ఉన్నాయి. (2)ఐక్యరాజ్యసమితి సూత్రాలకు, ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యలు లేదా రాజకీయేతర నేరాలపై నిజమైన ప్రాసిక్యూషన్ జరిగే సందర్భంలో ఈ హక్కు ఉండకపోవచ్చు. ఆర్టికల్ 15 (1) ఏదైనా జాతీయతను కలిగి ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. (2) ఎవరికీ ఏకపక్షంగా జాతీయతను తొలగించకూడదు. అలాగే జాతీయతను మార్చుకొనే హక్కును నిరాకరించకూడదు. ఆర్టికల్ 16(1) జాతి, జాతీయత లేదా మతం పరిమితులు లేకుండా పెళ్లి చేసుకొనేందుకు, కుటుంబాన్ని కలిగి ఉండేందుకు వయోజనులైన మహిళలకు,పురుషులకు హక్కు ఉంది. వివాహం చేసుకొనేటప్పుడు, వివాహబంధంలో ఉన్న కాలంలో దీనిని రద్దు చేసుకొనేటప్పుడు వారికి సమానమైన హక్కులుంటాయి. (2) పెళ్లికి ఇద్దరు వ్యక్తుల్లో స్వేచ్ఛాయుత, సంపూర్ణ అంగీకారం ఉంటేనే పెళ్లి చేసుకోవాలి.(3) సమాజంలో కుటుంబమనేది ఒక సహజమైన, ప్రాథమికమైన భాగం. కుటుంబానికి సమాజం,రాజ్యం రక్షణ కల్పించాలి.ఆర్టికల్ 17(1) సొంతంగాగాని, ఇతరులతో కలిసి గాని ఆస్తులు కలిగి ఉండేందుకు ప్రతి ఒక్కరికీ హక్కుంది. (2) ఎవరికీ ఏకపక్షంగా ఆస్తిని దూరం చేయడానికి వీల్లేదు. ఆర్టికల్ 18 ప్రకారం స్వేచ్ఛాయుత అంతః చేతనత్వానికి, స్వేచ్ఛగా ఆలోచించడానికి మతాన్ని పాటించడానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉంది. మతాన్ని లేదా విశ్వాసాన్ని మార్చుకొనే హక్కు ఇందులో భాగం. ఒంటరిగాగాని, ఇతరులతో కలిసిగాని ప్రైవేట్‌గాగాని తన మతవిశ్వాసాలను పాటించే బోధించే స్వేచ్ఛ, పూజించే స్వేచ్ఛ అందరికీ ఉన్నాయి. ఆర్టికల్ 19 ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా హక్కు ఉంది. ఇతరుల జోక్యం లేకుండా సొంత అభిప్రాయాలు కలిగి ఉండేహక్కు. సరిహద్దులతో సంబంధం లేకుండా ఏ మార్గం నుంచైనా సమాచారం, ఆలోచనలు కోరే, స్వీకరించే హక్కు ఇందులో భాగం.ఆర్టికల్ 20(1)స్వేచ్ఛగా, శాంతి యుతంగా సమావేశమయ్యేందుకు, సంఘంగా ఏర్పడేందుకు ప్రతి ఒక్కరికీ హక్కుంది. (2) ఏదైనా సంఘంలో భాగస్వామి కావాలని ఎవరినీ బలవంతపెట్టడానికి వీల్లేదు. ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ తమ దేశ ప్రభుత్వంలో ప్రత్యక్షంగా లేదా ఎంచుకునే ప్రతినిధి ద్వారా భాగస్వామ్యమయ్యే హక్కు ఉంది. ఆర్టికల్ 22 ప్రకారం సమాజంలో సభ్యులుగా ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత హక్కు ఉంది. ఆర్టికల్ 23 (1)ప్రకారం ప్రతిఒక్కరికీ పని చేయడానికి హక్కుంది. (2) ప్రతి ఒక్కరికీ ఎలాంటి వివక్షా లేకుండా సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు ఉంది.(3) పనిచేసే ప్రతి ఒక్కరికీ తాను తన కుటుంబ మానవ గౌరవంతో మనుగడ సాగించడానికి హామీ ఇచ్చేలా న్యాయమైన, అనుకూలమైన వేతనం పొందే హక్కు ఉంది. (4) ప్రతి ఒక్కరికీ తన ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం కార్మిక సంఘాలు ఏర్పాటు చేయడానికి, వాటిలో చేరడానికి హక్కు ఉంది. ఆర్టికల్ 24ప్రకారం ప్రతి ఒక్కరికీ పనిగంటలకు హేతుబద్ధమైన పరిమితిని, నిర్దేశిత కాలానికి వేతనంతో కూడిన సెలవులను పొందే హక్కు, విశ్రాంతి, విరామం తీసుకునే హక్కు ఉన్నాయి. ఆర్టికల్ 25(1)ప్రతి వ్యక్తికీ ఆహారం, దుస్తులు, నివాసం, వైద్యసేవలు, ఇతర సామాజిక సేవలతోసహా తగిన జీవన ప్రమాణాలు పొందే హక్కు ఉంది. (2)మాతృత్వం సమయంలో మహిళలకు, బాల్యదశలో చిన్నారులకు ప్రత్యేక సేవ, సహాయాలు పొందే హక్కు ఉంది. ఆర్టికల్ 26 (1) ప్రతి ఒక్కరికీ విద్యాహక్కు ఉంది. (2) మానవ వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించేలా, మానవ హక్కులను, మౌలిక స్వాతంత్ర్యాలను గౌరవించేదిగా విద్య ఉండాలి. (3)తమ పిల్లలకు ఏతరహా విద్య అందించాలో ఎంచుకునే హక్కు తల్లిదండ్రులకు ఉంది. ఆర్టికల్ 27 ప్రకారం ప్రతి ఒక్కరికీ సమాజ సాంస్కృతిక జీవనంలో స్వేచ్ఛగా పాలు పంచుకోవడానికి, కళలను ఆస్వాదించడానికి, శాస్త్రీయ పురోగతిలో, వాటి ప్రయోజనాల్లో భాగం పంచుకోవడానికి హక్కు ఉంది. ఆర్టికల్ 28 ప్రకారం ఈ ప్రకటనలో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాలు సంపూర్ణంగా సాకారమయ్యే సామాజిక, అంతర్జాతీయ పరిస్థితులు పొందే హక్కు ఉంది. ఆర్టికల్ 29 ప్రకారం తన వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించడం సాధ్యమయ్యే సమాజం పట్ల ప్రతి ఒక్కరికీ బాధ్యతలు కూడా ఉన్నాయి. ఆర్టికల్ 30 ప్రకారం ఈ ప్రకటనల్లోని ఏ అంశమైనా, ఇందులో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాల్లో దేనినైనా ధ్వంసం చేసేందుకు లేదా ఏమైనా చేసేందుకు ఏ రాజ్యానికీ, సంఘానికి, వ్యక్తికీ వీలు కల్పిస్తున్నట్లు భావించరాదు. ●

# ప్రమాదం అంచున ప్రజాస్వామ్యం!

**జి.అశోక్ కుమార్**

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ఏర్పడినటువంటి వ్యవస్థ. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభుత్వాలను నిర్దేశించే నియంతలు. కానీ అది ఎంతవరకు నిజం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. కానీ నిజానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉందా! ఉంటే అది ఎవరికోసం! భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లయినా ప్రజలు ఇంకా చీకటి గదిలోనే, అరకొర ఆదాయంతో రోజువారీ జీవితాలను సాగదీస్తూ వస్తున్నారు. అయితే స్వాతంత్ర్యం సిద్ధించింది ఎవరికీ ప్రజలకా లేక పాలకులకా! దేశం మొత్తం ఆదాయంలో 40.5శాతం కేవలం ఒకశాతం వ్యాపారం చేసే వారి దగ్గరేఉంది. దీన్ని చూసి అర్థం చేసుకోవచ్చు మనదేశ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో. స్వాతంత్ర్యనంతరం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి. అయినా మనదేశం స్థితిగతులు మార్చింది అంతంత మాత్రమే. విద్యకు మాత్రమే దేనినైనా మార్చగల శక్తి ఉంది. అలాంటి వ్యవస్థకు ప్రభుత్వాలు ఎంత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే అంత దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ నిజానికి ప్రభుత్వాలు ఇలా చేయడం లేదు. భారతదేశంలో ఉన్న విద్యావ్యవస్థ ఒక వ్యక్తి మనుగడకు తోడ్పడటం చాలా కష్టం. అంతేకాకుండా ప్రభుత్వాలు ఈ విద్యావ్యవస్థను ఇంకా నిర్వీర్యం చేస్తున్నాయి.భారత రాజ్యాంగం ప్రకారం విద్య అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. కానీ అది ఇప్పుడు వ్యాపారం అయిపోయింది. అందువల్ల నాణ్యమైన విద్య సామాన్య ప్రజలకు అందుబాటులోలేదు. ప్రభుత్వం ప్రజలను ఎప్పుడు విజ్ఞానవంతులను చేయదు. చేసినట్లు నటిస్తుంది. ప్రజలు విజ్ఞానవంతులు అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు గనుక. ప్రజాస్వామ్యంలో ప్రజలదే పై చేయి ఉండాలి కానీ నాయకులది కాదు. కానీ ఇప్పుడున్న పరిస్థితులు దీనికి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రజల్లో విజ్ఞానం కరవై అజ్ఞానంతో ఒక పార్టీపైన ఒక నాయకుడుపైన అభిమానం పెంచుకొని ఆ అభిమానం తలకెక్కి బానిసలుగా మారి వాళ్లు ఏది చేసినా దానిని సమర్థిస్తూ వారిని వారు మోసం చేసుకుంటున్నారు. వీరు చేసే ఈ పనులు భావితరాలపైన ఏవిధంగా ప్రభావితం చూపుతాయో కనీసం అవగాహన ప్రజలకు లేదు. ప్రజలు బానిసత్వానికి అలవాటు పడ్డారు. అప్పుడేమో బ్రిటిష్ వారికి ఇప్పుడేమో సొంత పార్టీలు అనుకుంటున్న ప్రభుత్వాలకు. ఒక చట్టం ప్రవేశ పెట్టినా, ఒక పథకం ప్రవేశ పెట్టినా చర్చ ఉండదు. బిల్లు ప్రవేశపెట్టే ప్రోటోకాల్ అసలు పాటించరు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం కొనసాగదని ఆనాడే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బిబిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ఎందుకంటే దానికి ఎన్నికల పద్ధతి కారణం. అది ఎలా అంటే ప్రభుత్వాలు తమ అభ్యర్థులను ఎలా ఎంపిక చేస్తుందో ప్రజలకు తెలియదు. ఒకవేళ పార్టీలు తమ అభ్యర్థులలో ఎవరినైనా నిలబెట్టినా ప్రజలు పార్టీ గుర్తును చేసి మాత్రమే ఓటువేస్తారు కానీ సమర్థవంతుడా కాదా అని ఎవ్వరూ చూడరు. పార్టీ ఎవరినైతే పోటీకి పంపుతుందో వారు మాత్రమే సరైన అభ్యర్థి అని ఓటువేస్తారు. అలా అక్కడ గెలిచేది పార్టీయే కానీ అక్కడ పోటీ చేసిన వ్యక్తి కాదు. అలాంటప్పుడు అతను పార్టీ చెప్పిన పనులు మాత్రమే చేస్తారు. ప్రజలు చెప్పినవి కావు. అభ్యర్థి కన్నా పార్టీ ముఖ్యం ఇలా జరగడం వల్ల అభ్యర్థి అర్హత నిర్ణయించడం లేదు. ఈ తంతుకు ఎప్పుడైతే స్వస్తి పలుకుతామో అప్పుడే ప్రజాస్వామ్యంలో బలోపేతం అవుతుంది. లేకపోతే ప్రజాస్వామ్యం కులం, మతం అనే కోరలో పడి పూర్తిగా నాశనమైపోతుంది. ●

# ఉచిత విద్య, వైద్యంపై ఏదీ స్పష్టత?

**ఫిరోజ్ ఖాన్**

అధికారంలోకి రాగానే ఉచిత విద్య,వైద్యం అందిస్తాం అని ప్రతి సమావేశంలో బిజెపి ఇస్తున్న ప్రధాన హామీ ఇది. ప్రజాసంగ్రామ యాత్ర సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇచ్చిన హామీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఇప్పటికే అధిష్టానం కిందిస్థాయి క్యాడర్‌ను ఆదేశించింది. విద్య,వైద్యం ఉచితంగా అందితే ఒక కుటుంబానికి నెలకు ఏస్థాయిలో డబ్బులు మిగులుతాయో కూడా వివరించాలని చెప్పింది. హామీ సరే. మరి దీనిని ఎలా అమలు చేస్తారో విడమరిచి చెప్పేందుకు పార్టీ సిద్ధం కావడం లేదు. ఎందుకంటే దానిపై ఆ పార్టీ దగ్గరే సరైన ప్రణాళిక లేనట్టు అర్థమవుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలున్నాయి. వాటిన్నింటిలో విద్య ఉచితంగానే అందుతున్నది. ఆలస్యమవుతున్నా ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లాంటి స్కీమ్స్ కొనసాగుతూ ఉన్నాయి. ప్రస్తుతం తల్లిదండ్రులు ఛాయిస్ ప్రకారమే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను ఎంపిక చేసుకుంటున్నారు. టీచర్ల కొరత, సౌకర్యాల్లేమి అంశాలను పరిగణనలోకి తీసుకోకుంటే ఉచిత విద్య కావాలనుకున్న వాళ్లు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించుకునే వీలుంది. అయితే ఇప్పుడు బిజెపి ఇస్తున్న ఉచిత విద్య హామీ అమలు ఎలా చేస్తారోననే సందేహం అందరిలో ఉన్నది. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలన్నింటినీ ప్రభుత్వ ఆధీనంలో తీసుకుంటారా? ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల సంఖ్యను పెంచేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తారా? లేకుంటే తల్లిదండ్రులకే ఛాయిస్‌ను విడిచిపెట్టి ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించిన వారికి ఫీజును పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కడుతుందా? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలే. కేంద్రం సమాధానమివ్వని ప్రశ్నలే. ఉచిత వైద్యాన్ని ఎలా అందిస్తారనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నే. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, పిహెచ్‌సిలు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వైద్యం ఉచితంగానే అందుతున్నది. కొన్ని సమస్యలున్నా ఆరోగ్యశ్రీ ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు, సెమీ గవర్నమెంట్ హాస్పిటల్స్‌లోనూ ఉచిత వైద్య సదుపాయం ఉన్నది. అంతేకాకుండా అత్యవసర సమయాల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే 50 నుంచి 70 శాతం బిల్లును ప్రభుత్వం సంబంధిత వ్యక్తులకు చెల్లిస్తున్నది. అయితే కేంద్రం ఇస్తామన్న ఉచిత వైద్యం ఎలాంటిదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ప్రైవేట్ హాస్పిటల్స్ అన్నీతమ ఆధీనంలోకి తీసుకొని, వాటిని ప్రభుత్వ ఆస్పత్రులుగా మార్చేస్తారా? లేకపోతే ఏదైనా ప్రత్యేక ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ఉపయోగించి అందరికీ ఆరోగ్యబీమా చేయించి, రోగాలు వచ్చి ట్రీట్మెంట్ చేయించుకుంటే వాటికి బిల్లులు చెల్లిస్తారా? లేకపోతే సర్వరోగాలకు సవాలక్ష నిబంధనలున్నా ఆయుష్మాన్ భారత్‌ను నివారిణిగా చూపిస్తారా? ఇవి కూడా కేంద్రం చెప్పడానికి ఇష్టపడని ప్రశ్నలు.



జిహెచ్‌ఎంసి ఎలక్షన్ కంటే ముందు హైదరాబాద్‌లో వరదలు వచ్చాయి. వేలాది వాహనాలు ఆ వరదల్లో కొట్టుకుపోయాయి. అయితే జిహెచ్‌ఎంసి ఎన్నికల సమయంలో బండి సంజయ్ ఒక హామీఇచ్చారు. బిజెపి గెలిస్తే వరదల్లో కొట్టుకుపోయిన, దెబ్బతిన్న వాహనాలకు బదులు ఆ యజమానులకు ఒకకొత్త వాహనాలను కొనిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అధికారం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కేంద్రం నోటికొచ్చిన హామీలు ఇస్తున్నా, వాటిని ఎలా అమలు చేస్తామని మాత్రం ప్రజలకు వివరించలేకపోతున్నది. అంతేకాకుండా బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో అమలవుతున్న హామీలను సైతం కొనసాగిస్తామని చెబుతున్నా వాటికి బడ్జెట్ ఎక్కడి నుంచి వస్తుందో చెప్పలేకపోతున్నది. ఇప్పటికే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వంఒత్తిడి తెస్తున్నది. అయితే ఇప్పటికే రాష్ట్రంలో వ్యవసాయానికి అందుతున్న ఉచితవిద్యుత్‌ను కొనసాగిస్తుందా లేదాఅన్నది రాష్ట్ర యూనిట్ చెప్పలేకపోతున్నది.రుణమాఫీ గురించి అసలు మాట్లాడడానికే ఆ పార్టీ ఇష్టపడదు. ఎస్సీ వర్గీకరణపై బిజెపికేంద్ర నాయకులు హామీ ఇచ్చారు.అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నరేళ్లు గడుస్తున్నా ఆ హామీ జోలికే వెళ్లడంలేదు. అంతేకాకుండా పలు హామీల అమలులో బిఆర్‌ఎస్ విఫలమైందని కేంద్రం చెబుతున్న డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, బిసి లోన్లు వంటి హామీలను తాము ఎలా నెరవేరుస్తామనే భరోసాను సైతం బిజెపి ప్రజలకు ఇవ్వలేకపోతోంది. ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులు, బిజెపి జాతీయ నాయకులు కెసిఆర్ కుటుంబపాలన గురించి మాట్లాడడమే తప్పా తెలంగాణకు వారు ఏం చేద్దామనుకుంటున్నారో ఎప్పుడూ చెప్పడం లేదు. ఇప్పటివరకు తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులు? ఏయే రంగంలో ఎంత ఖర్చుచేశారు? భవిష్యత్తులో వేటికిఎంత ఖర్చు పెట్టబోతున్నారు? వంటివాటిని కూడా చెప్పలేకపోతున్నారు. కేంద్రప్రభుత్వం ప్రారంభిస్తున్న పలు పథకాలు దక్షిణాది రాష్ట్రాలనుంచి కాపీ కొట్టినవే.ఆయుష్మాన్ భారత్‌కు ఆధారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ అని అందరికి తెలిసిందే. కెసిఆర్ ప్రారంభించిన రైతుబంధును కాపీ కొట్టి కిసాన్ సమ్మాన్ అటూ సాయం చేయడం మొదలు పెట్టారు. చిన్నారులు, విద్యార్థులు, ఆడపిల్లల కోసం అమలు చేస్తున్నామని కేంద్రం చెప్పే చాలా పథకాలు దక్షిణాది రాష్ట్రాల్లో ఎప్పటి నుంచో అమలవుతున్నాయి. అధికారంలోకి వస్తామని మభ్యపెడుతున్న కేంద్రంలోని పార్టీ రాష్ట్రనాయకత్వం కార్యకర్తలతో పని చేయించుకుంటుంది. రాష్ట్రంలో అధికారంలోకి రావడంసాధ్యంకాదని కేంద్ర నాయకత్వానికి తెలిసినా ఇప్పటికి ఉన్న నాలుగు ఎంపి సీట్ల సంఖ్య ఆరుకు పెరగొచ్చనే అంచనాతోనే రాష్ట్రంపై కాన్సెంట్రేషన్ పెంచింది. రాష్ట్రంలోని 119నియోజకవర్గాల్లో దాదాపుసగానికి పైగా సెగ్మెంట్లలో బిజెపికి అభ్యర్థులే లేరనే విషయం బహిరంగ రహస్యమే. బిజెపికి ఎంపిలున్న నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 28 అసెంబ్లీ స్థానాలున్నాయి. వీటిలో పార్టీ ఎన్ని గెలవచ్చో ఖచ్చితంగా చెప్పేవారు కూడా లేరు. సరైన ప్రణాళిక లేకుండా ఎంతసేపూ తెలంగాణలో అధికార పక్షంపై దూషణలతో కాలం గడుపుతున్న బిజెపి వద్ద, బిఆర్‌ఎస్‌ను ఢీకొట్టేలా ఒక్క కొత్త హామీ కూడా లేదనడం కాదనలేని వాస్తవం. ●

# రిమోట్ ఎవరి చేతిలో ఉందో అందరికి తెలుసు: ప్రధాని మోడీ


## అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చిన మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: కర్ణాటకలో క్రమంగా ఎన్నికల వేడి పుంజుకుంటోంది. ఏప్రిల్‌లో ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.** మే నెల కల్లా అక్కడ కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ అప్పుడే కార్యాచరణ మొదలు పెట్టింది. ప్రధాని మోడీ నిన్న కర్ణాటలో పర్యటించారు. బెలగావిలో ఆయన రైతులకు రూ.16 వేల కోట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. కర్ణాటకను కాంగ్రెస్ చాలా ద్వేషిస్తోందనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. కర్ణాటక కీలక నేతలను ఆ పార్టీ ముందు నుంచి కూడా అవమానిస్తోందని మోడీ చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్‌లో పెద్ద నాయకుడైన మల్లికార్జున ఖర్గేను కేవలం పేరుకే పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చేశారని, పార్టీ రిమోట్ ఎవరి చేతుల్లో ఉందో అందరికీ తెలుసని అన్నారు. ఒక కుటుంబం చేతుల్లో కాంగ్రెస్ నాయకత్వం ఉందని ఇటీవల రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో కూడా ఆ కుటుంబం ఖర్గేను అవమానించిందని చెప్పారు. ప్రజలకు ఖర్గే ఎన్నో విధాలుగా సేవ చేశారని సీనియర్ నేత అయిన ఖర్గేను అలా అవమానించడం తనకు కూడా బాధ కలిగించిందని అన్నారు. మరోవైపు మోడీ వ్యాఖ్యలపై ఖర్గే అదే స్థాయిలో సమాధానం ఇచ్చారు. ఏ గొడుగు కింద మీ బెస్ట్ ఫ్రెండ్ దేశంలో ఆకాశం నుంచి పాతాళం వరకు లూటీ చేశారని ప్రశ్నించారు. అదానీ మీద జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఎప్పుడు వేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశం నుంచి కంపెనీ రాజ్‌ను తరిమికొట్టి, స్వాతంత్ర్యాన్ని సాధించిన ఘనత కాంగ్రెస్‌దని మళ్లీ కంపెనీ రాజ్‌ను దేశంలోకి అనుమతించబోమని అన్నారు.



# మార్చి 3న పంజాబ్ బడ్జెట్ సమావేశానికి

## గవర్నర్ ఆమోదం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** పంజాబ్‌ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను మార్చి3న ప్రారంభించేందుకు ఆమోదం తెలిపినట్లు గవర్నర్ బన్వరీలాల్‌పురోహిత్ తరపున సుప్రీంకోర్టుకు తెలిపారు. ఆప్ ప్రభుత్వం, గవర్నర్ మధ్య నడుస్తున్న వివాదంలో బడ్జెట్ సమావేశాలకు తేదీలను ఆమోదించడంలేదన్న వాదనపై సుప్రీంకోర్టులో ఆప్ పిటిషన్ దాఖలుచేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు గవర్నర్ స్పందించాలనికోరింది. దీనిపై తాము మార్చి 3న బడ్జెట్ సమావేశాలనిర్వహణకు ఆమోదం తెలిపినట్లు వివరించారు. సమయానుకూలంగా ఎప్పటికప్పుడు గవర్నర్ కోరిన సమాచారాన్ని అందించామని, అయినా కూడా బడ్జెట్‌సమావేశాల తేదీలను తిరస్కరిస్తున్నారని పంజాబ్‌లోని భగవంత్‌సింగ్ మాన్‌ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అంతేకాకుండా అసెంబ్లీ నిర్వహణకు కేబినెట్ ఆమోదించిన సిఫారసులప్రకారమే నడుచుకున్నట్లు వివరించింది. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా గవర్నర్ తరపున హాజరయ్యారు. చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న బెంచ్‌కు ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. గవర్నర్ ఇప్పటికే బడ్జెట్ సమావేశాల తేదీకి ఆమోదం తెలిపి నందున పంజాబ్ ప్రభుత్వం పిటిషన్ చెల్లనేరదని వాదించారు. ఇపుడు సమస్య అనేదే లేదని మెహతా చెప్పారు. బెంచ్‌పై జస్టిస్ పిఎస్ నరసింహ కూడా న్యాయమూర్తిగా వ్యవహరించారు. పంజాబ్ గవర్నర్ బన్వారి లాల్‌పురోహిత్; ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌లమధ్య వివాదం రానురాను పెద్దదిగా మారుతోంది. గత వారంలోనే పురోహిత్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం నిర్వహించేందుకు తొందర అవసరం లేదని, హడావిడి అవసరంలేదని చెపుతూ రాజ్‌భవన్‌నుంచి వచ్చిన లేఖకు కించపరిచేవిధంగా స్పందన ఇవ్వడాన్ని తప్పుపట్టారు. ఈనెల 13వ తేదీ గవర్నర్ పురోహిత్ మాన్‌కు లేఖరాసి 36 ప్రభుత్వ స్కూళ్ల ప్రిన్సిపాళ్లను శిక్షణ కార్యక్రమానికి ఎంపికచేసిన విధానాన్ని తెలియజేయాలనివివరించారు. సింగపూర్ శిక్షణ తరగతులకు ఎలా పంపించారని ఆయన ప్రశ్నించారు. అప్పటినుంచి ఇరువురిమధ్య ఢిల్లీ తరహాలోనే వివాదనడుస్తోంది. బడ్జెట్ సమావేశాలను మార్చి 3న నిర్వహించేందుకు పంజాబ్‌కేబినెట్‌నిర్ణయించింది. గవర్నర్‌కు కేబినెట్‌నిర్ణయాలను పంపించి ఆమోదించాలని అభ్యర్థించింది.

# స్కూల్ ఫీజు ఏడాదికి రూ.1.34 కోట్లు!

## స్విట్జర్లాండ్ స్కూలులో ఫీజులు ప్రపంచంలోనే ఎక్కువ

**స్విట్జర్లాండ్ , ఫిబ్రవరి 28:** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల గురించి వింటుంటే మధ్యతరగతి కుటుంబాలలో ఆందోళన కనిపిస్తుంటుంది. అంతలేసి ఫీజులు ఎలా కట్టాలనే టెన్షన్‌తో సదరు స్కూళ్లలో పిల్లలను చేర్పించేందుకు వెనకాడుతుంటారు. ఓ మోస్తరు ఉన్నత వర్గానికి చెందిన వారికి ఈ ఫీజుల టెన్షన్లు ఉండవు. అయితే అలాంటి వారు కూడా టెన్షన్ పడే రేంజ్‌లో ఫీజులు వసూలు చేసే స్కూళ్లు ఉన్నాయి. ఏటా ఫీజు కింద రూ.కోట్లలో వసూలు చేసే స్కూళ్లు ప్రపంచంలో చాలానే ఉన్నాయి. మరీ పాఠశాల విద్యకు రూ.కోటి ఫీజు ఏంటని అనుకుంటున్నారా, అయితే ఈ స్కూళ్ల వివరాలు తెలుసుకోవాల్సిందే. స్విట్జర్లాండ్‌లోని బ్యూ సోలీల్ ఆల్పైన్ కాలేజీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన స్కూలు. ఇందులో సుమారు 300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ స్కూలులో తమ పిల్లలకు సీటు కోసం 50 దేశాలకు చెందిన సంపన్నులు ప్రయత్నిస్తుంటారు. ఫీజు విషయానికి వస్తే ఏడాదికి రూ.1.50 లక్షల స్విస్ ఫ్రాంక్స్. మన రూపాయల్లో చెప్పాలంటే రూ.1.34 కోట్లు. అక్షరాలా కోటి ముప్పై నాలుగు లక్షల రూపాయలు మాత్రమేనట. స్విట్జర్లాండ్‌లోనే ఉన్న అత్యంత ఖరీదైన మరో స్కూలు లే రోసీ ఇన్‌స్టిట్యూట్. 65 దేశాలలోని సంపన్న కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు ఈ స్కూలులో తమ పిల్లలను చదివించాలని చూస్తుంటారు. సీటు కోసం శాయశక్తులా ప్రయత్నిస్తారు. ఈ స్కూలులో సుమారు 430 మంది విద్యార్థులు ఏటా రూ.1.1 కోట్లు చెల్లించి చదువు కొంటున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని హార్ట్‌వుడ్ హౌస్‌స్కూల్ కూడా అత్యంత ఖరీదైన స్కూళ్ల జాబితాకు చెందినదే. ఇందులో చదవాలంటే భారీ మొత్తం ఫీజుగా చెల్లించాలి. అలాగని డబ్బుకు కొదవలేని కుటుంబాలకు చెందిన పిల్లలు అందరికీ ఇందులో సీటు దొరకదు. ముందుగా ఇంటర్వ్యూ పెట్టి, విద్యార్థి ప్రతిభను అంచనావేస్తారు. తమ స్కూలు ప్రమాణాలకు సరిపోతారని నమ్మకం కలిగితేనే అడ్మిషన్ ఇస్తారు. ఇక ఈ స్కూలు ఫీజు ఏడాదికి రూ.25 లక్షలు మాత్రమే. ఖరీదైన స్కూళ్ల జాబితాలోని మరో స్కూలు పేరు థింక్ గ్లోబల్ స్కూలు. అమెరికాలోని న్యూయార్క్ సిటీలో ఉంది పాఠశాల. ఇందులో చేరిన విద్యార్థులు నాలుగు దేశాలు తిరిగి, ఆయా దేశాల్లో విద్యాభ్యాసం చేయాల్సి ఉంటుంది. ఈ స్కూల్‌లో అడ్మిషన్ పొందిన విద్యార్థి నుంచి ఫీజు రూపంలో ఏటా రూ.77 లక్షలను యాజమాన్యం వసూలు చేస్తుంది.



# మేఘాలయలో భూకంపం

**షిల్లాంగ్, ఫిబ్రవరి 28:** టర్కీ, సిరియాలో భారీ భూకంపాలు సంభవించిన తర్వాత మనదేశంలోనూ ఈ ప్రమాదాలు జరుగుతాయని భూగర్భ శాస్త్ర నిపుణులు హెచ్చరించిన విషయం విదితమే. వీటిని నిజం చేస్తూ ఉత్తర భారతంలో అక్కడక్కడ భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. తాజాగా మేఘాలయలో భూకంపం వచ్చింది. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది. భూకంపం రావడంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనలతో ఇళ్లలో నుంచి బటయకు పరుగులు తీశారు. అయితే ఈ భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. కాగా గతంలోనూ మేఘాలయలో భూకంపాలు వచ్చాయి. మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో 3.2 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో షిల్లాంగ్ వాసులు తీవ్ర భయాందోళనలకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. షిల్లాంగ్ ప్రాంతానికి ఆగ్నేయం దిశలో రెండు కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం నిక్షిప్తమై ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. భూకంపం లోతు 10 కిలోమీటర్ల మేర ఉందని పేర్కొంది.

# తాలిబన్ల చేతిలో ఐసిస్ టాప్ కమాండర్ల హతం

**కాబూల్, ఫిబ్రవరి 28:** ఆఫ్ఘనిస్తాన్‌రాజధాని కాబూల్‌లో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో కరడుగట్టిన ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన ఇద్దరు టాప్ కమాండర్లను హతమార్చినట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. హతుల్లో ఒకరైన ఖారీ ఫతే ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ ప్రావిన్స్ ఇంటెలిజెన్స్ చీఫ్, మాజీ మంత్రి అని తాలిబన్ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ఘనిస్తాన్ అనుబంధ సంస్థే ఐఎస్‌కెపి. ఇది తాలిబన్లకు బద్ధ విరోధి. ఖారీ ఫతే ఐఎస్‌కెపి ప్రధాన వ్యూహకర్త అని, కాబూల్‌లోని రష్యా, పాకిస్థాన్, చైనా దౌత్య కార్యాలయాలు అనేక దాడులకు అతడు ప్లాన్ చేసినట్లు ముజాహిద్ పేర్కొన్నారు. అలాగే, ఎన్‌కౌంటర్‌లో మరణించిన మరో ఉగ్రవాదిని ఎజాజ్ అహ్మద్ అహంగర్‌గా గుర్తించారు. అతడు ఇస్లామిక్ స్టేట్ హింద్ ప్రావిన్స్ దక్షిణ ఆఫ్ఘనిస్తాన్‌లోని ఐఎస్‌కెపి సీనియర్ నాయకుడు. అబు ఉస్మాన్ అల్ కశ్మీరీగా చిరపరిచితుడైన అహంగర్‌ను భారత ప్రభుత్వం ఏ ఏడాది జనవరిలో ఉగ్రవాదిగా ప్రకటించింది. శ్రీనగర్‌లో పుట్టిన అహంగర్ ఉగ్రకార్యకలాపాలకు గాను రెండు దశాబ్దాలుగా జమ్మూకాశ్మీర్‌లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. మార్చి 2020లో కాబూల్‌లోని గురుద్వారా కార్ట్ ఇ పర్వాన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడికి అహంగర్ ప్రధాన సూత్రధారిగా ఆఫ్ఘనిస్తాన్ ఇంటెలిజెన్స్ గుర్తించింది. ఆ ఘటనలో ఓ సెక్యూరిటీ గార్డు సహా 24 మంది మరణించారు. అతడికి అల్ ఖైదా, ఇతర ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది.



# ముంబైలోకి ప్రవేశించిన డేంజర్ మాన్

## పోలీసుల హై అలర్ట్



**ముంబై, ఫిబ్రవరి 28:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఎన్‌ఐఎ హై అలర్ట్ ప్రకటించింది. పోలీసులు సహా మహారాష్ట్రలోని అన్ని దర్యాప్తు సంస్థలు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మెయిల్స్ పంపింది. ఇండోర్‌కు చెందిన ఓ ప్రమాదకర వ్యక్తి ముంబైలోకి ప్రవేశించాడని, అతడు చైనా, పాకిస్థాన్, హాంకాంగ్‌లో శిక్షణ తీసుకుని వచ్చాడని హెచ్చరించింది. ఈ డేంజర్ మ్యాన్ పేరు సర్ఫరాజ్ మిమాన్, ఇతనికి సంబంధించిన ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ కాపీలను ఎన్‌ఐఎ అన్ని దర్యాప్తు సంస్థలకు పంపింది. కొద్ది రోజుల క్రితం ఓ గుర్తు తెలియని వ్యక్తి సర్ఫరాజ్ మిమాన్ గురించి ఎన్‌ఐఎకు మెయిల్ చేసి అప్రమత్తం చేశాడు. దీంతో సర్ఫరాజ్‌ను అరెస్టు చేసేందుకు పోలీసు ప్రత్యేక బృందాలు రంగంలోకి అతని కోసం గాలిస్తున్నాయి. రెండు రోజుల క్రితమే ఫిబ్రవరి 25న ఢిల్లీ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. వీరు ఆయుధాల శిక్షణ తీసుకునేందుకు పాకిస్థాన్‌కు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా గుర్తించి చాకచక్యంగా అరెస్టు చేశారు. ఇద్దరిలో ఒకరు థానే వెస్ట్‌కుచెందిన ముబారక్ ఖాక్ కాగా, మరొకరు తమిళనాడుకు చెందిన అబ్దుల్లా అని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

# పండిట్‌ను హత్యచేసిన మిలిటెంట్ హతం

## మరో ఉగ్రవాదినిసైతం మట్టుబెట్టిన పోలీసులు

**శ్రీనగర్, ఫిబ్రవరి 28:** పుల్వామాలోని అచన్ ప్రాంతంలో సంజయ్‌శర్మ అనే కాశ్మీరీ పండిట్‌ను హత్యచేసిన మిలిటెంట్‌ను జమ్ముకాశ్మీర్ పోలీసులు హతమార్చారు. ఆతనితోపాటు మరో మిలిటెంట్‌కూడా హతమయ్యాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక ఆర్మీజవాను చనిపోగా మరో జవానుకు తీవ్రస్థాయి గాయాలయ్యాయి. అర్ధరాత్రి జరిగిన ఆపరేషన్‌లో పండిట్‌ను కాల్చివేసిన ఉగ్రవాదితో పాటు మరొకడిని కూడామట్టుపెట్టారు. సంఘటన ప్రాంతం నుంచి కీలక ఆధారాలు ఆయుధాలు, ఆయుధ సామగ్రిని రికవరీచేసినట్లు తెలిపారు. మరింతగా ముమ్మర గాలింపుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అర్ధరాత్రిచనిపోయిన మిలిటెంట్‌ను అక్విబ్ ముస్తాఖ్ భట్ అని తేల్చారు. పుల్వామా ప్రాంతానికి చెందిన ఏ కేటగిరీ మిలిటెంట్ అని పోలీసులు వెల్లడించారు. తొలినాళ్లలో హిజ్‌బుల్‌ముజాహిదీన్ ఉగ్రవాదసంస్థకుపనిచేసిన భట్ ఆ తర్వాత ప్రతిఘటన వేదిక రెసిస్టెంట్‌ఫ్రంట్‌కు పనిచేస్తున్నాడు. బ్యాంకు సెక్యూరిటీ గార్డు సంజయ్ శర్మను హత్యచేసిన మిలిటెంట్‌ను హతమార్చినట్లు అదనపు డైరెక్టర్‌జనరల్ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ మిలిటెంట్‌ను పుల్వామాలోని అవంతిపోరా ప్రాంతం లోని పడగాంవ్‌పోరా వద్ద ట్రాప్‌చేసారు. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సందర్భంగానే ఒక సైనికుడు చనిపోయాడన్నారు.

# అమెరికా 2024 అధ్యక్ష ఎన్నికల బరిలో జోబైడెన్: జిల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికా అధ్యక్షుడి జో బైడెన్ మరోసారి 2024 ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నారని అమెరికన్లు తెలుసుకోవాలని ఆయన సతీమణి, ప్రథమ పౌరురాలు జిల్ బైడెన్ వెల్లడించారు. తాను కూడా దానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. నమీబియా, కెన్యా పర్యటనలు ముగించుకొన్న తర్వాత ఆమె ఓ సంస్థతో మాట్లాడుతూ వయోభారం కారణాలతో 2024 ఎన్నికల బరి నుంచి బైడెన్ వైదొలగుతారనే ప్రచారాన్ని జిల్ కొట్టి పారేశారు. బైడెన్ త్వరలోనే తన ప్రచార కార్యక్రమాల వివరాలు వెల్లడిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. తాను కూడా దానికి మద్దతుగా నిలుస్తానని వెల్లడించారు. వాస్తవానికి ఆమె తన పర్యటన సమయంలో అసోసియేటెడ్ ప్రెస్ వద్ద ఈ అంశంపై మరింత గట్టిగా మాట్లాడారు. బైడెన్ పోటీ అంశంపై ప్రశ్నించగా, అధ్యక్షుడు ఇప్పటికే చాలా సార్లు ఈ అంశాన్ని వెల్లడించారు. ఇక నమ్మడం అనేది మీ ఇష్టం అని పేర్కొన్నారు. వాస్తవానికి డెమొక్రాటిక్ పార్టీ సభ్యుల మధ్యలోనే జో బైడెన్ 2024లో మళ్లీ బరిలో నిలవడంపై చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికే అత్యంత వృద్ధ అధ్యక్షుడిగా నిలిచిన ఆయనకు ఓటర్లు మరోసారి అవకాశం ఇస్తారా అన్నదానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. జో బైడెన్ స్వయంగా చాలా సార్లు తిరిగి ఎన్నికల బరిలో నిలవాలన్న కోరికను వ్యక్తం చేశారు. తన వయసుపై వచ్చిన ప్రశ్నలను ఆయన తోసిపుచ్చారు. కాకపోతే జో బైడెన్ తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. 2023 ఆరంభంలో తన అభ్యర్థిత్వంపై నిర్ణయం ప్రకటిస్తానని గత నవంబర్‌లో వెల్లడించారు. ఇప్పటి వరకు ఆయన్ను పెద్దగా సవాల్‌చేసే వ్యక్తి డెమొక్రాట్లలో ఎవరూ తెరపైకి రాలేదు. దీంతో తాపీగా అభ్యర్థిత్వం ప్రకటిద్దామన్న ఆలోచనలో ఆయన ఉన్నారు. ఈ యేడాది మొదట్లో రహస్య పత్రాల వివాదంలో ఆయన చిక్కుకున్నారు. ఆ తర్వాత విదేశీ వ్యవహారాలతో బిజీగా గడిపారు. మార్చి లేదా ఏప్రిల్‌లో ఆయన ప్రకటన వెలువడవచ్చని భావిస్తున్నారు. జో బైడెన్ బరిలోకి నిలిచే విషయంలో నిర్ణయాన్ని ప్రభావితం చేసే వ్యక్తుల్లో జిల్ కూడా ఒకరు. ఇప్పటి వరకు బైడెన్ తన ప్రచార మేనేజర్లను కానీ, ప్రచార ప్రధాన కార్యాలయాన్ని కానీ ఏర్పాటు చేయలేదు. ఎన్నికల్లో బైడెన్ వయసు అంశం ప్రధానం కానుంది. రెండోసారి పదవీకాలం పూర్తి చేసేనాటికి 86యేళ్లకు చేరుకోనున్నారు.






# రెండున్నరేళ్ల తర్వాత మాస్క్ రూల్స్‌ను ఎత్తేసిన హాంకాంగ్

హాంకాంగ్, ఫిబ్రవరి 28: కరోనా కేసులు గుర్తించిన కొత్తలో తీసుకొచ్చిన రూల్‌ను హాంకాంగ్ ప్రభుత్వం మంగళవారం దాకా అమలు చేస్తూనే ఉంది. వైరస్ ప్రభావం తగ్గినా, కేసులు పెద్దగా నమోదు కాకున్నా ఆ రూల్‌ను మాత్రం ఎత్తేయలేదు. అలాంటిది టూరిస్టుల రాకపై ప్రభావం చూపుతోందనే ఉద్దేశంతో తాజాగా ఆ రూల్‌కు స్వస్తి చెప్పింది. కరోనా మాస్క్ కంపల్సరీ రూల్. దేశంలో వైరస్ కేసులు గుర్తించిన కొత్తలో 2020 జులై 29న హాంకాంగ్ ప్రభుత్వం మాస్క్ పెట్టుకోవడం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీచేసింది. ఇంటా బయటా మాస్క్ పెట్టుకోవాల్సిందేనని, మాస్క్ లేకుండా కనిపిస్తే ఫైన్ విధించడంతో పాటు జైలుకు కూడా వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది. రూల్ ఉల్లంఘించిన వారిని పోలీసులు పట్టుకుని జరిమానా కింద 10వేలు హాంకాంగ్ డాలర్ల (రూ.1.05 లక్షలు)ను వసూలు చేశారు. దేశవ్యాప్తంగా రోజూ దాదాపు 5వేల మందికి ఫైన్ విధించినట్లు పోలీసులు తెలిపారు. 2020లో అమల్లోకి వచ్చిన ఈ రూల్ మంగళవారం ఫిబ్రవరి 28 వరకూ అంటే మొత్తం 945 రోజుల పాటు ప్రభుత్వం అమలు చేసింది. ప్రపంచంలోనే ఎక్కువ రోజుల పాటు మాస్క్ మాండేటరీ రూల్‌ను అమలు చేసిన దేశంగా నిలిచింది. కాగా బుధవారం నుంచి ఈ రూల్‌ను ఎత్తేస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. వైరస్ తీవ్రత దాదాపు పూర్తిగా తగ్గిపోవడంతో పాటు టూరిస్టులను ఆకర్షించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బుధవారం నుంచి మాస్క్ పెట్టుకోవడం తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. దీంతో హాంకాంగ్ పౌరులతో పాటు ఆ దేశానికి వెళ్లే టూరిస్టులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

# 67.98 కోట్లకుపెరిగిన ప్రపంచదేశాల వైరస్‌కేసులు

## 67.99 లక్షలకు చేరుకున్న కరోనా మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 28:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు వెలుగులోకి వస్తుండటంతో ప్రజల్లో మరింత భయాలు పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 67.98 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.99 లక్షలమంది చనిపోయారు. మరో 40,509 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 24.62 కోట్లకుపైగా ఉంటే వారిలో 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.73 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.45 కోట్లమందికికరోనాసోకి 16.11 లక్షలమంది చనిపోయారు. మరో 7752 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 11.97కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.43 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.36 లక్షలమందిచనిపోయారు. మరో 15,501 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణాసియా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు. మరో 10,186 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,579 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,220 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లవరకూ కరోనా బాధితులుంటే వారిలో 26,116 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,612 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతూ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

# టీచర్‌పై స్టూడెంట్ దాడి

**ఫ్లోరిడా, ఫిబ్రవరి 28:** విడియోగేమ్ ఆడుతుంటే డిస్టర్బ్ చేసిందని, తన విడియో గేమ్ లాక్కుందని ఓ స్టూడెంట్ తన టీచర్‌పైనే దాడి చేశారు. క్లాసులో నుంచి బయటికి వెళుతున్న టీచర్‌వైపు పరుగెత్తుకెళ్లి ఆమెను నెట్టిపడేశాడు. ఆపై పిడిగుద్దులు కురిపించాడు. మిగతా స్టాఫ్ ఆపేందుకు ప్రయత్నించినా వినకుండా కాలితో తన్నాడు. అమెరికా లోని ఫ్లోరిడాలో జరిగిందీ దారుణం. ఫ్లోరిడాలోని మటాంజస్ హైస్కూల్‌లో జరిగిన ఈ ఘటన మొత్తం సిసిటివి కెమెరాలో రికార్డ యింది. విడియోలో బాధిత టీచర్ నడుచుకుంటూ వెళుతుండగా, వెనక వైపు నుంచి పరుగెత్తుకొచ్చిన ఓ స్టూడెంట్ బలంగా నెట్టాడు. దీంతో ఈ టీచర్ ఎగిరి కిందపడింది. తలకు గాయం కావడంతో స్పృహ కోల్పోయింది. అయినా ఆమెపై పిడిగుద్దులు కురిపించాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 168

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,86,371

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 168కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,371కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,343 మంది కోలుకోగా 2257మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,771కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,595కి చేరగా,79,88,994 మంది వరకు కోలుకున్నారు.

# రద్దీజంక్షన్‌లో కత్తులతో దాడిచేసి యువకుడి హత్య

**బెంగళూరు, ఫిబ్రవరి 28:** రాష్ట్రంలోని బీదర్‌జిల్లా త్రిపుర్‌నాథ్‌గ్రామంలో అత్యంత రద్దీగా ఉన్న రోడ్డుపై పట్టపగలు నలుగురు వ్యక్తులు 26 ఏళ్ల యువకుడిని కత్తులతో పొడిచి హత్యచేసారు. ఈ సంఘటనతో ఆప్రాంతం మొత్తం తీవ్ర భయాందోళనలకు లోనయింది. ఐదుగురు వ్యక్తులు కత్తులు, ఇతర పదునైన ఆయుధాలతో ఆనంద్‌పూలే అనే యువకుడిని బిజీగా ఉన్న జంక్షన్‌లోనే లాగి కిందపడేసి పొడిచి హత్యచేసారు. పాతకక్షల ప్రతీకారంగానే ఈ హత్యచేసినట్లు పోలీసులు చెపుతున్నారు. గతంలో ఇద్దరిమధ్య కుట్రలు, వివాదాలు ఉన్నాయని, వీటికి ప్రతీకారంతోనే ఈ హత్యజరిగినట్లుగా భావిస్తున్నారు. హంతకులు సంఘటన జరిగిన వెనువెంటనే అక్కడినుంచి పరారయ్యారని, ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి వారికోసం గాలిస్తున్నట్లు ఎస్‌పి వివరించారు. తీవ్ర గాయాలతో రక్తమోడుతున్న పూలేను ఉమర్గా ఆసుపత్రికి తరలించారని, మార్గమధ్యంలోనే చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. పూలే స్నేహితుడికి కూడా ఈ దాడిలో గాయాలయ్యాయని, బీదర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నట్లు వివరించారు. పూలే స్నేహితుడు ఇచ్చిన సమాచారం మేరకు నిందితుడిని గుర్తించామని, ఆతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు వేటాడుతున్నట్లు సీనియర్ ఎస్‌పి వెల్లడించారు.

# ఫిలిప్పీన్స్‌లో ఉల్లిసంక్షోభం - కిలో రూ.1200 పలుకుతున్న ధరలు

**మనీలా, ఫిబ్రవరి 28:** ఫిలిప్పీన్స్‌లో ఉల్లి సంక్షోభం నెలకొంది. భారత కరెన్సీలో కిలో ఉల్లి 1200 రూపాయలవరకూ పలుకుతోంది. చికెన్, మటన్, పోర్క్ వంటి మాంస ఉత్పత్తులకంటే ఉల్లిదరల ఘాటు ఎక్కువగా ఉంది. రెస్టారెంట్లు, రెసిపీలనుంచి ఉల్లి మాయమైంది. సాధారణప్రజలు ఉల్లిని సుమారుగా పక్కన పెట్టేసారు. పిలిప్పీన్స్‌లో ద్రవ్యోల్బణం 14 ఏళ్ల గరిష్టానికి చేరడంతో ఉల్లిధరలు కూడా సామాన్యులకు చుక్కలుచూపిస్తున్నాయి. క్యాండీరోసా అనే మహిళ మాట్లాడుతూ మార్కెట్‌కు వెళితే అక్కడ చిన్న ఉల్లిపాయలు కనిపించాయి. ఒక్కొటి రూ.120కి అమ్ముతామనిచెప్పారు. అంతధరపెట్టికొనలేక మానుకున్నట్లు తెలిపింది. ఇపుడున్న డిమాండ్‌ను సొమ్ముచేసుకునేందుకు ఉల్లి రైతులు తమ వంతుప్రయత్నాలుచేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉల్లిపంట ఎదగక ముందే వాటిని తవ్వి అమ్మకానికి తీసుకొస్తున్నారు. మరోవైపు ఫిలిప్పీన్స్ ప్రభుత్వం కూడా చర్యలకు ఉపక్రమించింది. డిమాండ్‌కు సరిపడే సరఫరా ఉండేలా విదేశాలనుంచి 21 వేల టన్నుల ఉల్లి దిగుమతికి పచ్చజెండా ఊపింది. పెద్ద ఎత్తున ఉల్లిని నిల్వచేస్తున్న వ్యాపారుల గోదాములపై ఆకస్మిక దాడులుచేస్తున్నారు. ఇటీవల మధ్య ఆసియా దేశాలనుంచి మనీలాకు వచ్చిన ఓ విమానంలో ఉల్లిపాయల బస్తాలను ఎయిర్‌పోర్టు అధికారులు స్వాధీనంచేసుకున్నారు. అక్రమంగా వీటిని దేశానికి తెచ్చినట్లు గుర్తించారు. ఒక్కో ఫిలిప్పీన్స్ పౌరుడు ఏడాదికి సగటున 2.34 కిలోల ఉల్లి వినియోగిస్తారు. ప్రస్తుతం దేశంలో ఉల్లిదిగుబడి తగ్గిపోవడంతో ఉల్లికి కటకట ఏర్పడింది. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు వ్యవసాయ మంత్రి ఫెర్డినాండ్ మార్కోస్ ఉపాధిలో నాలుగింట ఒక వంతు వాటాను కలిగి ఉన్నప్పటికీ స్థూల దేశీయోత్పత్తిలో కేవలం పదిశాతంమాత్రమే ఉందన్నారు.



# ర్యాగింగ్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## బాధ్యులైన వారిపై కఠినచర్యలు అవసరం

## సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో తీర్మానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థలు, వృత్తి విద్యా కోర్సుల్లో ర్యాగింగ్ నియంత్రణకు కఠినమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) డిమాండ్ చేసింది. ఉన్నత విద్య, మరియు వృత్తిపరమైన సంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై పుదుచ్చేరిలో జరిగిన సీపీఐ జాతీయ సమితి సమావేశాల్లో తీర్మానం చేసినట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ తెలిపారు. రెండు రోజుల క్రితం తెలంగాణలోని కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థిని డాక్టర్ ప్రీతి ర్యాగింగ్ కారణంగానే మరణించిందని గుర్తు చేశారు. ర్యాగింగ్ అనేది కుల, ప్రాంతీయ, ఇతర రకాల వివక్షల ద్వారా కూడా జూనియర్ విద్యార్థులను వేధించే పెనుముప్పుగా మారిందన్నారు. గతంలో ముంబైలోని ఐఐటీలో చదువుతున్న దర్శన్ సోలంకి అనే 18 ఏళ్ల విద్యార్థి ర్యాగింగ్ టార్చర్ కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని.. ఇలాంటి ర్యాగింగ్ కేసులు కొన్ని ఇతర ఉన్నత విద్యా మరియు వృత్తిపరమైన సంస్థల నుంచి కూడా నిషేధించబడ్డాయని నారాయణ గుర్తు చేశారు. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు సరైన చర్యలు తీసుకోకపోవడంతోనే ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని.. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ర్యాగింగ్ జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. ర్యాగింగ్ దోషులను శిక్షించాలని తీర్మానంలో డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రీతి, దర్శన్ సోలంకి ఆత్మహత్యలకు ప్రేరేపించిన వారికి ర్యాగింగ్ నిరోధక శిక్షలు విధించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ర్యాగింగ్ నియంత్రణకు అన్ని విద్యా సంస్థల్లో కౌన్సిలింగ్ విధానాన్ని అమలు చేయాలని సీపీఐ చేసిన తీర్మానంలో పేర్కొంది.

**బైరి నరేష్‌పై దాడి బాధ్యులను కఠినంగా శిక్షించాలి: తమ్మినేని వీరభద్రం**

భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. బైరి నరేష్‌పై బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగదళ్, హిందూ వాహిని కార్యకర్తలు మూకుమ్మడిగా పోలీస్ వాహనంలోకి చొరబడి విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని సీపీఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దాడికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసి.. నరేష్‌కు రక్షణ కల్పించాలని తమ్మినేని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సిద్ధాంతాలు, నమ్మకాలను చట్టానికి లోబడి ప్రచారం చేసుకునే హక్కు పౌరులకు రాజ్యాంగం కల్పించిందని.. హన్మకొండలోని ఆదర్శ లా కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న బైరి నరేష్ అంబేద్కర్ భవన్‌లో విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీలో పాల్గొనేందుకు వెళ్లగా బీజేపీ దాని అనుబంధ సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరడంతో విషయాన్ని పోలీసులకు చేరవేసి రక్షణ కావాలని నరేష్ కోరారని గుర్తు చేశారు. పోలీస్ సిబ్బంది రక్షణతో పోలీస్ వాహనంలో ఉండగానే.. వాహనాన్ని అడ్డగించి విచక్షణ రహితంగా దాడి చేయడంతో నరేష్‌కు గాయాలయ్యాయని తమ్మినేని తెలిపారు. పోలీసులు అడ్డుకోకపోతే నరేష్ ప్రాణాలకు ముప్పు కలిగేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా మతోన్మాద దాడులు, అరాచకాలు పెరిగిపోతున్నాయని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే విధంగా భౌతిక దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో బైరి నరేష్ చేసిన వ్యాఖ్యల పట్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే దానికి క్షమాపణ కోరినప్పటికీ ..ఈ రకంగా వెంటాడి, వేటాడి దాడికి పూనుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బైరి నరేష్‌పై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.



ఎల్లారెడ్డిపేటలో విద్యార్థులతో మంత్రి కెటిఆర్

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## 1000 మంది విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

## నేడు మరో 2 వేలు అందజేత: మంత్రి కెటిఆర్

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకే మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టారని రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై దాదాపు 2 వేల మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సిరిసిల్లలో 1000 మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశామని ఇప్పుడు మరో 2 వేల ట్యాబ్‌లను అందజేస్తున్నట్లు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో 3 వేల ట్యాబ్‌లను ఉచితంగా అందజేస్తామన్నారు. విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుంటూ పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచి జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. రూ.7 కోట్లతో ఎల్లారెడ్డిపేట హైస్కూల్ స్వర్గం సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని గంభీరావుపేట కేజీ టు పీజీ క్యాంపస్ మాదిరిగా అభివృద్ధి చేస్తామన్నారు. ఎల్లారెడ్డిపేట వేణుగోపాలస్వామి ఆలయానికి 2 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 26 వేల పాఠశాలలను మన ఊరు మన బడి కార్యక్రమంలో మౌళిక సదుపాయాలతో సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం పేద ప్రజలు, విద్యార్థుల మోముల్లో ఆనందం చూసేందుకు చేపట్టామన్నారు.

86 వేల రూపాయల విలువైన ఆకాష్ బై జూస్ సాఫ్ట్‌వేర్ ట్యాబ్‌లను విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మనందరికి గర్వకారణమన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ప్రజాప్రతినిధులు, అధికారులు, క్షేత్ర పారిశుధ్య సిబ్బందికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, డిఐజి రమేష్ నాయకుడు, ఎస్పీ అఃల్ మహజన్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా విద్యాధికారి ఎ.రమేష్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మా మొదటి ప్రాధాన్యత వ్యవసాయమే

## మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత వ్యవసాయమని ఆ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తికి వ్యవసాయం ద్వారా 18.2 శాతం ఆదాయం సమకూరుస్తుండటం గర్వకారణమని చెప్పారు. కేరళలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో మంగళవారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయ అనుకూల విధానాలే ఈ విజయానికి కారణమన్నారు. ఆహారానికి ప్రత్యమ్నాయం లేదని, అందువల్లే అనుకూల విధానాలతో వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఇందువల్లే దేశంలోనే తెలంగాణ వ్యవసాయం అగ్రభాగాన ఉందని తెలిపారు.

గత తొమ్మిదేళ్లలో రైతాంగాన్ని పెద్ద ఎత్తున వ్యవసాయం వైపు దృష్టి మళ్లించడంతో వాటి ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయని వెల్లడించారు. యువత కూడా సాగును ఉపాధి రంగంగా ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయంలో విలువ ఆధారిత ఉత్పత్తులను పెంచేందుకు స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

## ప్రగతిభవన్ ముట్టడికి మహిళా కాంగ్రెస్ నేతలు యత్నం

# అరెస్టులు.. పోలీసుస్టేషన్‌కు తరలింపు

## పెరిగిపోతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు:

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు

**హైదరాబాద్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు పెరిగిపోతున్నాయని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతిభవన్‌కు ముట్టించేందుకు నేతలు ప్రయత్నించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆధ్వర్యంలోని బృందం ప్రగతిభవన్ ముట్టిండిచేందుకు ప్రయత్నించే క్రమంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ సమయంలో పోలీసులకు, మహిళా కాంగ్రెస్ నేతలకు మధ్య కొంత సమయం వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులకు, మహిళానేతల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో 30 మంది మహిళా కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసి గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగాయన్నారు. దాడులు, హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రీతి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి కెటిఆర్‌కు మహిళా రక్షణపై ఏ మాత్రం సోయి లేదన్నారు. ర్యాగింగ్ వల్ల అమాయక గిరిజన యువతి చనిపోతే, ఆమెకు రక్షణ కల్పించాలని తాము ఓ పక్క మాట్లడుతుంటే అదొక చిన్న విషయం అని దాన్ని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మంత్రి చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు.

# ఆగస్టు 29, 30 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష

## రాష్ట్రవ్యాప్తంగా 5.51 లక్షల మంది దరఖాస్తు

హైదరాబాద్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం ఆగస్టు 29, 30 తేదిల్లో పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను అభ్యర్థులు పరీక్షకు వారం రోజుల ముందు నుంచే డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా నగ్రూప్-2కి 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టులకు గత ఏడాది డిసెంబర్ 22న నోటిఫికేషన్ నంబర్ 28/2022ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసిన విషయం తెలిసిందే. నోటిఫికేషన్ అనంతరం ఈ ఏడాది జనవరి 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. దరఖాస్తులను ఫిబ్రవరి 16 వరకు స్వీకరించారు. దరఖాస్తు గడువు ముగిసే సరికి రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-2కి సంబంధించిన సిలబస్‌ను టీఎస్‌పీఎస్‌సీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు చిక్కిన హాష్ ఆయిల్ స్మగ్లర్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** నగర శివార్లలోని మియాపూర్‌లో హాష్ ఆయిల్, గంజాయి చాక్లెట్లను అమ్ముతున్న ముగ్గురు స్మగ్లర్లను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 660 గ్రాముల హాష్ ఆయిల్‌తో పాటు గంజాయి చాక్లెట్లను రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడించారు. మియాపూర్‌లోని హాఫీజ్‌పేట్‌లో వుంటున్న దాదురా ం చౌదరి అనే వ్యక్తి కొంతకాలంగా తన భార్య శాంతి దేవితో కలిసి కిరాణా దుకాణం నిర్వహిస్తూ సైడ్ బిజినెస్‌గా గంజాయి నూనె (హాష్) ఆయిల్, గంజాయి చాక్లెట్లను అమ్ముతున్నారు. వీరికి ఈ హాష్ ఆయిల్, గంజాయి చాక్లెట్లను రాజస్తాన్‌కు చెంది ఇదే ప్రాంతంలో వుంటున్న మహేందర్ కుమావత్ తక్కువ ధరకు అమ్ముతున్నా డు. ఒక్కో హాష్ ఆయిల్ బాల్, గంజాయి చాకెట్లను (ఇందులో ఐదు గ్రాముల హాష్ ఆయిల్ వుంటుంది)ను వంద రూపాయలకు విక్రయిస్తున్నారు. దీనిని కుమావత్ రాజస్తాన్ నుంచి ఇక్కడకు తెచ్చి 50 రూపాయలకు దాదురాం దంపతులకు ఇస్తుండగా వారు వంద రూపాయలకు అమ్ముతున్నారు. కాగా దీనిపై సమాచారం అందు కున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం సోమవారం రాత్రి దాడిచేసి ముగ్గురిని పట్టుకుంది. ఈ సందర్భంగా వీరి వద్ద 660 గ్రాముల హాష్ ఆయిల్ బాల్స్, గంజాయి చాకెట్లు జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మియాపూర్ పోలీసులకు అప్పగించారు.



నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడిన డ్రగ్స్ స్మగ్లర్లు.

## భారత్ దర్శన్ ఐటిపి ట్రైనీ ఐఎఎస్ అధికారులకు

# మున్సిపల్ అంశాలపై అవగాహన

## జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్

**హైదరాబాద్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఇటీవల ఐఎఎస్ అఫీసర్లుగా ఎంపికై ముస్సోరి ఐఎఎస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న అధికారులు జిహెచ్‌ఎంసిలో అమలవుతున్న పథకాల గురించి తెలుసుకునేందుకు హైదరాబాద్‌కు వచ్చారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్‌ను ప్రధాన కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసిలో అమలవుతున్న వివిధ పథకాలు సానిటేషన్, బడ్జెట్, ఈ-ఆఫీస్, యుసిడి, అర్బన్ బయోడైవర్సిటీ, ఎలక్ట్రిసిటీ, అర్బన్ హౌజింగ్, ఇంజనీరింగ్, మెంటనెన్స్, ఎస్ఆర్‌డిపి, ఎస్ఎన్‌డిపి, సిఆర్‌ఎంపి పథకాల గురించి కమిషనర్ లోకేష్‌కుమార్‌తో పాటు అన్ని విభాగాల హెచ్‌ఓడిలు నూతనంగా ఎంపికైన ఐఎఎస్‌లకు వివరించారు. జిహెచ్‌ఎంసి కార్పొరేషన్‌గా ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు అమలు చేస్తున్న చేస్తున్న మున్సిపల్ అంశాలపై భారత్ దర్శన్ ఐటిపి ట్రైనీ ఐఎఎస్ అధికారులకు లోకేష్‌కుమార్ వివరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి వ్యాప్తంగా సానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా 100శాతం చెత్త సేకరణ నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛ్ ఆటోలను వినియోగిస్తున్నామన్నారు. కరోనా సమయంలో ప్రతి ఇంటికి ఫీవర్ సర్వే నిర్వహించామని, ఇప్పుడు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. డ్రోన్‌ల ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్, డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. మూసి రివర్ ప్రాంతాలలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం రెవెన్యూ విభాగం అదనపు కమిషనర్ జయరాజ్ కెనడీ మాట్లాడుతూ ఆస్తిపన్ను కొత్త సెల్ఫ్ అసెస్‌మెంట్ ద్వారా మానవ ప్రమేయం లేకుండా నేరుగా పన్ను చెల్లించేందుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

బయోమెట్రిక్ విధానం ద్వారా సానిటేషన్ వర్కర్ల అటెండెన్స్, ఉద్యోగుల అటెండెన్స్‌లను ఆన్‌లైన్ చేసినట్లు, జనన,మరణ ధృవీకరణ పత్రాలు ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నామన్నారు. యుసిడి విభాగంలో బ్యాంకు లింకేజీ, సిఎం స్వానిధి, స్ట్రీట్ వెండర్ పాలసీతో పాటు పలు అంశాలను వారికి వివరించారు. ట్రైనీ ఐఎఎస్ అధికారులు వినయ్‌సింగ్, ఉప్కర్ సింగ్, రాజేందర్ కుమార్, పరంజిత్ సింగ్, శుభ్ కరణ్‌సింగ్, అనిల్ గణపతిరావు, రామోద్, అరుణ్‌కుమార్‌పురోహిత్, డిడి కపాడియా, హర్జిలాల్ అటల్, నీలేష్ రమేష్ గట్నే, పటేల్ అశోక్‌కుమార్, కల్పన అగర్వా్, స్వామి దిలీప్ వీరపక్షప్ప, బానుదాస్ హరిభుపల్వే, పుష్ప సత్యని, అంతర్‌సింగ్‌నెహ్రూ, పర్మిందర్‌పాల్ సింగ్, జయిందర్ సింగ్,చిల్లర్, వివేక్ భారత్, డా.బ్రహ్మజిత్ సింగ్ ఉలక్, కరణ్‌సింగ్, అనిల్ అన్నా సాహెబ్ పాటిల్, డా.రశ్మీశర్మ, సుభకర్ బాపురావు, లీనా మోరేశ్వర్ బన్సద్, శైలేర్ఖుకుమార్, కనుబాయ్ ప్రజాప్రతి, ధాని సంజయ్, దేవర్జ భాయ్, ఖాజన్‌సింగ్, మనీషా అరరోరా, ఇక్బాల్ ఖాన్‌తో పాటు నగరానికి చెందిన అధికారులు ఈఎస్‌సి జియాఉద్దీన్, సిసిపి దేవందర్‌రెడ్డి, అదనపు కమిషనర్లు విజయలక్ష్మి, జయరాజ్‌కెనడీతో పాటు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాస్టర్‌ప్లాన్ పూర్తిస్థాయిలో ఉపసంహరించాలి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** మాస్టర్ ప్లాన్ పూర్తిస్థాయిలో ఉప సంహరించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాస్టర్ ప్లాన్ ముసాయిదా ఫిబ్రవరి 28తో గడువు ముగియడంతో మంగళవారం మాస్టర్‌ప్లాన్ ప్రభావిత గ్రామాల ప్రజలు,కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి కమీషనర్‌కు వినతిపత్రం అందించారు.అనంతరం స్థానిక ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మాస్టర్ ప్లాన్ అమలుతో ప్రభావితమయ్యే గ్రామాల గ్రామసభల తీర్మానం పొంది,ప్రజల ఆలోచనలు ,సూచనలకు అనుగుణంగా అమలు చేయడం మాస్టర్ ప్లాన్ మౌలిక సిద్ధాంతమని,మాస్టర్ ప్లాన్ మౌలిక సిద్ధాంతానికి భిన్నంగా గ్రామాలలో కనీసం గ్రామసభ కూడా నిర్వహించలేదన్నారు. ధరూర్, నర్సింగాపూర్, తిమ్మాపూర్, తిప్పన్నపేట, హస్నాబాద్, లింగంపేట్, అంబారిపేట్,మోతె,కండ్లపెల్లి,తదితర గ్రామాలను మాస్టర్‌ప్లాన్‌లను చేర్చడంతో ప్రజలు ఆందోళన బాట పట్టారు.కోట్లాది రూపాయల విలువైన తమ భూములను రిక్రియేషన్,పబ్లిక్ సెమీ పబ్లిక్,ఇండస్ట్రీయల్ జోన్లలో ఏర్పాటు చేయడంతో హక్కులు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.కోట్లాది విలువైన భూములను నిర్వీర్యం చేయడమేనని ధ్వజమెత్తారు. గూగుల్ మ్యాప్‌లో చూసిన ప్రభుత్వ భూములు కనబడతాయని, ఏ ప్రాతిపదికన మాస్టర్ ప్లాన్ ప్రభుత్వ భూములను మరిచారో సమాదానం చెప్పాలన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండేలా రెసిడెన్సియల్ అనుమతి పొందినప్పటికి ఆసుపత్రులు ఏర్పాటు చేశారని,ప్రజలకు దూరంగా నల్లగుట్ట ప్రాంతంలో సెమీ పబ్లిక్ జోన్ ఏర్పాటు చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఇండస్ట్రీయల్ జోన్ నివాసిత ప్రాంతాలకు దూరంగా ఉండాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ పేర్కొంటున్నా,ఇళ్ల మధ్య తిప్పనపేట గ్రామాన్ని ఇండస్ట్రీయల్ జోన్‌లో చేర్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తక్షణమే రద్దు చేస్తున్నట్లు నోటిఫికేషన్ ఇవ్వాలి: జీవన్‌రెడ్డి**

# ఎసిబి అధికారుల టెలిఫోన్ నంబర్ల మార్పు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్ర అవినీతి నిరోధక శాఖలో జాయింట్ డైరక్టర్ల నుంచి అంతకు దిగువ స్థాయి అధికారుల సెల్‌ఫోన్ నంబర్లు మారాయి. బుధవారం అంటే మార్చి ఒకటవ తేదీ నుంచి కొత్త నంబర్లు అందుబాటులో వుంటాయని ఎసిబి డైరక్టర్ జనరల్ రవిగుప్తా మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపా రు.

| అధికారి పేరు | కొత్త సెల్ నంబర్ |
|---|---|
| జాయింట్ డైరక్టర్ (సిఐయు) | 9154388890 |
| జాయింట్ డైరక్టర్ (హెచ్‌సిజడ్) | 9154388900 |
| డిప్యూటీ డైరక్టర్ (హెచ్ఆర్‌జడ్) | 9154388898 |
| డిప్యూటీ డైరక్టర్ వెస్ట్ జోన్ | 9154388835 |
| [illegible] | 9154389001 |
| డిఎస్‌పి సిఐయు | 9154388910 |
| డిఎస్‌పి సిఆర్ 1 | 9154388929 |
| డిఎస్‌పి సిఆర్ 2 | 9154388939 |
| డిఎస్‌పి రంగారెడ్డి | 9154388971 |
| డిఎస్‌పి మహబూబ్‌నగర్ | 9154388974 |
| డిఎస్‌పి నల్లగొండ | 9154388918 |
| డిఎస్‌పి నిజామాబాద్ | 9154388950 |
| డిఎస్‌పి మెదక్ | 9154388947 |
| డిఎస్‌పి వరంగల్ | 9154388912 |
| డిఎస్‌పి ఖమ్మం | 9154388961 |
| డిఎస్‌పి కరీంనగర్ | 9154388954 |
| డిఎస్‌పి ఆదిలాబాద్ | 9154388963 |
| ఎసిపి కార్యాలయ రిసెప్షన్ | 9154388989, 040..23251555 |
| టోల్ ఫ్రీ నంబర్ | 1064 |
| వాట్సాప్ కంప్లయింట్ నంబర్ | 9440446106 |



కీసర ట్రాన్స్‌కో ఎఇ అనిల్‌కుమార్ ఇళ్లలో సోదాలు చేస్తున్న ఎసిబి అధికారులు

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ట్రాన్స్‌కో ఎఇ

**కీసర, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** లంచం తీసుకుంటూ ఏసీబీకి ట్రాన్స్ కో ఏఈ పట్టుబడిన సంఘటన మంగళవారం కీసరలో చోటు చేసుకుంది.అవినీతి నిరోధక శాఖ ఏసీబీ డిఎస్‌పి సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం నాగారం మున్సిపాలిటీలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న బాల్‌నర్సింహ్మ మండలంలోని చీర్యాల గ్రామంలో 60 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ సబ్ స్టేషన్ మెటల్ కాంట్రాక్టుగా తీసుకున్న బాల్‌నర్సింహ్మ బిల్లు పెండింగ్‌లో ఉండటంతో ఆ బిల్లు మంజూరు చేయాలని కాంట్రాక్టు పలుమార్లు ట్రాన్స్‌కో ఏఈ అనిల్‌కుమార్‌ని కోరాడు.తనకు లంచం ఇస్తేనే బిల్లు ఇస్తానని వేధింపులకు గురి చేయడంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో కీసర మండలంలోని ఏఈ కార్యాలయానికి చేరుకున్నారు.బాధితుడిని ఏఈ 15 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేయగా రూపాయలు 12 వేలు లంచం తీసుకుంటున్న సమయంలో అధికారులు దాడులు నిర్వహించి ఏఈ అనిల్‌కుమార్ వద్ద రసాయనాలు పోసి ఉన్న 12 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.అక్రమ ఆస్తులపై ఏఈ అనిల్‌కుమార్ ఇండ్లలో సోదాలు చేసుకున్నారు.అక్రమ ఆస్తులపై ఏఈ అనిల్ కుమార్ అల్వాల్‌లోని నివాసంలో సోదాలు జరుగుతున్నాయని ఏసీబీ అధికారులు వెల్లడించారు.ఏఈ అనిల్‌కుమార్‌పై కేసు నమోదు రిమాండ్ తరలిస్తామని ఏసీబీ డిఎస్‌బి సూర్యనారాయణ తెలిపారు.

# నకిలీ సర్టిఫికెట్లు తయారుచేస్తున్న ముఠా అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి నకిలీ సర్టిఫికేట్ల తయారీ ముఠా పట్టుబడింది. అంతంతమాత్రం చదువులతో విదేశాల్లోని ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం ఎదురుచూసే యవతను లక్ష్యంగా చేసుకున్న కొందరు వ్యక్తులు ఈ నకిలీ విద్యార్హత సర్టిఫికేట్లను తయారు చేస్తున్నట్లు తేలింది. ఈ ము ఠాను దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏడుగురు వ్యక్తులు అరెస్టవగా 650 నకిలీ సర్టిఫికేట్లు పట్టుబడ్డాయి. దీనికి సంబంధించి న వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఢిల్లీకి చెందిన సునీల్ కపూర్ 2015 నుంచి నకిలీ సర్టిఫికేట్లను తయారు చేస్తూ దేశ వ్యాప్తంగా తనతో సంబంధం వున్న విద్యకు సంబంధించిన కన్సల్టన్సీల నిర్వాహకులకు అమ్ముతున్నాడు. ఈ కన్సల్టన్సీ నిర్వాహకులు ఆయా ప్రాంతాలలో తమతో పరిచయం వున్న కాలేజిల నిర్వాహకులు, విద్యార్థులలో అవసరం వున్న వారికి వీటిని అమ్ముతున్నారు. ఈ సర్టిఫికేట్లు ఎక్కువగా విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్లేవారికి అమ్ముతుండడం గమనార్హం. ఇదే సమయంలో విదేశాల్లో మంచి ఉద్యోగాలు చేయాలనుకునే వారికి కూడా అంటగడుతున్నారు. పదవ తరతగి నుంచి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబిఎ వరకు అన్ని రకాల నకిలీ సర్టిఫికెట్లను ఈ ముఠా అమ్ముతుండడం విశేషం. ఈ సర్టిఫికేట్ల రూపకర్త సునీల్ కపూర్ కావడం గమనార్హం. ఇంతకు ముందు హైదరాబాద్, రాచకొండ పరిధిలో ఇతను పలుమార్లు అరెస్టయి జైలుకు కూడా వెళ్లాడు. బెయిలుపై బయటకు వచ్చిన తరువాత మళ్లీ ఇదే గో ల్‌మాల్ వ్యాపారం చేయసాగాడు. ఇతని ముఠా గురించి పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసు బృందం సోమవారం నగరంలోని పలుచోట్ల ఏకకాలంలో దాడులు చేసింది. ఈ సందర్భంగా మలక్‌పేట్‌లోని బజార్‌ఘాట్‌లో ఫ్లై అబ్రాడ్ కన్సల్టన్సీ అనే సంస్థకు చెందిన మహమ్మద్ హాబీబ్ (32), ఇదే సంస్థకు చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ (ఇతను సంతోష్‌నగర్ వాసి), మహమ్మద్ జుబేర్ (34), (ఇతను ఎసి గార్డ్ వాసి), ఈ సంస్థలో రిసె ప్షనిస్టుగా పనిచేస్తున్న సల్మాన్ ఖాన్ (29) (ఇతను మల్లేపల్లి వాసి), మరో ఉద్యోగి మహమ్మద్ అబ్దుల్ సత్తార్ (ఇతను మలక్‌పేట్‌లోని కాలాడేరీ వాసి), చిలకలగూడలో ని ఎడువైస్ కన్సల్టన్సీ అనే సంస్థకు చెందిన అబ్దుల్ రవూఫ్ (28), ఈదీబజార్‌కు చెందిన ఏజెంట్ షానవాజ్ ఖాన్ (29)లు పట్టుబడ్డారు. వీరి వద్ద 650 నకిలీ వి ద్యార్హతల సర్టిఫికేట్లు, 11 సెల్‌ఫోన్లు, నాలుగు లాప్‌టాప్‌లు, 20 వేల రూపాయల నగదు పట్టుబడ్డాయి. ఇవన్నీ దేశ వ్యాప్తంగా అనేక యూనివర్శిటీలు, విద్యా సంస్థలకు చెందినవి కావడం గమనార్హం. ఇదే సమయంలో వీరు ఇచ్చి నకిలీ సర్టిఫికేట్లతో ఇప్పటి వరకు 30 మంది విదేశాలకు వెళ్లినట్లు గుర్తించారు. దీంతో పాటు మరో 40 మంది నకిలీ సర్టిఫికెట్లు తీసుకుని హైదరాబాద్‌లోనే వున్నారని తే లింది. నకిలీ సర్టిఫికేట్లతో విదేశాలకు వెళ్లిన వారిని, హైదరాబాద్‌లో వున్న వారిని విచారిస్తామ ని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ డిసిపి చక్రవర్తి తెలిపారు. నకిలీ సర్టిఫికేట్ల విషయంలో విద్యార్థులు జాగ్రత్తగా వుండాలని, ఇటువంటి వ్యక్తుల చేతిలో మోసపోవద్దని, దీనివల్ల జీవితాలు పాడవడంతో పాటు పోలీసు కేసుల్లో ఇరుక్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఇటువంటి అక్రమార్కులకు విద్యార్థు లంతా దూరంగా వుండాలని ఆయన కోరారు. కాగా ఈ కేసులో పరారీలో వున్న సునీల్ కపూర్ కోసం గాలిస్తున్నామని, అతన్ని త్వరలోనే పట్టుకుంటామని ఆయన వెల్లడించారు.



టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడిన నకిలీ సర్టిఫికెట్లు



మంగళవారం న్యూఢిల్లీలో సీనియర్ ఎడిటర్ ఎబికె ప్రసాద్‌కు రాజా రామ్‌మోహన్‌రాయ్ నేషనల్ అవార్డును ప్రదానం చేసిన దృశ్యం.


# ఎబికె ప్రసాద్‌కు రాజా రామ్‌మోహన్‌రాయ్ నేషనల్ అవార్డు ప్రదానం

### జర్నలిజంలో ప్రమాణాల్ని పెంచేందుకు స్థిరమైన యంత్రాంగం ఉండాలన్న ప్రెస్ కౌన్సిల్ చైర్‌పర్సన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** జర్నలిజంలో ప్రమాణాల్ని పెంచేందుకు స్థిరమైన యంత్రాంగం ఉండాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ జస్టిస్ రంజనాప్రకాశ్ దేశాయ్ అన్నారు. మీడియా స్వేచ్ఛగా, బాధ్యతతో సమర్థవంతంగా పని చేసేలా ప్రోత్సహించే చట్టబద్ధమైన సంస్థ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఒక్కటేనని ఆమె అన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ ఎబికె ప్రసాద్‌కు 'రాజా రామ్‌మోహన్‌రాయ్ నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ జర్నలిజం 2020'ని ప్రదానం చేస్తున్న సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎబికె మాట్లాడుతూ.. జర్నలిజంలో ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డును తీసుకుంటున్న రోజు తన జీవితంలో ఓ గొప్ప సందర్భమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి నంగ్‌శాంగ్‌లేంబా, జ్యూరీ కన్వీనర్ సికె నాయక్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతి యేటా రాజారామ్మోహన్‌రాయ్ పేరిట ఈ అవార్డును అందజేస్తుంది. తాజాగా ఎబికె ప్రసాద్‌ను ఇటీవలే ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఎబికె ప్రసాద్ పూర్తిపేరు అన్నే భవానీ కోటేశ్వరప్రసాద్. తెలుగు జర్నలిజంలో ఎబికెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన పలు దినపత్రికలకు ప్రారంభ సంపాదకుడిగా వ్యవహరించారు. వాటిలో ఉదయం, వార్త పేర్కొనదగినవి. 2004 నుంచి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా కూడా ఆయన వ్యవహరించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ వృద్ధాశ్రమంలో ఆయన ఉంటున్నారు. వృద్ధాప్యంలో తన కుటుంబసభ్యులకు భారం కాకూడదని భావించి ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

## చెన్నై అపోలో ఆస్పత్రిలో చేరిన ప్రధాని మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీ

**చెన్నై, ఫిబ్రవరి 28:** ప్రధాని నరేంద్రమోడీ సోదరుడు ప్రహ్లాద్‌మోడీ కిడ్నీ సమస్యతో చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారని ఆయన కుటుంబసభ్యులు తెలిపారు.



గతేడాది డిసెంబర్ 27న ప్రహ్లాద్ మోడీ కర్ణాటకలోని మైసూర్ సమీపంలో కారు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డారు. కుటుంబంతో కలిసి బందీపూర్ నుంచి మైసూర్ వెళ్తుండగా ఆయన కారు ప్రమాదానికి గురైంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రహ్లాద్‌మోడీకి కిరాణా దుకాణం, టైర్ల షోరూం ఉన్నాయి. ప్రధాని మోడీకి ప్రహ్లాద్‌మోడీ తమ్ముడు. ప్రధాని మోడీకి మొత్తం నలుగురు సోదరులు, ఓ సోదరి ఉన్నారు.

## ఐఐటి విద్యార్థి ఆత్మహత్యపై సిట్ ఏర్పాటు చేసిన మహారాష్ట్ర ప్రభుత్వం

**ముంబయి, ఫిబ్రవరి 28:** ఐఐటి బాంబేలో బిటెక్ తొలి సంవత్సరం విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై మహారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసింది. సిట్‌కు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(క్రైం) లక్ష్మీ గౌతమ్ నేతృత్వం వహిస్తారని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. దర్శన్ సోలంకీ(18) అనే విద్యార్థి ఫిబ్రవరి 12న హాస్టల్‌లోని ఏడో అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. దర్శన్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన విద్యార్థి. ఎస్‌సి వర్గానికి చెందినందున కుల వివక్షతో కొందరు అవమానించారని, అందుకే దర్శన్ ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన కుటుంబసభ్యులతోపాటు దళిత విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. దర్శన్ మృతిపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలని గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, దళిత నేత జిగ్నేశ్‌మేవానీతోపాటు అంబేద్కర్ పెరియార్ ఫూలే స్టడీ సర్కిల్(ఎపిపిఎస్‌సి) డిమాండ్ చేసింది. క్యాంపస్‌లో చేరిన 3 నెలలకే దర్శన్ ఆత్మహత్యకు పాల్పడ్డారని ఎపిపిఎస్‌సి పేర్కొంది. దర్శన్ ఘటనను వ్యక్తిగతమైందిగా కాకుండా, వ్యవస్థ చేసిన హత్యగా భావిస్తున్నామని ఎపిపిఎస్‌సి తెలిపింది. క్యాంపస్‌లో దళిత విద్యార్థుల పట్ల కుల వివక్ష, వేధింపులు ఉన్నాయని, ఫస్టియర్ విద్యార్థుల విషయంలో ఇవి అధికమని ఆ సంఘం ఆరోపించింది.

## రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం

### 14794 మెగావాట్ల డిమాండ్

### ట్రాన్స్‌కో, జెన్కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర చరిత్రలో తొలిసారి అత్యధిక విద్యుత్ వినియోగం నమోదైనట్లు ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుండి ఇప్పటి వరకూ తెలంగాణలో మొట్టమొదటిసారిగా మంగళవారం రికార్డ్ స్థాయిలో కరెంటుకు డిమాండ్ ఏర్పడిందన్నారు. మధ్యాహ్నం 1 గంటల వరకూ 14794 మెగావాట్ల విద్యుత్ నమోదైనట్లు ఆయన వివరించారు 290 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఈ రోజు సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం గురించి మంగళవారం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను ఏ విధంగా సరఫరా చేయాలనేదానిపై ఇందులో చర్చించడం జరిగిందన్నారు. గత సంవత్సరం కంటే 30 శాతం విద్యుత్ వినియోగం పెరిందని వివరించారు.

గత ఏడాది మార్చి నెలలో 14160 మెగావాట్ల మేర అత్యధిక విద్యుత్ వినియోగం కాగా, ఈ సారి డిసెంబరు నెలలోనే ఆరికార్డును అధిగమించి 14501 మెగావాట్లుగా నమోదైనట్లు చెప్పారు. తాజాగా మంగళవారం మరోసారి అత్యధికంగా 14794 మెగావాట్ల విద్యుత్ వినియోగించడం గత రికార్డును బ్రేక్ చేసినట్లయిందని పేర్కొన్నారు. మొత్తం విద్యుత్ వినియోగంలో దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. కాగా ప్రస్తుత రబీ సీజనులో సాగు విస్తీర్ణం పెరగడంతో ఈ రంగానికి దాదాపు 30 శాతం, పారిశ్రామిక అవసరాలు పెరగడంతో అందుకు 20 శాతం మేర విద్యుత్ వినియోగం పెరిగిందని వివరించారు. రానున్న రోజుల్లో 300 మిలియన్ యూనిట్లతో పాటు, 16 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చే అవకాశం ఉందన్నారు.

ఎన్టీపీసీ నుండి సంవత్సరం కిందటనే విద్యుత్ సరఫరా రావాలని, కానీ ఇప్పటి వరకూ రాలేదని తెలిపారు. నవంబరు నెలలోనే ఎన్టీపీసీ ఒక్క యూనిట్ కమిషన్ చేయాల్సి ఉండేదని, కానీ ఇప్పటికీ రాలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అవసరాలకు తగినట్లుగా విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే 1,000 కోట్ల రూపాయల మేర ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో 1,500 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటుందని పేర్కొన్నారు.

# 53 యేళ్లకు కలిసి.. జ్ఞాపకాలు స్మరించి..

## మధురస్మృతులను గుర్తుచేసుకున్న పూర్వవిద్యార్థులు

### హోదాను మరిచి విద్యార్థిగా మారిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

### నాటి గురువులకు సన్మానం.. సహచరులకు కానుక ఇచ్చిన మండలి చైర్మన్

### మృతి చెందిన మిత్రుల కుటుంబాలకు గుత్తా చేయూత

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** యాభై మూడేళ్ల కిందట ఒకే తరగతిలో కలిసి మెలిసి చదువుకున్న విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1969-70 సంవత్సరంలో పదవ తరగతిలో విద్యనభ్యసించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి, తోటి పూర్వ విద్యార్థులు మంగళవారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్వగృహంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నతులుగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు జయారపు కిష్టయ్య, హిందీ ఉపాధ్యాయులు బైరు అంజయ్యలకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి దుస్తులను కానుకగా అందజేశారు. దూర ప్రాంతాల్లో ఉన్న, ఉన్నత స్థానాలకు ఎదిగిన వారంతా ఒకే వేదికపై 53 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. ప్రస్తుత హోదాను తెలుపుకుంటూ గురువులతో ముచ్చటించారు. ఆప్యాయంగా ఒకరికొకరు పలకరించుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ బాల్య స్నేహితుల కలయికతో ఆనందంగా గడిపారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తోటి సహచర మి త్రుల కోసం తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసిన దుస్తులను కానుకగా అందజేశారు.

అలాగే మృతి చెందిన ముగ్గురు బాల్య స్నేహితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పలు అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. చిన్ననాటి మిత్రులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాజకీయ జీవితం ప్రారంభించి ఎన్నో రాజ్యాంగ పదవులు చేపట్టానని, ప్రస్తుతం శాసనమండలి చైర్మన్ పదవిలో కొనసాగుతున్నానన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, సంతోషకరమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పంతంగి రవికుమార్, శీలా రాజయ్య, వేలుపల్లి శంకరయ్య, నాంపల్లి జనార్ధన్, శివకోటి రంగయ్య, ఏనుగు కృష్ణారెడ్డి, పొద్దుటూరు రవిశంకర్, రాంరెడ్డి, మాధవదాసు, అంజయ్య, శేఖర్‌రెడ్డి, దామోదర్, నయీంపాషా, మహబూబ్ షరీఫ్, ముత్యంరెడ్డి, యాదిరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగయ్య, ఆదిరెడ్డి, లక్ష్మణ్, కిషన్, ఉపేందర్, మహాలింగం, రఘురాంరెడ్డి, రామచంద్రారెడ్డి, అంజయ్య, సుదర్శన్, శేఖర్, భిక్షపతి, ప్రమీల, భారతమ్మ, సుజాత, మదనయ్య, పాండరయ్య, మాధవరావు, కనకతార, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



నాటి గురువులను సన్మానిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

# వృద్ధులపై సానుభూతితో ముందుకెళ్తున్న సర్కారు

● ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** వృద్ధుల పట్ల ప్రభుత్వం సానుభూతితో సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. ఐఏఎస్ ఆఫీసర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆల్ ఇండియ సర్వీసెస్ పెన్షనర్స్ అసోసియేషన్ ఫర్ తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ (ఎఐఎస్ పిఏ) వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా శాంతి కుమారి హాజరై ప్రసంగించారు. అంతకుముందు అసోసియేషన్ అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న సమయంలో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను మెరుగుపర్చడంలో శాంతికుమారి ఎంతో విలువైన సేవలను అందించారని ప్రశంసించారు. ప్రధానంగా వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని, వాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి తెలంగాణ రాష్ట్రంలోని వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ఆదర్శప్రాయమైన సేవలను అందించారన్నారు. నిమ్స్‌లో ఫించన్‌దారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ జి.సతీష్‌రెడి 'ఎముక గాయాలు, నివారణలు' అంశంపై ప్రసంగించగా, ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ ఎం.మురళీధర్ వృద్ధులకు నివారణ, మెరుగైన చికిత్స, సంరక్షణ అంశంపై సలహాలను అందించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎం.గోనెల తదితరులతో పాటు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా సర్వసభ్య సమావేశం జరగలేదు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఎస్ అధికారి జి.సుధీర్ ఆరోగ్య సర్వీసెస్‌కు సంబంధించి సమర్పించిన నివేదికను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి వి.ఎన్.విష్ణు, ఉపాధ్యక్షులు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం.రతన్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ ఎం.బుల్లయ్య, సంయుక్త కార్యదర్శి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎస్.ఉమాపతి, కార్యవర్గసభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు డాక్టర్ వి.రామన్‌రావు, కె.ఉమాపతి, జిఎన్.రావు, ఐపీఎస్ అధికారి జి.రామచంద్రారెడ్డి, ఐఎఫ్ఎస్ అధికారి మహ్మద్ అబ్దుల్ వాహీద్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు

## ఎస్ఐ మెయిన్స్ పరీక్షలకు టీ-శాట్ అవగాహన పాఠ్యాంశాలు

### నెల రోజులపాటు కొనసాగింపు.. నేటి నుంచి ప్రారంభం: టీ-శాట్ సిఇఒ శైలేష్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 5న నిర్వహించనున్న పోలీస్ ఎస్ఐ ఉద్యోగాల రాత పరీఈఓ కోసం టీ- శాట్ ప్రత్యేకంగా అవగాహన పాఠ్యాంశాలను ప్రసారం చేయనుంది. టీ- శాట్ నెట్వర్క్ ఛానళ్లలో ఈ అవగాహన పాఠ్యాంశాలను ప్రసారం చేయనున్నట్టు టీ-శాట్ సీఈవో శైలేష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి(బుధవారం) నుంచి ప్రారంభించనున్నట్టు తెలిపారు. 31 రోజులపాటు 100 పాఠ్యాంశ భాగాలు ప్రసారం అవుతాయని తెలిపారు. మార్చి 1 నుంచి 10 వరకు సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు రెండు పాఠ్యాంశాలు.. 11 నుంచి 31వ తేది వరకు మరో గంటపాటు అదనపు ప్రసారాలు కొనసాగుతాయన్నారు. అరగంట నిడివి గల పాఠ్యాంశ భాగాలు ప్రశ్నలు- సమాధానాల రూపంలో సబ్జెక్ట్ ఎక్స్‌ఫర్ట్ బోధిస్తారని చెప్పారు. టీ-శాట్ నిపుణలో సాయంత్రం.. విద్య ఛానల్‌లో మరుసటి రోజు ఉదయం 5 గంటల నుంచి ప్రసారం అవడమే కాకుండా టీ-శాట్ యాప్, యూట్యూబ్‌లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. టీ-శాట్ అందిస్తున్న పోటీ పరీక్షల పాఠ్యాంశాలను ఎస్ఐ మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వినియోగించుకోవాలని శైలేష్ రెడ్డి సూచించారు.

## బిజెపికి బలమైన నేతలు ఉన్నారు

### తెలంగాణలో మార్పు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు: బండి సంజయ్

**హైదరాబాద్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి బిజెపియే ప్రత్యామ్యాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షులు జెపి నడ్డాలతో రాష్ట్రనేతలతో సమావేశం అయ్యారు. దాదాపు గంటలన్న సమయం పాటు నేతలతో చర్చించారు. భేటి అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజలు మార్పు రావాలని కోరుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్యాయం అన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఫలితాలే ఇందుకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో తాము చేపట్టిన కార్యక్రమాలపై జాతీయ నాయకత్వం సంతృప్తిని వ్యక్తం చేసిందన్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో ప్రజాగోస కార్యక్రమాలు, కార్నర్ మీటింగ్‌లను పెట్టామన్నారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభలు, 10 జిల్లాల్లో పెద్ద సమావేశాలు ఉంటాయన్నారు. త్వరలోనే ఒక భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోడిని ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు బిజెపి సిద్ధంగా ఉందన్నారు. బిజెపికి అభ్యర్థులు లేరనేది బిఆర్ఎస్ దుష్ప్రచారం మాత్రమే అన్నారు. 119 నియోజకవర్గాల్లో బిజెపికి బలమైన నేతలు ఉన్నారన్నారు. రెండు ఎంపి సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రస్తానం నేడు 300 సీట్లు దాటిందన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసుకు, బిజెపికి సంబంధం లేదన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసును సిబిఐ దర్యాప్తు చేస్తుందన్నారు. లిక్కర్ కేసు చార్జ్‌షీట్‌లో ఎమ్మెల్సీ కవిత పేరుతో సిబిఐ నాలుగు సార్లు పేర్కొందన్నారు. కవిత పేరును ప్రస్తావించినప్పుడు సిఎం కెసిఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. సిసోదియా అరెస్టుకు, తెలంగాణ బిజెపికి సంబంధం లేదన్నారు.

# రాష్ట్రంలో నాలుగు కేంద్రాలు ద్వారా అగ్నివీర్‌లు అర్హత పరీక్షలు

### నూతన నియమ నిబంధనలను వివరించిన కల్నల్ కె దాస్

**హైదరాబాద్ (అల్వాల్), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** త్రివిధ దళాలులో అగ్నివీర్‌లు నియామకం కోసం నాలుగు కేంద్రాలను రక్షణశాఖ ఏర్పాటు చేసింది. నియామకాలకు సంబంధించి విధి విధానాలను సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం డైరెక్టర్ కల్నల్ కె దాస్ మీడియాకు వివరించారు. హైదరాబాద్ వరంగల్ కరీంనగర్ అదిలాబాద్ జిల్లా కేంద్రాలు ద్వారా నియామకాలు జరపనున్నారు, జెసిఒ ఇతర ర్యాంకుల కోసం అగ్నివీర్‌లు రిజిస్ట్రేషన్‌లను ఆర్మీ వెబ్‌సైట్‌లో నిర్దేశిత రుసుం చెల్లించి చేసుకోవాల్సి ఉంటుంది. మూడు దశలులో అగ్నివీర్‌లు ఎంపిక ప్రక్రియ చేపడతారు. మొదటి ఫేజ్‌లో ఆన్‌లైన్‌లో కామన్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో అర్హత సాధించిన యువతకు మెరిట్ ఆధారంగా రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఆహ్వానం అందుతుంది. శారీరకదారుద్యం పరుగు తదితర పరీక్షలు నిర్వహిస్తారు. అర్హత సాధించిన వారిని అగ్నివీర్‌లుగా ఎంపిక చేయడం జరుగుతుంది. 2023-24 సంవత్సరాలకు గాను ఇప్పటికే రక్షణశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు 16 ఫిబ్రవరి 2023 నుంచి 15 మార్చి 2023 వరకు అవకాశం ఉంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సందర్భంగా అభ్యర్థి ఆధార్ కార్డు పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయాలి. ఆన్‌లైన్ పరీక్షకు రాష్ట్రంలో హైదరాబాద్ వరంగల్ కరీంనగర్ అదిలాబాద్‌లను సెంటర్లుగా ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తమకు అనుకూలమైన సెంటర్‌ను ఎంపిక చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు 500 కాగా ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ క్రెడిట్ డెబిట్ కార్డులు ద్వారా రుసుములు చెల్లించిన తరువాత రోల్ నెంబరు జనరేట్ అవుతుంది. రిక్రూట్‌వమెంట్ నాలుగు దశలు ప్రక్రియలో దీనిని ఉపయోగిస్తారు.



మీడియా సమావేశంలో కల్నల్‌దాస్

## టెక్నాలజీ వినియోగంతో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారనున్న భారత్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** దేశంలో అభివృద్ధిచెందుతున్న నూతన సాంకేతిక విధానాలతో 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా మారేందుకు ఎంతో దోహదంచేస్తాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఆధునిక డిజిటల్ మౌలికవనరులు కల్పనతో డిజిటల్ విప్లవం దేశంలోని అందరుపౌరులకు చేరేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ అనంతర వెబినార్‌లో మోడీ మాట్లాడుతూ చిన్న వ్యాపారాలకు వ్యయాన్ని ప్రభుత్వం తగ్గించే లక్ష్యంతో ఉందని, అనవసర వృధా వ్యయాలను తగ్గించుకునేందుకు డిజిటల్ విప్లవం ఎంతోమేలుచేస్తుందన్నారు. ఇప్పటివరకూ 40వేలకుపైగా ఇలాంటి ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. ఆధునిక డిజిటల్ విప్లవాన్ని భారత్ సృష్టిస్తోందని, ఈ విప్లవం ప్రయోజనాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా కృషిచేస్తోందని ప్రధాని అన్నారు. పన్ను చెల్లింపుదారుల సమస్యలను పరిష్కరించేందుకు పన్ను వ్యవస్థను ముఖరహితంగాచేయడానికి సాంకేతికతను నేడు విరివిగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. 5జి, కృత్రిమ మేధ వంటి సాంకేతికతలు ఇపుడు సంభాషణలకుసైతం దారితీసాయ,ఇ వైద్యం, విద్య, వ్యవసాయం అనేక ఇతర రంగాలనుసైతం మార్చేందుకు ఈరెండురంగాలే సిద్ధం అవుతున్నట్లు ప్రధాని పేర్కొన్నారు.

## ప్రీతి ఘటనపై కెఎంసికి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** డాక్టర్ ప్రీతి ఘటనపై జాతీయ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ సీరియస్ అయ్యింది. ప్రీతి ఘటనపై కెఎంసీ అధికారులు నివేదిక ఇవ్వాలని జాతీయ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ నోటీసులు అందజేసింది. ఈ మేరకు కాకతీయ మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశమైంది. ర్యాగింగ్ నిర్మూలనపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారన్న దానిపై చర్చించారు. ఇక నుంచి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనే విషయాలపై విశ్లేషించి కేంద్ర ప్రభుత్వానికి యాంటీ ర్యాగింగ్ కమిటీ నివేదిక సమర్పించనుంది. ఈ విషయాలతో పాటు సైఫ్‌పై నమోదైన కేసులు, తీసుకోవాల్సిన చర్యలు,మళ్లీ ర్యాగింగ్ ఘటనలు జరగకుండా చేపట్టనున్న జాగ్రత్తలపై చర్చించారు.

# రోజుకో మలుపు తిరుగుతున్న ఇంజినీరింగ్ విద్యార్థి హత్యకేసు

### రిమాండ్ రిపోర్టులో వెలుగుచూస్తున్న సంచలనాలు



హరిహరకృష్ణ (ఫైల్)

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ విద్యార్థి నవీన్ హత్య కేసు రిమాండ్ రిపోర్టులో సంచలనాలు బయటపడ్డాయి. ఈ వ్యవహారానికి అంతటికీ మూలకారణమైన యువతిని ముందుగా నవీన్ ప్రేమించాడు. కొంతకాలం బాగానే సాగిన వారి ప్రేమాయణం తరువాత నవీణ్ మరో యువతితో సన్నిహితంగా తిరగడంతో ఆగిపోయింది. 9 నెలలుగా వారిరువురు ఎవరికి వారు ఉంటున్నారు. మధ్యలో యువతితో హరిహరకృష్ణ సన్నిహితంగా మెలగసాగాడు. ఇటీవల తిరిగి నవీన్ సదరు యువతితో మాట్లాడడానికి యత్నిస్తుండడంతో నా ప్రేమకు అడ్డుగా వస్తున్నాడని నవీన్‌ను అడ్డుతొలగించుకోవడానికి హరిహరకృష్ణ 3 నెలల క్రితమే ప్రణాళిక సిద్ధం చేశాడు. రెండు నెలల క్రితం ఓస్టోర్‌లో కత్తితో పాటు రెండు జతల హ్యాండ్‌గ్లౌస్‌లను కొనుగోలు చేసుకున్నాడు. అదును చూసి అతన్ని అంతమొందించేందకు ఎదురు చూస్తున్నాడు. ఈక్రమంలో ఈనెల 16న నవీన్‌కు ఫోన్ చేసి గెట్‌టుగెదర్ ఉందంటూ నమ్మబలికి హైదరాబాద్‌కు రమ్మని పిలిచాడు. హరిహర కృష్ణ మాటలను నమ్మిన నవీన్ నగరానికి వచ్చిన తరువాత 17న రాత్రి ఇద్దరు కలిసి మద్యంతాగారు. ఆసమయంలో నవీన్ హరిహరకృష్ణ ఫోన్‌తో యువతికి ఫోన్‌చేసి మాట్లాడాడు. తన ప్రేయసికి నవీన్ ఫోన్ చేయడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన హరిహరకృష్ణ నవీన్‌ను చంపే క్రమంలో నల్గొండలో వదిలివేస్తానని చెబుతూ పెద్దంబర్‌పేట సమీపంలో నిర్మానుష ప్రదేశానికి తీసుకువెళ్లి గొంతునుమిలి హత్య చేశాడు. మృతదేహాన్ని ముక్కలుగా నరికి అవయమాలను సంచిలో వేసుకుని సెల్‌ఫోన్‌ను పడేసి శరీర భాగాలను బ్రాహ్మణపల్లి సమీపంలో పడేశాడు. అదే గ్రామంలో నివసించే ఫ్రెండ్ దగ్గరికి వెళ్లి స్నానంచేసి బట్టలపై రక్తపు మరకలను శుభ్రం చేసుకుని వెళ్లిపోయాడు. నవీన్ ఫోన్ స్విచ్ఛాప్ రావడం... మరుసటిరోజు వరకు సమాచారం లేకపోవడంతో నవీన్ తల్లిదండ్రులు పోలీసులను సంప్రదించారు. హరిహరకృష్ణ హత్య అనంతరం వేరు వేరు ప్రాంతాలలో తిరిగి 23న బ్రాహ్మణపల్లిలో ఉండే మిత్రుడు హసన్‌ని కలిశాడు. అనంతరం వేరు వేరు చోట్ల పడేసిన శరీర భాగాలను తీసుకువచ్చి హత్య చేసిన చోట వాటిని దహనం చేశారు. మరుసటి రోజు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు లొంగిపోయాడు. పోలీసులు ఈవిషయంపై పూర్తి వివరాలు సేకరించి హత్యకు సంబంధించిన వారిని విచారిస్తున్నారు. తదుపరి విచారణ నిమిత్తం హరిహరకృష్ణను కస్టడీకి తీసుకోవడానికి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## బాలుడు ప్రదీప్ కుటుంబానికి రూ.10లక్షల పరిహారం

### కుక్కల ప్రమాదాల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌లో కుక్కల బెడదపై జిహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మీ అధ్యక్షతన మంగళవారం జరిగిన అఖిలపక్ష సమావేశం వాడేవేడిగా జరిగింది. నిధులు కేటాయింపు చేయకుండా తక్కువ మంది సిబ్బందితో కుక్కల నియంత్రణ ఎలా సాధ్యమవుతుందని ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్లు ప్రశ్నించారు. కుక్కల సమస్యలపై గ్రేర్ హైదరాబాద్ వ్యాప్తంగా బల్దియాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని వాపోయారు. కుక్కలకు ఆకలి వేసి కరుస్తున్నాయంటూ ఎలా మాట్లాడుతున్నారని మేయర్‌ను ప్రశ్నించారు. కాగా, వీధి కుక్కల ప్రమాదాల నివారించడం అందరి బాధ్యత అని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, జంతు ప్రేమికులు ముందుకు రావాలని కోరారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులు, వివిధ పార్టీలకు చెందిన ముగ్గురు చొప్పున కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు, వెటర్నరీ అధికారులతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శోభన్‌రెడ్డి, కమిషనర్ లోకేష్‌కుమార్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మట్లాడుతూ వీధి కుక్కల నివారణకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ స్థాయి నుంచి ఏఎంఒహెచ్, డిసిలు కార్పొరేటర్ వరకు అందరి బాధ్యత ఉంటుందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అఃల పక్ష కమిటీని వేయనున్నట్లు తెలిపారు. అందుకు ఆయా పార్టీ నుంచి ఇద్దరి పేర్లను ప్రతిపాదించాలని తెలిపారు. కుక్కకాటు నివారణ కోసం ప్రతి ఒక్కరు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. అంబర్‌పేట కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడు ప్రదీప్ కుటుంబానికి మేయర్ తరుపున ఒకనెల గౌరవ వేతనం, డిప్యూటీ మేయర్ ఒక నెల గౌరవ వేతనంతో పాటు అఃల పక్ష సమావేశంలో పాల్గొన్న(17) కార్పొరేటర్లు తమ గౌరవ వేతనం అందించేందుకు తీర్మానించారు. కాగా మేయర్ గౌరవ వేతనం రూ.65000, డిప్యూటీ మేయర్ రూ.32,500, కార్పొరేటర్ రూ.7,800 ఈ మొత్తంతో(రూ.2లక్షలు) పాటు జిహెచ్‌ఎంసి తరుపున మరో రూ.8 లక్షల రూపాయల నష్టపరిహారం అందజేయాలని నిర్ణయించారు.

# 'విరూపాక్ష' టీజర్‌కు పవర్‌స్టార్ ప్రశంస

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మిస్టిక్ థ్రిల్లర్ విరూపాక్ష.. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌ప, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందుతోంది.. కార్తిక్ దండు దర్శకుడిగా బాపినీడు.బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సంయుక్తా మీనన హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో తెరకెక్కుతోంది.. ఈచిత్రం ఏప్రిల్ 21న పాన్ ఇండియా మూవీగా రిలీజ్‌కు సన్నద్ధమవుతోంది.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారుఎ. ఈమూవీ టీజర్‌ను మార్చి 1న విడుదల చేస్తున్నారు. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ప్రత్యేకంగా ఈ టీజర్‌ను వీక్షించారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని, ఎంటైర్ యూనిట్‌కు ఆయన ప్రశంసలు అందించారు. సినిమా చాలా పెద్ద వజియం సాధించాలన్నారు. చిత్ర నిర్మాత



బివిఎస్‌ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, మా బ్యానర్‌లోవచ్చిన బ్లాక్‌బసట్ మూవీ అత్తారింటికి దారేది హీరో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌గారు ఇపుడు మా మూవీ విరూపాక్ష ట్రైలర్‌నచూశారని అన్నారు. ఆయనకెంతో నచ్చిందన్నారు. ఈ టీజర్‌ను తొలిసారిగా ఆయనకు చూపించటం జరిగిందన్నారు. మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. అయననుంచి వచ్చిన ప్రశంసలు మాకెంతో ఎనర్జీని ఇచ్చాయన్నారు. ఇప్పటి వరకు తేజ్ చేసిన సినిమాలకు పూర్తిభిన్నమైన మూవీ అన్నారు. సరికొత్తగా ఉంటుందన్నారు. ఏప్రిల్ 21న పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# 'సూర్యాపేట్ జంక్షన్' ఐటమ్‌సాంగ్

యోగ లక్ష్మి ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై అనిల్‌కుమార్ ఎన్.శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఈచిత్రానికి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈశ్వర్ హీరోగా నైనా సర్వార్ హీరోయిన్‌గా ఐటమ్‌సాంగ్ గర్ల్ పూజ అభిమన్యు సింగ్ విలన్‌గా నటిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఈచిత్రం ఐటమ్ సాంగ్ సిసిసి కప్ విన్నర్స్ చేతులమీదుగా విడుదలైంది.. ఈ కార్యక్రమానికి సిసిసి టాలీవుడ్ టీం బాలీవుడ్ టీం సిసిసి అధ్యక్షుడు షకీల్,



ఈచిత్రం హీరో ఈశ్వర్, హీరోయిన్ నైన సర్వార్ ఐటమ్‌సాంగ్ గర్ల్ పూజా, హరిష్ పాల్గొన్నారు. హీరో ఈశ్వర్ మాట్లాడుతూ, ఈచిత్రం త్వరలోరిలీజ్‌కు రెడీ అవుతొందన్నారు.. ప్రమోషన్స్‌లో భాగంగా మ్యాచింగ్ సాంగ్ ఓన్ కంపోజ్‌లో రీల్ చేసి మా యోగ లక్ష్మి ఆర్ట్స్ క్రియేషన్స్ సోషల్ మీడియా అకౌంట్‌కు టాగ్ చేయాలన్నారు. దానికంటే ముందు మా టీజర్‌ను వాళ్ల సోషల్‌మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేసి రిజిస్టర్ అవ్వాలన్నారు. అలా చేసిన టాప్ రీచ్ వచ్చిన వీడియోకి రూ.లక్ష నగదు బహుమతి , ఫస్ట్ బెస్ట్ రీల్ చేసిన 10 వీడియోస్‌కు ఒక్కొక్కరికి రూ.10 వేలు, సెకండ్ బెస్ట్ 10 రీల్స్‌కు ఒక్కొక్కరికి రూ.5వేలు ఇవ్వబడుతుందన్నారు. ఈ కాంటెస్ట్ రీల్స్‌ను 10 రోజులలోపు పంపించాలని అన్నారు. కార్యక్రమంలో నైనా సర్వార్, పూజా తదితరులు పాల్గొన్నారు..

# 'సక్సెస్ వచ్చిన తర్వాతే అసలు లైఫ్ స్టార్ట్'

ప్రముఖ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు'.. నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె.అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్ , కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరుకల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు. ఈచిత్రానికి ఎస్వీకృష్ణారెడ్డి మాటలు కూడ రాశారు. మార్చి 3న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను



ఘనంగా నిర్వహించారు. ఇదే వేదికపై ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ కుమారుడు పుట్టినరోజు వేడుక కేక్‌ను కట్‌చేశారు. చిత్ర దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ట్రైలర్ చూసిన ఇక్కడుననవారు వారు కొట్టిన చప్పట్లతో సినిమా విజయంపై మరింత విశ్వాసం పెరిగిందన్నారు. ఈచిత్రంలో విశేషాలు ఉన్నాయని అన్నారు. ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తటానికి ప్రతి క్యారెక్టర్ రాసుకోవటం జరిగిందన్నారు. తెరపై పాత్రలు మిమ్మల్ని నవ్విస్తుంటే.. మీరు నవ్వుతూ ఉంటే చూడాలని నేను మార్చి 3వతేదీ కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, టీజర్ చాలా బాగా ఆకట్టుకుందని అన్నారు. తరాలు మారొచ్చేమో కానీ, సినిమా అనేది నిరంతరం సాగే ప్రపంచమన్నారు. సినిమా అనేది ఒక పరుగు లాంటిదని పేర్కొన్నారు. భావాన్ని బట్టి యాక్షన్ సన్నివేశాన్ని బట్టి సంగీతం ఇవి ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు.. యూనిట్‌కు అల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, హీరో సోహైల్, విలక్షణ నటుడు అజయ్‌ఘోష్, సంతోషం అధినేత, నిర్మాత సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తదితరులు మాట్లాడారు.

# హాటీ విత్ హాట్‌డ్రెస్..



అందాల ముద్దుగుమ్మ కియారా అద్వానీ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన పేరు. 2014లో ఫగ్లీ సినిమాతో ఆమె బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత రెండేళ్లు గ్యాప్ తీసుకుని 2016-17లో రెండు చిత్రాల్లో నటించి మెప్పించారామె.. భరత్ అనే నేను.. సినిమాతో ఈ హాట్ బ్యూటీ తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది.. తక్కువ కాలంలోనే ఎనలేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది.. తాజాగా ఆమె రెడ్‌కలర్ డ్రెస్‌మెరిస్తూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈఫొటోలు వైరల్ అవుతున్నాయి. దీంతో నెటిజన్లు హాటీ విత్ హాట్‌డ్రెస్..అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరో వైపు ఇన్‌స్టా వేదికగానే 28.5 మిలియన్ల మంది ఫాలో వర్లు ఉన్నారు. ప్రియుడిని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.

vaartha.com

# ప్రేమ, విధేయత కలిసినపుడు కుటుంబమే అన్నిటికంటే పెద్ద 'బలగం'

దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి , హన్షిత నిర్మిస్నుత్న చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. ఈసినిమా సెన్సార్ కార్య క్రమాలను పూర్తిచేసుకుని, యు సర్టిఫికెట్ అందుకుంది.. ఇపుడు మేకర్స్ బలగం సినిమాను మార్చి 3న రిలీజ్ చేస్తున్నారు.. ఈసందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశ్వారు. విజయ్ దేవరకొండ చేతుల మీదుగా రిలీజ్ చేసిన ఈ ట్రైలర్ ఇపుడు సోషల్‌మీడియాలో అందరినీ ఆకట్టుకుంటోంది.. ఈ



ట్రైలర్‌లో ముఖ్యంగా ఊరి వాతావరణం, కల్మషం లేని మనస్తత్వాలను చూపించారు. ఇక ఊరి మనుషులకు ఉండే పంతాలు, పట్టింపులను చక్కగా చూపించారు. హీరో హీరోయిననఉల ప్రేమకథ కూడ కొత్తగా కన్పిస్తోంది.. ఊరిలోని ఓ ఇంట్లో అశుభం జరిగితే, ఊరంతా ఎలా స్పందిస్తుంది.. బంధుగణం ఎలా ప్రవర్తిస్తుంది.. అంటూ ఈట్రైలర్‌లో ఎంతో చక్కగా చూపించారు.. మీరేమైనా మనుషులేనారా. ఇజ్జత్ పోతాంది కదరా.. వంటి డైలాగులు ఆకట్టుకుంటున్నాయి.. ఈ ట్రైలర్ రిలీజ్ చేసిన అనంతరం విజయ్ దేవరకొండ మాట్లాడారు. ట్రైలర్ బాగుందన్నారు. యూనిట్‌కు కంగ్రాట్స్ అన్నారు. తెలంగాణ నేపథ్యాన్ని ఎంతో సహజంగా చూపించారని అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ బ్యానర్‌ను స్థాపించినట్టు తెలిపారు. బలగం సినిమా అందరినీ కదిలిస్తుందని, కొత్తగా అన్పిస్తుందన్నారు. ఈచిత్రం మార్చి3న థియేటర్లలోకి రానుందని అన్నారు. ఈచిత్రంలో ప్రియదర్శి, కావ్యాకళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్ తదితరులు నటిస్తున్నారు.

# 'భూతద్ధం భాస్కర్ నారాయణ'


విభిన్నమైన మంచి చిత్రాల్లో నటిస్తూ నటుడిగా తనకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో శివ కందుకూరి.. ప్రసుత్తం ఒక ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకులను అలరించనున్నారు.. శివ



కందుకూరి హీరోగా రాశీ సింగ్ హీరోయిన్‌గా పురుషోత్తం రాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం భూతద్ధం భాస్కర్ నారాయణ'. ఈ సినిమాను స్నేహల్ జంగాల, శశిధర్ కాశీ, కార్తీక్ ముదుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు.. ఇదివరకే రిలీజైన మోషన్ పోస్టర్‌తో అంచనాలను పెంచింది ఈచిత్రం .. అలాగే ఈచిత్రం టీజర్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. ఈ టీజర్ మొదటి నుంచి చివరి వరకు ఆసక్తికరంగా సాగింది.. ఈసినిమాలో శివ కందుకూరి డిటెక్టివ్‌గా కన్పించనున్నారు. మంచి కథతో పాటు అద్భుతమైన విజువల్స్ అదిరిపోయే బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ఈ టీజర్‌న ప్రెజెంట్ చేశారు. తాజాగా ఈచిత్రంన ఉంచి డప్పుకొట్టి చెప్పుకోనా.. అనే సాంగ్‌ను విడుదల చేశారు. ఈసినిమాకు విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఈచిత్రం మార్చి31న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ముద్దుగుమ్మ కష్టం ఫలించింది

ఉర్ఫీ జావేద్.. సోషల్‌మీడియా ఫాలోవర్స్‌కు ఈమె గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. చిత్ర, విచిత్ర కాస్ట్యూమ్స్, వేషధారణతో ఆమె అభిమానులకు నిత్యం టచ్‌లోనే ఉంటుందనే సంగతి తెలిసిందే. అయితే ఈ కాస్ట్యూమ్స్ ధారణపై ప్రశంసలతోపాటు విమర్శలు వస్తుంటాయి.. అందుకేనేమో ఏకంగా అమ్మడికి ఇన్‌స్టాలో ఏకంగా 4.1 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. వెండితెర, బుల్లితెర, వెబ్‌సిరీస్‌ల్లో కన్పించకపోయినా ఆమెకు అనూహ్య ఫాలోయింగ్ ఉందంటే విశేషమే. ఇదిలా ఉంచితే , తాజాగా ఈభామ దేశంలోనే ప్రముఖ డిజైనర్ అబు జానీ సందీప్ భోస్లా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైంది.. ఇప్పటిదాకా విచిత్ర కాస్ట్యూమ్స్ ధరించి అభిమానులను



సంపాదించుకున్న ఉర్ఫీ ఇపుడు డీసెంట్ కాస్ట్యూ మ్స్‌తో అందాల విందు వడ్డించనుంది. .తాజాగా బంగారు వర్ణంలో డిజైనర్‌తో ఆమె మెరుపులు చిందించిన ఫొటో ఒకటి ఇపుడు తెగవైరలవుతోంది.

# ఉపేంద్ర 'కబ్జ' నుంచి మరోసాంగ్

ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ 'కబ్జ'. పునీత్ రాజ్ కుమార్ జయంతి సందర్భంగా మార్చి 17న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ లెవల్‌లో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ఈసినిమా నుంచి రెండు పాటలు, టీజర్ విడుదలై మంచి స్పందన అందుకున్నాయి.. ప్రేక్షకులు సినిమాను ఎపుడు చూద్దామా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ప్రమోషనల్ యాక్టివిటీస్ శరవేగంగా జరుగుతు న్నాయి. తాజాగా ఈ మూవీ మూడో పాటగా పల్లి పల్లి బెల్లంపల్లి.. అనే పాటను యూనిట్ విడుదల చేసింది.. తొలి పాటను హైదరాబాద్, రెండో పాటు చెన్నై,లో గ్రాండ్‌గా విడుదల చేశారు. మూడో పాటను దర్శకుడు, నిర్మాత ఆర్. చంద్రు తన హోం టౌన్ షిడ్ల గట్టలో విడుదల చేశారు. భారీ ఎత్తున ఈ వెంట్‌ను నిర్వహించి ఆడియెన్స్ సమక్షంలోనే ఈసాంగ్‌ను విడుదల చేశారు. శాండిల్‌వుడ్



కింగ్ శివరాజ్‌కుమార్ చేతులమీదుగా పాట విడుదలైంది.. ఆరోగ్యశాఖ మంత్రి కె.సుధాకర్, మాజీ మంత్రి హెచ్‌ఎం. రెవన్న, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ఆనంద్ పండిట్, కోప్రొడ్యూసర్ అలంకార్ పాండియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ పాట పక్కా మాస్ సాంగ్‌గా ఉంది. ఉపేంద్ర, తాన్యా హోప్ ఈపాటలో నర్తించారు. రవిబస్రూర్ సంగీతం అందించారు. ఈ పాటను తెలుగులో చంద్ర బోస్ రాశారు. శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈసినిమాలో తాను కూడ భాగం అయినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ మూవీ కూడ కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు. ఉపేంద్ర మాట్లాడుతూ, ఈమూవీకి రవి బస్రూర్ రియల్ హీరో అన్నారు. మాస్, క్లాస్, మెలోడీలతో అద్భుతమైన సంగీతం అందించారని అన్నారు. అలాగే ఆర్.చంద్రు ఈసినిమాతో ఓ ఫెస్టివల్‌ను క్రియేట్ చేశారని అన్నారు. ఇప్పటి వరకు చంద్రు ఎక్కడా కథనురివీల్ చేయలేదని, అదే సినిమాకు మెయిన్ హైలెట్ అన్నారు. శ్రియశరణ్ తదితరులు మాట్లాడారు.

# 'సామజవరగమన' గ్లింప్స్ విడుదల

హీరో శ్రీవిష్ణు మొదటి నుంచి విభిన్నమైన జోనర్‌లతో అలరిస్తూ ఉన్నారు. అయితే శ్రీవిష్ణు బిగ్గెస్ట్ స్ట్రెంత్ కామెడీ.. చాలా కాలం తర్వాత వివాహ భోజనంబు ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో సామజవరగమన అనే హోల్సమ్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు శ్రీవిష్ణు.. అనిల్ సుంకర



సగర్వంగా సమర్పిస్తున్న ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈసి నిమా లో శ్రీవిష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తోం ది.. శ్రీ విష్ణుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, సామజవరగమన మేకర్స్ ఒక గ్లింప్స్‌ను విడుదల చేశ్వారు.. వీడియో ఆహ్లాదకరమైన సంగీతంతో ప్రారంభమవుతుం ది.. తన గర్ల్ ఫ్రెండ్ వివాహం చేసుకోవాలని సిద్దపడిన శ్రీవిష్ణు కు ఒక సమస్య ఎదురవు తోంది.. సామజవరగమన యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన పూర్తిఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని గ్లింప్స్ గ్యారెంటీ ఇస్తుంది. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్ చాలా బాగుంది.. చాలా మంది కమెడియన్స్ ఉండటం వల్ల సినిమాలో తగినంత ఎంటర్ టైన్‌మెంట్ ఉంటుందని భరోసా ఇస్తోంది.. రామ్ అబ్బరాజు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టుతో ముందుకు వచ్చారు.. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈసినిమా ఈ ఏడాది వేసవిలో విడుదల కానుంది..

# నా వల్ల 10మందికి మంచి జరిగితే అదేచాలు: ఆలీ

ప్రముఖ నటుడు, ఎపి సమాచారశాఖ ముఖ్యసలహాదారు ఆలీ మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ఆస్ట్రేలియాలో జరిగిన కార్యక్రమలో గెస్ట్‌గా వెళ్లటం జరిగిందని, అక్కడ మన తెలుగువారంతా ఒకేమాట మీద ఉంటూ ఎంతో మందికి సాయం చేయటం నా కళ్లారా చూశానని అన్నారు. అపుడు అక్కడున్న తెలుగువారు విష్ణురెడ్డి, శశి కొలికండతో మాట్లాడానని, ఇంత మంచి పనిచేస్తున్నారు కదా అదే మన తెలుగువారికి చేయొచ్చు కదా అని



అన్నానని పేర్కొన్నారు. అందుకు వారు సరే అన్నారని, అయితే దాదాపు 60 మందికి పూఐగా వచ్చి ఎలా సాయం చేయాలని అడిగారని అన్నారు. అపుడు నేను కొన్ని సలహాలు ఇచ్చానని, కట్‌చేస్తే 9 నెలల తర్వాత ఆర్వేన్సిస్ ఎండి, సిఇఒ శశిగారు కంపెనీకి సంబంధించి ఆస్ట్రేలియన్ బ్రూస్ మ్యాన్‌ఫీల్డ్ ఇండియాకు తీసుకుని వచ్చారన్నారు. బాగా చదువుకుని ప్రతిభ ఉండి డబ్బులేక ఇబ్బంది పడే ఎంతోమందికి సాయం చేయటానికి ఇక్కడకు వచ్చారన్నారు. నావల్ల ఒక పది కుటుంబాలకు మంచి జరిగినా పర్వాలేదని అన్పించిందన్నారు. అందుకే ఆర్వేన్సిస్ కంపెనీకి ఇండియా బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేయటానికి మీ ముందుకు వచ్చానని అన్నారు. కార్యక్రమంలో ఆర్వేన్సిస్ సిఇఒ డైరెక్టర్ శశిధర్ కొలికండ మాట్లాడుతూ మా టీం అంతా మార్చి, 3,4 తేదీల్లో వైజాగ్‌లో జరిగే ఇన్వెస్ట్‌మెంట్ బిజినెస్ సమ్మిట్‌కు హాజరవుతున్నామని తెలిపారు. బ్రూస్ మాట్లాడుతూ, ఆలీగారి వంటివారు మా కంపెనీకి అండగా నిలబడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్వేన్సిస్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సుకన్య కంభంపాటి తదితరులుపాల్గొన్నారు.

# నలభైకి చేరువయ్యారా!



నలభైకు చోటుచేసుకుంటాయి. అవే మన భవిస్యత్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. నలభైల్లో ఆరోగ్యంగా, సంతోషకరమైన జీవితాన్ని సొంతం చేసుకోడానికి నిపుణుల సలహాలేమిటో తెలుసుకుందాం.

**అల్పాహారం మరవద్దు..** ఏళ్లు గడిచేకొద్దీ మన శరీరంలో మెటబాలిజం రేటు తగ్గుతుంటుంది. ఉదయాన్నే అల్పాహారం సమయానికి తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య ఉండదు. వ్యాయామం.. రోజుకి అరగంట వ్యాయామం మెటబాలిజాన్ని పెంచుతుంది. దానికోసం జిమ్‌కే వెళ్లక్కరలేదు. ఇంట్లోనే చిన్న చిన్న స్క్వాట్స్ చేయొచ్చు. ఇవి నరాలకు బలాన్ని ఇవ్వడమేగాక శరీరాన్ని అదుపు తప్పకుండా నియంత్రించుకునే శక్తిని అందిస్తాయి.

కాల్షియం, విటమిన్ డి..
నలభైల తర్వాత శరీరంలో కాల్షియం స్థాయిలు తగ్గిపోతాయి. ఈ వయసులో మహిళలకు రోజుకి 1000 మిల్లీ గ్రాముల కాల్షియం, 800 ఐయూ విటమిన్ డి తప్పక అందాలి. కాబట్టి కాల్షియం, విటమిన్ డి ఎక్కువగా ఉండే పాలు, సాల్మన్ చేపలు వంటివి ఎక్కువగా తీసుకోవాలి. అవసరమైతే వైద్యుల సలహాతో విటమిన్ డి సప్లిమెంట్స్ కూడా తీసుకోవచ్చు.

**ఒత్తిడిని అదుపులో..** ఇంటిపనీ, ఉద్యోగ బాధ్యతలతో సహజంగానే ఒత్తిడి ఎదుర్కొంటాం. అధిక ఒత్తిడితో బిపి, లైంగిక వాంఛ తగ్గటం, వృద్ధాప్య ఛాయలు వంటి సమస్యలు వస్తాయి. దానికి పరిష్కారం ధ్యానం. రోజూ ధ్యానం చేయడం వల్ల కండరాలు, రక్తనాళాలు ఉపశమనం పొంది ఒత్తిడి తగ్గుతుంది.

**ప్రొటీనుతో...** ఉల్లాసం తగ్గినప్పుడు ప్రొటీన్లు అధికంగా ఉండే చేపలు, గుడ్లు, క్వినోవా వంటివి తీసుకోవాలి. అవి మనలో ఉల్లాసాన్ని నింపి డిప్రెషన్, మతిమరుపు వంటి సమస్యలు దరిచేరనీయవు.

**భాగస్వామితో..** బంధం ప్రారంభంలో ఉండే లైంగిక ఆసక్తి వయసు పైబడే కొద్దీ తగ్గుతుంది. భాగస్వామితో బయటకు వెళ్లడం, సంతోషకరమైన సందర్భాలను గుర్తు చేసుకుంటూ, తక్కువ సమయాన్ని కూడా నాణ్యంగా, ఆనందంగా గడపాలి. తద్వారా మెదడులో డోపమైన్ ఉత్పత్తి అయ్యి ఒత్తిడి తగ్గి ఆనందంగా ఉండగలుగుతాం.

**పరీక్షలు తప్పనిసరి..** ఏ సమస్యలూ లేవని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. కంటి సంబంధిత బిపి, కొలెస్ట్రాల్, థైరాయిడ్, మామోగ్రామ్, సర్వైకల్ స్మెర్ వంటి ముఖ్యమైన ఆరోగ్య పరిక్షలన్నింటినీ క్రమం తప్పకుండా చేయించుకోవాలి. ❑

# పిరికితనం వద్దు.. లక్ష్యం ముఖ్యం

**ఇద్దరు అమ్మాయిలు.. ఎన్నో లక్ష్యాలు, ఆశలతో ఉన్నత చదువులవైపు వెళ్లారు. వేధింపుల బారినపడి తనువు చాలించారు. ఆత్మహత్య.. పిరికితనం అనుకుంటాం. కానీ.. చావుని ఆహ్వానించడానికి చాలా ధైర్యం కావాలి!దానిలో ఒక్కశాతమైనా ఎదురు తిరగడానికీ, ఎదిరించడానికి వాడి చూడండి.. సాయమందించే చేతులెన్నో !**

**ఆ ధైర్యం కావాలి..** వేధింపులను ఎదుర్కొనేవారు ఒంటరిననే స్థితిలోకి జారుకుంటారు. అందరికీ దూరంగా ఉండాలనుకుంటారే తప్ప.. నలుగురిలోకి రావాలనుకోరు. దీంతో చిన్న సమస్య కూడా పెద్దదిగా కనిపిస్తుంది. నెగెటివ్ ఆలోచనలు, బాధ పెరిగిపోయి.. డిప్రెషన్‌లోకి వెళ్లిపోతారు. అప్పుడు ఆత్మహత్య ఆలోచనలొచ్చేది? నెగెటివ్ ఆలోచనలొస్తే.. నలుగురితో కలవండి. అప్పుడే 'నాకే కాదు.. వేరే వాళ్లకీ ఇదే సమస్య'న్నది అర్థమవుతుంది. ఆలోచన పరిష్కారం వైపు వెళుతుంది. కనీసం ఎవరైనా బయటకు తీసుకొచ్చే ప్రయత్నమైనా చేస్తారు. ఇక అమ్మానాన్నలు.. పిల్లల మనస్తత్వాలు వాళ్లకే బాగా తెలుస్తుంది. మాటల్లో బేలతనం కనిపించగానే వాళ్లనో కంట కనిపెడుతూ ఉండాలి. వాళ్లు చెప్పడానికి ఇష్టపడకపోయినా పదే పదే అడగండి. అప్పుడే బయటపడతారు. వాళ్ల సమస్యని చిన్నదే అని కొట్టిపారేయక స్థైర్యమివ్వాలి. ఇంకా పెద్ద కష్టాలు భవిష్యత్తులో వస్తాయని ధైర్యం చెప్పాలి. మీరు దాటిన పరిస్థితులను ఉదాహరణగా చెబుతూ.. వాళ్ల కష్టం చిన్నది అనిపించేలా మాట్లాడాలి. నిజానికి చిన్నకుటుంబాల ధోరణి మొదలయ్యాకి పిల్లలు చాలా సెన్సిటివ్‌గా తయారవుతున్నారు. సర్దుకుపోవడం, ఒక మాట పడటం లాంటివి కనిపించట్లేదు. ఓవర్ పేరెంటింగ్ చేస్తున్నారేమో చూసుకోవడమూ ముఖ్యమే! అని చెపుతున్నారు. అర్చన నందరి.

**మౌనంగా భరించొద్దు ...** కళాశాల, ఆఫీసులు, పబ్లిక్ ప్రదేశాలేవైనా.. ర్యాగింగ్, వేధింపుల నివారణకు బలమైన యంత్రాంగం పనిచేస్తోంది. నిజానికి కళాశాలలు, ఆఫీసుల్లో వీటికి వ్యతిరేకంగా పనిచేసే ప్రత్యేక విభాగాలు ఉండాలి. ఫిర్యాదు అందగానే ఇవి తగిన చర్యలు తీసుకోవాలి. ఒకవేళ ఇక్కడ పట్టించుకోవట్లేదు అనిపించినా మౌనంగా భరించొద్దు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. ఇది కూడా ఇబ్బంది అనుకుంటే 100/102కి ఫోన్ చేయొచ్చు షీ టీమ్‌కి వాట్సాప్ లేదా హాక్ఐ, ఫేస్‌బుక్, ట్విటర్ విమెన్ సేఫ్టీ ఖాతాల ద్వారా కూడా సంప్రదించొచ్చు. మీ వివరాలు బయట పెట్టకుండానే సమస్యను పరిష్కరిస్తాం. కాబట్టి, నిర్భయంగా ముందుకు రండి. ఐపిసి 504-ఉద్దేశపూర్వకంగా అవమానించడం, ఐపిసి 506-బెదిరింపులు, ఐపిసి 354(ఎ)-లైగింక వేధింపులు సహా 18 ఏళ్లలోపు అయితే పోక్సో చట్టం, 1997 ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్.. లాంటి ఎన్నో చట్టాలు అమ్మాయిలకు అండగా నిలుస్తున్నాయి. చేయాల్సిందల్లా.. మీ సమస్యను బయటపెట్టడమే! అవసరమైతే బాధితులకు నిపుణులతో మానసిక ఆరోగ్యంపై కౌన్సెలింగ్‌నీ ఇప్పిస్తాం. కాబట్టి, భయ



పడొద్దు.. పోరాడండి. అని శిఖా గోయల్, (అడిషనల్ డిజిపి, తెలంగాణ మహిళా భద్రత విభాగం) తెలియజెశారు.

**పదేళ్ల వరకూ శిక్ష!....** ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం.. అవమానించడం, భయపెట్టడం, వ్యక్తిత్వానికి చెడు చేయాలనుకోవడం వంటివన్నీ ర్యాగింగ్‌కి అర్థాలే. కాలేజైనా, బయటైనా తోటి విద్యార్థులను హేళన చేయడం, శారీరకంగా, మానసికంగా బాధించడం వంటి పనుల్ని నేరంగా పరిగణిస్తారు. వీటిల్లో నిర్బంధం, లైంగిక వేధింపులు, ఆత్మహత్య ప్రేరేపణలను తీవ్ర నేరాలుగా పరిగణిస్తారు. వీటికి పాల్పడిన వారికి పదేళ్ల వరకూ జైలు శిక్ష పడొచ్చు. ర్యాగింగ్ జరుగుతోందని ఫిర్యాదొస్తే సంబంధిత విద్యాసంస్థ దాన్ని తీవ్రంగా పరిగణించి ఎంక్వయిరీకి ఆదేశించాలి. నిజమని నిరూపణయితే ఆ విద్యార్థిని సస్పెండ్ చేయాలి. వైద్య విద్యార్థిని ప్రీతి విషయంలో నిందితుడు సీనియర్ విద్యార్థిననే ఆధిపత్య ధోరణి ప్రదర్శించినట్లు అర్థమవుతోంది. తనది పై చేయి అని చూపించడానికి ఆ అమ్మాయి కుంగుబాటుకు గురయ్యే పరిస్థితులను కల్పించాడు. అవమానించటం, ఇతర విద్యార్థులనూ ఆమెపైకి ఉసికొల్పడం, ఒంటరిని చేయడం వంటివన్నీ ర్యాగింగ్‌గానే పరిగణిస్తారు. ప్రీతి ఫిర్యాదు చేసిన వెంటనే యాజమాన్యం తీవ్రంగా పరిగణించి ఉంటే ఆమె బతికుండేది. ఇప్పటికైనా ఇలాంటి వాటిని మూలాల నుంచి పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. అప్పుడే, ఈ దురాగతాలకు అడ్డుకట్ట వేయగలం అని న్యాయవాది జి.వరలక్ష్మి, తెలిపారు.

**ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం..** అవమానించడం, భయపెట్టడం, వ్యక్తిత్వానికి చెడు చేయాలనుకోవడం వంటివన్నీ ర్యాగింగ్‌కి అర్థాలే. కాలేజైనా,బయటైనా తోటి విద్యార్థులను హేళన చేయడం, శారీరకంగా, మానసికంగా బాధించడం వంటి పనుల్ని నేరంగా పరిగణిస్తారు. వీటిల్లో నిర్బందం, లైంగిక వేధింపులు, ఆత్మహత్య ప్రేరేపణలను తీవ్ర నేరాలుగా పరిగణిస్తారు. వీటికి పాల్పడిన వారికి పదేళ్ల వరకూ జైలు శిక్ష పడొచ్చు. ర్యాగింగ్ జరుగుతోందని ఫిర్యాదొస్తే సంబంధితవిద్యాసంస్థ దాన్ని తీవ్రంగా పరిగణించి ఎంక్వయిరీకి ఆదేశించాలి. నిజమని నిరూపణయితే ఆ విద్యార్థిని సస్పెండ్ చేయాలి. వైద్య విద్యార్థిని ప్రీతి విషయంలో నిందితుడు సీనియర్ విద్యార్థిననే ఆదిపత్య ధోరణి ప్రదర్శించినట్లు అర్థమవుతోంది. తనది పై చేయి అని చూపించడానికి ఆ అమ్మాయి కుంగుబాటుకు గురయ్యే పరిస్థితులను కల్పించాడు. అవమానించటం, ఇతర విద్యార్థులనూ ఆమె పైకి ఉసికొల్పడం, ఒంటరిని చేయడం వంటివన్నీ ర్యాగింగ్‌గానే పరిగణిస్తారు. ప్రీతి ఫిర్యాదు చేసిన వెంటనే యాజమాన్యం తీవ్రంగా పరిగణించి ఉంటే ఆమె బతికుండేది. ఇప్పటికైనా ఇలాంటి వాటిని మూలాల నుంచి పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. అప్పుడే ఈ దురాగతాలకు అడ్డుకట్ట వేయగలం. ❑

# వారిని నేర్చుకోనివ్వండి..

మనందరికీ ఇంటిని చక్కదిద్దుకోవడం, వంటావార్పు కంటే కష్టమైన సంగతి పిల్లల పెంపకం. వాళ్లు చెప్పిందానికల్లా ఒప్పుకొంటే ఇక ఎప్పుడైనా కాదంటే ఊరుకోరు. మొండివైఖరితో ఎలాగైనా అనుకున్నది సాధించుకోవాలని చూస్తారు. అలాగని ప్రతిదానికీ వ్యతిరేకిస్తే బేలగా, అధైర్యంగా తయారవుతారు. ఈ రెండు



పద్ధతులూ సరికాదు. సంయమనంతో వ్యవహరించాలి. అంటున్నారు మనస్తత్వ నిపుణులు. అలాగే చిన్నారులకు పనులు అలవాటు చేయాలట. వారి సలహాలూ సూచనలూ పాటించి మన చిన్నారులకు ఉజ్జ్వల భవిష్యత్తునిద్దామం.

**బతిమాలతారు...** తోటి పిల్లల ప్రభావంతోనో, టివిలో ప్రకటనలకు ఆకర్షితులయ్యో కోరికల చిట్టా ముందుపెడతారు. వాటి కోసం నానా రకాలుగా బతిమాలతారు. ఇంతగా ప్రాధేయపడుతున్నారు కదాని జాలీదయా వర్షించేస్తూ ఖర్చెక్కువైనా వస్తువుల్ని ఇచ్చేస్తుంటే.. ఇక పిల్లల్లో ఆశలు పెరుగుతూనే ఉంటాయి. అవి గొంతెమ్మ కోరికలుగా మారక ముందే అప్రమత్తమై నిబంధనలు పెట్టండి. రక్షణకు కంచె అవసరమని, సముద్రానికి ఆనకట్ట తప్పదని గుర్తుంచుకోండి.

**వికసించనీయండి..** క్యారమ్‌బోర్డ్, చదరంగం, వైకుంఠపాళి లాంటి ఆటలయ్యాక ఆ సాధనాలను తీసిన చోట పెట్టేలా చూడండి. తినేశాక పళ్లేలూ గ్లాసులూ వెంటనే కడిగి స్టాండ్‌లో పెట్టేలా, డ్రెసింగ్ టేబులు, వార్డ్‌రోబ్‌లను చిందరవందర చేయకుండా ఉండేట్లు తర్ఫీదివ్వండి. అన్నీ మీరే చేస్తుంటే ఇక వాళ్లకి దేని మీదా శ్రద్ధాసక్తులు ఉండవు. బుద్ధి వికసించదు కూడా.

**క్రమశిక్షణ...** పిల్లలకు క్రమశిక్షణ చాలా అవసరమే. కానీ అది శిక్షలా కాదు, శిక్షణలానే ఉండాలి. సామర్థ్యాలను పెంచుతూ, తమకు తాముబాధ్యతగా ఉండేలా చూడాలి. ❑

# ఆనందంగా ఉండాలంటే..

ఇంటా బయటా ఎన్ని పనులు, ఎంత ఒత్తిడి ఉన్నా మన గురించి మనం శ్రద్ధ తీసుకోవడం కూడా అవసరమే. మనం ఆనందంగా ఉంటూ ఇతరుల మన్ననలందుకోవాలంటే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి. అందుకోసం ఈ తేలికైన సూత్రాలు పాటించమంటున్నారు. సైకాలజిస్టులు.

- రోజూ చేసే వంటే, నిత్యం వెళ్లే ఆఫీసే అయినా అవి రొటీన్‌గా, మొక్కుబడిగా మారకుండా చూసుకోవాలి. దేనిమీదైనా ఆసక్తీ అనురక్తీ ఉన్నప్పుడు నీరసం, నిస్సత్తువా తలెత్తవు. కొత్తదనాన్ని జోడించుకుంటాం. మెరుగుదల కోసం ప్రయత్నిస్తాం.
- బయట దొరికే సౌందర్య సాధనాల్లో రసాయనాలు ఉంటాయి కనుక అవి మేలు కంటే కీడే చేస్తాయి. పాలు, తేనె, పసుపు, పండ్ల గుజ్జు, కూరగాయల చెక్కు.. ఇలా సహజమైనవాటితో ఫేస్‌ప్యాక్ వేసుకోండి. ముఖం అందంగా, ఆరోగ్యంగా ఉంటుంది. డబ్బు ఆదా చేసినట్లూ అవుతుంది.
- టివి, మొబైల్ రోజుల్లో పుస్తకాలేంటి అనుకోకుండా రోజులో అరగంటయినా పుస్తకం చదవండి. అది ఎంత ప్రశాంత తనిస్తుందో మీకే అర్థమవుతుంది.
- చిన్న గంధపు చెక్కలను వార్డ్‌రోబ్ అరల్లో పెట్టండి. సూక్ష్మ క్రిములు చేరకపోవడమే కాదు, దుస్తుల పరిమళం మనసుకు హాయి కలిగిస్తుంది.
- గోళ్లను అందంగా కత్తిరించడం, నెయిల్ ఆర్ట్ లాంటి అతి చిన్న విషయాలకు కూడా బ్యూటీ పార్లర్‌కు వెళ్తున్నారా? ఇంత తేలికైనవి ఇంట్లోనే చేసుకోవచ్చు. డబ్బు ఆదా అవ్వడమే కాదు, మీరు స్వయంగా చేసుకోవడంలో సంతృప్తి ఉంటుంది.



- వారానికో రోజైనా హడావుడి లేకుండా ఇష్టమైన సంగీతం వింటూ నెమ్మదిగా నురుగుస్నానం (బబుల్ బాత్) లేదా గోరువెచ్చటి నీటితో షవర్ బాత్ చేస్తూ ఆస్వాదించండి. ❑

# ఆరోగ్యానికి పచ్చిమిర్చి



కూరల్లో కాస్త కారం ఎక్కువైతే చాలు. అస్సలు తట్టుకోలేరు కొందరు. ముఖమంతా ఎర్రగా మారి, కళ్లలో నీళ్లొచ్చేస్తాయి. ఇంత కారమా? అని ఆ వంట చేసినవారిని తిట్టుకుంటుంటారు. అయితే పచ్చిమిర్చిని మరీ ఇలా ఎక్కువగా, ఘాటు తట్టుకోలేనంత స్థాయిలో కాకున్నా రోజూ కచ్చితంగా తీసుకోవాల్సిందేనంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ఎందుకంటే ఇందులోని ఔషధ గుణాలు అలాంటివి మరి. దీన్ని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మరింత వివరంగా తెలుసుకున్నారంటే మీరు కూడా దీని వాడకాన్ని రోజూ తప్పనిసరి చేసేస్తారు. మరి అవేంటో చూద్దామా..

**గాయాలు మానిపోతాయ్...** పచ్చిమిర్చిలో మిటమిన్ 'సి- పుష్కలంగా లభిస్తుంది. అరకప్పు తరిగిన పచ్చిమిర్చి ముక్కల్లో దాదాపు 181 మిల్లీగ్రాముల సి విటమిన్ ఉంటుంది. ఒక రోజుకు మన శరీరానికి కావలసిన విటమిన్ సి శాతాన్ని ఇది భర్తీ చేస్తుంది. ప్రత్యేకించి గాయాల పాలైనప్పుడు పచ్చిమిర్చి ఎక్కువగా తీసుకోవడం వల్ల ఆ గాయాలను సులభంగా తగ్గించుకోవచ్చు. అంతేకాదు. విటమిన్ 'సి' సమృద్ధిగా ఉండే పిచ్చిమిర్చిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తపోటు, కొన్ని రకాల క్యాన్సర్లు, ఎముకల సంబంధిత వ్యాధుల ముప్పు నుంచి బయటపడే అవకాశాలు అధికంగా ఉంటాయి. ❑

## చెలి చిట్కా



పెయింట్ వేసే బ్రష్‌లు గట్టిగా మారిపోతే షాంపు కలిపిన నీటిలో కాసేపు ఉంచి ఆ తర్వాత కడిగితే సరిపోతుంది.

# పచ్చి బఠాణీ రైస్



**కావలసినవి:** బాస్మతి బియ్యం - 2 కప్పులు, పచ్చి బఠాణీ - అరకప్పు, టొమాటో తరుగు - ఒక కప్పు, బంగాళ దుంప ముక్కలు - ఒక కప్పు, ఉల్లి తరుగు - అరకప్పు, పచ్చి మర్చి తరుగు - టీ స్పూను, పసుపు - అర టీస్పూను, అల్లం వెలులల్లి ముద్ద - అర టీ స్పూను, ధనియాల పొడి అర టీస్పూను, మిరపకారం - ఒక టీస్పూను, ఉప్పు - తగినంత.

**తయారీ :**
స్టౌమీద బాణలిలో నూనె వేసి కాగాక, గరం మసాలా, అల్లం వెల్లుల్లి ముద్దవేసి వేయించాలి. ఉల్లి తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, కొద్దిసేపు మూత ఉంచి తీసేయాలి. పచ్చిమిర్చి తరగుగు, బంగాళదుపం ముక్కలు జత చేసి మరోమారు వేయించాలి. టొమాటో తరుగు జతచేసి ముక్కలు మెత్తబడే వరకు వేయించి, కొద్దిసేపు మూత ఉంచి తీయాలి. పసుపు, మిరపకారం జత చేసి మరోమారు కలపాలి. ఉప్పు, ధనియాల పొడి జతచేసి బాగా కలిపాక, పుదీనా ఆకులు జతచేసి మరోమారు కలపాలి. వచ్చి బఠాణీ జతచేసి అన్నీ బాగా కలిసేలా కలియ బెట్టాలి. మూత ఉంచి సన్నని మంట మీద రెండు నిమిషాలు ఉడికించి మూత తీసేయాలి. తగినన్ని నీళ్లు జత చేసి మరి గించాక, కడిగిన బియ్యంవేసి కలియబెట్టి, ❑

# భక్తి బలం

జ్ఞానేశ్వరునక తనసోదరుడైన నిష్పత్తినా థుడు గురువు నీలకంఠదీక్షతు నకు తన అన్నగారైన అప్పయ్య దీక్షతులే గురువు. ఒక సమాయంలో అప్పయయదీక్ష తలకు, నీలకంఠ దీక్షతుల మధ్య ఆస్తి పంపక విషయం వచ్చింది. నీలకంఠదీక్షతులు తనకు ఆస్తి ఏమీ అక్కరలేదని తనకు జ్ఞానభిక్ష ప్రసాదింపుమని సోదరుని కోరుకున్నాడు. అప్పయ్యదీక్షులు తన తమ్ముని ప్రవర్తనను హర్షించాడు. అలా ఎందరు తమ్ముల్లుంటారు. జ్ఞానేశ్వరుడు, త్యాగ య్య, నీలకంఠదీక్షుతులు ఆదర్శ సోదరులు.

అప్పయ్యదీక్షతులు తన తమ్మునకు జ్ఞానమునే కాదు, ప్రాపంచిక సంపదను కూడా ప్రసాదిచాడు. అప్పయ్య దీక్షతులను సాక్షాత్తు ఈశ్వరండటారు. అలాంటి అన్నయ్య తన తమ్మునికి లౌకిక, అలౌకిక ములను ప్రసాదించాడు. ఒకసారి నీలకంఠ దీక్షితుడు దేవిమహాత్మ్యమును గూర్చి వివరించి చెబు తున్నాడు. పాండ్యరాజైన తిరుమల నాయకుడు అక్కడి ఉండి వినటం జరిగింది. ఇంత చిన్నవయసులోనే ఆధ్యాత్మిక విషయాలను కూడా అరటి పండు వలచి నోటికి పెట్టునట్లు చెప్పే నీలకంఠుని తన ముఖ్యమంత్రిగా నియమించదలచుకున్నాడు. నీలకంఠుడు ఆ ప్రతిపాదనను అంగీకరించాడు. నిజానికి జ్ఞాన మార్గంలో లేదా భక్తి మార్గం లో ప్రయాణిచడమంటే కత్తపైసాముచేసినట్లే అటు భక్తి సామ్రాజ్యాని, ఇటు ప్రాపంచిక రాజ్యాన్ని అతడు నడకవ టానికి సంసిదుడైనాడు. భక్తుడు లేదా జ్ఞాని ఎప్పుడు పిరికితనంతో వుండరు. పరిశుద్ధమైన నీతి నిజాయితీలతో రెండు గుర్రాలపై స్వారీచేసే వాడు నీలకంఠుడు. నీలకంఠునికి రాని విద్యలేదు. సుందరమూర్తి పాండ్యదేశంలో మహాశిల్పి. ఆయనచే పాండ్యరాజు తన భార్య శిల్పాన్ని చెక్కిస్తున్నప్పుడు అంతటో మహాశిల్పి రాజుగారి భార్య శిల్పాన్ని చెక్కలేకపోతు న్నాడు. కొన్ని రోజులు గడుస్తున్నాయి. ఈ విషయాన్ని నీలకంఠుల వారు గ్రహించారు. రాణిగారి శిల్పంలో కుడి తోడపై చిన్న రాతి పెచ్చు ఊడి పడిపోతోంది. ఎంతో ప్రయత్నించినా ఆ శిల్పికి కుదరలేదు. నీలకంఠుడు ఆ ప్రదేశంలో రాణికి పుట్టు మచ్చ ఉన్నదని, ప్రత్యామ్నాయంగా ఏం చేయాలో శిల్పికి చెప్పాడు. నీలకంఠుడు చెప్పినట్లు శిల్పి చేశాడు. ఈసారి విగ్రహం సరిగానే వచ్చింది. అయితే ఈ సంగతిరాజు గారికి తెల్సింది. రాణిగారి తోడపై పట్టుమచ్చ ఉన్నట్లు నీలకంఠులకు ఎలా తెలిసింది అని ఆలోచించాడు. నీల కంఠుల వారిపై అనుమానం వచ్చింది. భటులను నీలకంఠులవారిని బంధించి తెమ్మని ఆజ్ఞఇచ్చాడు. ఆ సమయంలో నీలకంఠులు మీనాక్షదేవికి హారతి ఇస్తున్నాడు. నీలకంఠుని అంతక్షేత్రంరాజు అపోహను గూర్చి తెలియ చేసింది. ఆ ఆరతి పళ్లెంలో మరింత కర్పూరం వేసి, మీనాక్షిదేవికి ఆరతిఇచ్చి. ఆ హారతి మంటలో తన రెండు కన్నులను పేల్చుకున్నాడు. ఈ వార్త తెలిసి రాజు పశ్చాత్తాపడ్డాడు. నీలకంఠుని ప్రవర్తనను శంకించినం దుకు కుమిలి పోయాడు. ఈ సంగతి నీలకంఠల వారికి తెలిసింది. పశాచ్ఛాతపం చెందిన మహారాజు పట్ల సాను భూతి ఏర్పడింది. అప్పుడు నీలకంఠులు మీనాక్షిని 105 శ్లోకాలతో ప్రార్థించాడు. అమ్మ కరుణ వలన కన్నులు తిరిగివచ్చాయి. అందరూ ఆనందించ్చారు. ప్రార్థనా బలం ఎంతటిదో అందరూ గ్రహించారు. ❑

ఆధ్యాత్మికం

# మెడ మెరుపు కోసం..

కంఠాభరణాలు, అందంగా కనిపించాలంటే మెడ చుట్టూ చర్మమూ మెరుస్తూ ఉండాలి. బ్యాక్‌నెక్ బ్లవుజు ధరించేటప్పుడు మెడ మురికిగా కనిపిస్తే దుస్తుల అందం తగ్గినట్టే. ఇలా కాకుండా నిపుణులు చెబుతున్న చిట్కాలివే..

**స్క్రబ్బింగ్‌తో..** అధికబరువు, పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోం, మధుమేహం, హార్మోన్లలో మార్పుల వల్ల మెడచుట్టూ చర్మం నలుపు అవుతుంది. ముఖం వరకే శుభ్రత పాటించడంతోనూ.. మెడ వద్ద మురికి పేరుకొని చర్మం నల్లగా మారుతుంది. కారణమేదైనా మెడ కూడా మెరిస్తేనే అలంకరణం తోడై.. ముఖం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. చెంచా శనగపిండి, అర చెంచా బియ్యప్పిండి, పావు చెంచా పసుపులో సరిపడేలా పాలు, అరచెక్క నిమ్మరసం కలిపి పేస్టులా చేయాలి. దీన్ని మెడ చుట్టూ రాసి పావుగంట ఆరనివ్వాలి. తడిపిన చేత్తో మృదువుగా స్కబ్ చేసి గోరు వెచ్చని నీటితో కడిగితే చర్మ రంధ్రాల్లో మురికి పోయి శుభ్ర పడుతుంది. చెంచా కలబంద గుజ్జుకు రెండు చెంచాల పెరుగు కలిపిన మిశ్రమాన్ని మెడ చుట్టూ రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి తడిచేత్తో మృదువుగా స్క్రబ్బింగ్ చేయాలి. చర్మంలో పేరు కున్న మురికి బయటకు వస్తుంది. పెరుగు చర్మాన్ని శుభ్రపరుస్తుంది. వారానికి 2,3సార్లు ఇలా చేస్తే క్రమేపీ చర్మం నలుపుదనం దూరమై, కాంతులీనుతుంది.



**బ్లీచింగ్..** చర్మం నలుపును దూరం చేసేందుకు బంగాళాదుంప బ్లీచింగ్ ఏజెంటుగా ఉపయోగపడుతుంది. ఇందులోని ఇనుము, సి విటమిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. తురిమిన బంగాళాదుంప గుజ్జును పల్చని వస్త్రంలో వేసి వడకట్టాలి. ఈ రసాన్ని మెడ చుట్టూ రాసి పావుగంటాగి కడగాలి. బంగాళా దుంపను చక్రాల్లా కోసం వాటితో చర్మంపై రుద్దుతూ పది నిమిషాల తర్వాత కడిగితే చాలు. ఇలా ఓ వారం చేస్తే ఫలితం కనిపిస్తుంది. ❑



# సిరీస్‌పై ఫోకస్ పెంచిన టీమిండియా

## నేడు ఇండోర్‌లో ఆసీస్‌తో మూడో టెస్ట్

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కీలకమైన మూడో టెస్టు బుధవారం ఇండోర్‌లో ప్రారంభం అవుతోంది. రెండుజట్లు ఇప్పటికే ఇండోర్‌లో తీవ్రస్థాయి కసరత్తుల్లో నిమగ్నం అయ్యాయి. ఇపుడు క్రికెట్‌ఫాన్స్ దృష్టిమొత్తం ఇండోర్‌స్టేడియంకు మారింది. మూడో టెస్టుపైనే రెండుజట్లు హోరాహోరీ పోరుకు దిగుతున్నాయి. ఇప్పటికే తొలిరెండు టెస్టుల్లో నెగ్గిన భారత్ సిరీస్‌పై కన్నేసింది. మూడో టెస్టులో నెగ్గినా లేదా డ్రాచేసుకున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ భారత్‌ఖాతాలోచేరుతుంది. తొలిరెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిన ఆస్ట్రేలియా సిరీస్‌సొంతంచేసుకునే అవకాశాన్ని కోల్పోయింది. అయితే డ్రాచేసే అవకాశం మాత్రం ఉంది. అయితే వారి ఫామ్‌ను బట్టిచూస్తే ఇది కష్టమనే చెప్పాలి. మూడో టెస్టుకు ప్యాట్‌కమిన్స్ దూరం కావడంతో స్టీవ్‌స్మిత్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. భారత టీమ్‌లో కెఎల్‌రాహుల్‌పై ఇపుడు పెద్ద డిబేట్‌నడుస్తోంది. వరుసగా విఫలం అవుతున్న రాహుల్‌ను పక్కనపెట్టిన సూపర్‌ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్‌కు అవకాశం ఇవ్వాలని అభిమానులు కోరుతున్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆడిన మూడు ఇన్నింగ్స్‌లో రాహుల్‌కేవలం 38 పరుగులుమాత్రమేచేసాడు. మరోవైపు ఈ ఏడాదిసెంచరీలమీద సెంచరీలుచేసిన శుబ్‌మన్‌గిల్‌మాత్రం బెంచ్‌కేపరిమితం అయ్యాడు. తొలిరెండు టెస్టులకు టీమిండియా వైస్‌కెప్టెన్‌గా ఉన్న రాహుల్‌ను ఆపదవినుంచి తప్పించారు. దాంతోమూడో టెస్టులో రాహుల్ ఆడేది అనుమానమే. అయితే మరో ఛాన్స్ ఇవ్వాలని భావిస్తే గిల్‌మరోసారి బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా టీమ్‌పరిస్థితికూడా సక్రమంగా లేదు. గాయాలతో జోష్ హేజిల్‌వుడ్, డేవిడ్ వార్నర్‌లు స్వదేశం వెళ్లిపోయారు. రెండో స్పిన్నర్‌గా వచ్చిన ఆగర్‌ను కూడా వెనక్కి పంపించారు. ఇక స్టీవ్‌స్మిత్, మార్నస్ లబుషేన్‌లు ఆశించినస్థాయిలో లేదు. సింపుల్‌గా చెప్పాలంటే ఆసీస్‌జట్టులో అయోమయపరిస్థితులున్నాయి. ఇక మూడో టెస్టులో జట్టుకు మార్పులుండే ఛాన్స్ ఉంది. కమిన్స్ స్థానంలో మిచెల్‌స్టార్క్, రెన్‌షా స్థానంలోగ్రీన్ తుదిజట్టులో ఆడే అవకాశం ఉంది. రెండో టెస్టులో ఆసీస్ కేవలం ఒక పేసర్‌తోమాత్రమే బరిలోకి దిగింది. ఇద్దరుపేసర్లతో బరిలోకి దిగాల్సివస్తేమాత్రం మాథ్యూకునెమన్ స్థానంలో బోలాండ్ తుదిజట్టులో ఆడే అవకాశం ఉంది. ఇండోర్ వికెట్ తొలిరెండురోజులు పేసర్లకు అనుకూలించే అవకాశం ఉంది. తుదిజట్లపరంగా టీమిండియాలో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్/కెఎల్‌రాహుల్, పుజారా, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శ్రీకర్‌భరత్, జడేజా, అక్షర్‌పటేల్, అశ్విన్, షమీ, సిరాజ్‌లుంటారు. ఇక ఆస్ట్రేలియా జట్టులో స్టీవ్‌స్మిత్ , ఉస్మాన్‌ఖవాజా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్, హ్యాండ్స్‌కాంబ్, గ్రీన్, క్యారీ, స్టార్క్, మర్ఫీ లయన్, బొలాండ్‌లు ఉంటారు.



# వాంఖడే స్టేడియంలో సచిన్ నిలువెత్తు విగ్రహం

**ముంబయి:** క్రికెట్ దేవుడుగా భావించే సచిన్‌టెండూల్కర్‌కు అరుదైన గౌరవం ఇవ్వాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌నిర్ణయించింది. అందుకే ఇక్కడి వాంఖడే స్టేడియంలో సచిన్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటుచేస్తోంది. ఏప్రిల్ 24న సచిన్ 50వ జన్మదినం జరుపుకోనున్నాడు. ఇందుకు సరిగ్గా ఒక్కరోజు ముందు ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని ఎంసిఎ అధికారులు నిర్ణయించారు. భారత క్రికెట్‌కు ఎనలేని సేవచేసిన సచిన్‌కు కృతజ్ఞతగా ఈ విగ్రహం ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ఇందుకు సచిన్‌సైతం అంగీకరించాడు. విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటుచేయాలన్న అంశంపై ఇంకా నిర్ణయానికి రాలేదని ఎంసిఎ అధ్యక్షుడు అమోల్‌కాలే తెలిపారు. సచిన్ భారతరత్న అందుకున్న క్రీడాకారుడని, క్రికెట్‌కు ఏస్థాయిలో కృషిచేసాడో అందరికీ తెలుసునని అందుకే ఉడతాభక్తిగా ఆయన్ను ఇలా గౌరవించాలనిభావిస్తున్నట్లు తెలిపారు. వాంఖడే స్టేడియంలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్ స్టాండ్ ఉంది. ఇక్కడే సచిన్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. అంతేకాదు 2011లో వన్డే వరల్డ్‌కప్‌నెగ్గి తన చిరకాల వాంఛను సచిన్‌పూర్తిచేసింది కూడా ఇక్కడే. ఇలాసచిన్‌కెరీర్‌లో ఎన్నో మరిచిపోలేని ఘటనలకు సాక్షీభూతం అయిన వాంఖడే స్టేడియంలో ఇపుడు ఆతని నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయడం విశేషం. దేశంలో ఇలాంటి విగ్రహాలు అత్యంత అరుదుగా మాత్రమే ఏర్పాటుచేస్తారు. నాగ్‌పూర్‌లోని విసిఎ స్టేడియం, ఆంధ్రలోని విడిసిఎ స్టేడియం, ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలలో మాజీ లెజెండ్ సికెనాయుడు విగ్రహం ఉంది. ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలోనే ఆసీస్ భారత్‌జట్లమధ్య మూడో టెసున టజరుగుతోంది. టెండూల్కర్ తన కెరీర్‌లో 200 టెస్టుమ్యాచ్‌లు 463వన్డేలు ఆడాడు. తన కెరీర్‌లో వందశతకాలు సాధించినఏకైక క్రికెటర్‌గా నిలిచాడు.

## బోర్డర్‌గవాస్కర్ మూడోటెస్టుకోసం

# ఎర్రమట్టితో ఇండోర్‌పిచ్

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో మూడో టెస్టు ఇండోర్ వేదికగా బుధవారం ప్రారంభం అవుతుంది. ధర్మశాల వేదికగా ఈ టెస్టు జరగాల్సి ఉన్నా బిసిసిఐ వేదికను ఇండోర్‌కు మార్చింది. తొలి రెండు టెస్టుల్లో భారత స్పిన్నర్ల దెబ్బకు గజగజలాడినఆసీస్‌కు ఇండోర్‌పిచ్ ఊరటనిచ్చేదిగా ఉంది. ఎర్రమట్టితోరూపొందించిన ఈపిచ్ పేస్, బౌన్స్‌కు అనుకూలిస్తుంది. పర్యాటక జట్టుకు ఇది ఒక గుడ్‌న్యూస్. స్టీవ్‌స్మిత్ నేతృత్వంలో బరిలోకి దిగుతున్న ఆసీస్ మిచెల్‌స్టార్క్, కామెరాన్‌గ్రీన్ చేరికతో బలంగా మారింది. ఇక పిచ్‌పరంగాచూస్తే నాగ్‌పూర్, ఢిల్లీ పిచ్‌లతోపోలిస్తే



ఇండోర్‌పిచ్‌మీద బ్యాటింగ్‌చేయడాన్ని బ్యాటర్లు ఆస్వాదిస్తారు. ఇండోర్‌పిచ్‌ను ఎర్రమట్టితో రూపొందించడంతో తొలుత పేస్, బౌన్స్‌కు అనుకూలిస్తుంది. బ్యాటర్లకు కూడా పిచ్‌నుంచి సహకారం అందుతుంది. బౌన్సీ పిచ్‌ల మీద ఆడటం ఆసీస్ ఆటగాళ్లకు కొట్టిన పిండి. ఇండోర్‌లో మొదటి ఇన్నింగ్స్ సగటు 353 పరుగులుగా ఉంది. భారత్ ఆసీస్ మూడో టెస్టుకోసమే మధ్యప్రదేశ్‌క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేకించి ముంబైనుంచి ఎర్రమట్టిని రప్పించి హోల్కర్‌స్టేడియంలో పిచ్‌ను రూపొందించింది. ఇటుకముక్కలతో ఈ ఎర్రమట్టిని తయారుచేసారు. ఉపరితలం గట్టిగా ఉండటంవల్ల బంతి ఎక్కువగా బౌన్స్ అవుతున్నది. ముంబయిలోని వాంఖడే, బ్రబౌర్న్ స్టేడియంలలోనూ బంతి ఇలాగే బౌన్స్ అవుతుంది.



# ఐపిఎల్‌సీజన్‌మొత్తం అందుబాటులో ఉంటా!: ఇంగ్లండ్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్

**చెన్నై:** ఐపిఎల్ 2023సీజన్‌చివరి అంకం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండబోడని జరుగుతున్న ప్రచారంపై చెన్నై సూపర్‌కింగ్స్ సూపర్‌రిచ్ క్రికెటర్ ఇంగ్లండ్ టెస్టుజట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ స్పందించాడు. న్యూజిలాండ్‌తోరెండో టెస్టులో పరుగు తేడాతో ఓటమి అనంతరం స్టోక్స్ మాట్లాడుతూ తాను ఐపిఎల్ సీజన్ మొత్తానికి అందుబాటులో ఉంటానని వెల్లడించాడు. తన ప్రస్తుత శారీరక స్థితిపై సిఎస్‌కె కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌తో తరచూ మాట్లాడుతున్నానని, ఐపిఎల్‌కోసం ఫిట్‌గా ఉండేందుకు తీవ్రంగా శ్రమిస్తానని తెలిపాడు. తన మోకాలి సమస్యలపై కూడ ఆస్టోక్స్ వివరణ ఇచ్చాడు. దీర్ఘకాలంగా వేధిస్తున్న మోకాలి సమస్యలపై పోరాటంచేస్తున్నానని ఫిజియోలు డాక్టర్లసాయంతో పైచేయి సాధించి పదేళ్లకెరీర్‌లో వందశాతం తన పాత్రకు న్యాయంచేసానన్నాడు. ఐపిఎల్ తర్వాత తన దృష్టి మొత్తం యాషెస్ సిరీస్‌పైనే ఉంటుందని, ప్రతిష్టాత్మక సిరీస్‌లో బెస్ట్ స్ట్రోక్స్ ఇచ్చేందుకు కృషిచేస్తానన్నాడు. ఐపిఎల్ ఫైనల్‌మ్యాచ్‌జరిగే తేదీకి అంటే మే 28 సరిగ్గా నాలుగురోజుల తర్వాత జూన్ ఒకటవ తేదీనుంచి ఇంగ్లండ్ ఐర్లాండ్‌తో టెస్ట్‌మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఆతర్వాత వెంటనేజూన్ 16వ తేదీనుంచి స్వదేశంలో ఆస్ట్రేలియాతో ఐదుమ్యాచ్‌ల యాషెస్‌సిరీస్ ఉంటుంది.

# భారత్ అధికారులను జీవితాంతం గుర్తుంచుకుంటా..!

## పాక్ దిగ్గజ ఫాస్ట్‌బౌలర్ వసీమ్ అక్రమ్



**కరాచి:** పాకిస్థాన్ ఫాస్ట్‌బౌలర్ దిగ్గజం వసీం అక్రమ్ తన భార్య చనిపోయినపుడు భారత్ అధికారులు స్పందించిన తీరు ఎన్నటికీ మరువలేనని వివరించాడు. అక్రమ్‌భార్య హుమా అక్రమ్ 2009లో చెన్నైలోని ఒక ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. నాటి అనుభవాలను గుర్తుచేసుకున్న అక్రమ్ భారత్ అధికారులు విశేషంగా స్పందించినట్లు తెలిపారు. తన భార్య గుండె, కిడ్నీ సమస్యలతో బాధపడుతుండటంతో అమ్ ఆమెను తీసుకుని 2009 అక్టోబరులో సింగపూర బయలుదేరారు. ఇంధనం నింపుకోడంకోసం విమానం చెన్నై ఎయిర్‌పోర్టులో దిగింది. ఆసమయంలోనే హుమా అపస్మారకస్థితిలోకి వెళ్లింది. ఆసమయంలో అక్రమ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. భారత వీసా లేకపోవడంతో దిక్కుతోచనిస్థితిలోకి వెళ్లిపోయాడు. చెన్నై ఎయిర్‌పోర్టులోని కొందరు సెక్యూరిటీ అధికారులు, కస్టమ్స్ ఇమ్మిగ్రేషన్ అధికారులు అక్రమ్‌ను గుర్తుపట్టారు. వీసాగురించి బాధపడకండి ముందు మీభార్యను ఆసుపత్రికి తీసుకెళ్లండి వీసా సంగతి మేంచూస్తాం అని చెప్పారు. తన జీవిత చరిత్ర సుల్తాన్ ఎ మెమోయిర్ గురించి ఒక క్రీడా మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. ఒక క్రికెటర్‌గా, ఒక మనిషిగా వారి సాయాన్ని నేనెప్పటికీ మరిచిపోలేనని అక్రమ్ తన జీవితచరిత్రలో రాసుకున్నాడు.



# టి20 ప్రపంచకప్‌కు భారత్ మహిళాజట్టు క్వాలిఫై!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాలో ముగిసిన మహిళల టి20 ప్రపంచకప్‌లో రెండు గ్రూప్‌లలో మొదటి మూడుస్థానాల్లో నిలిచిన జట్టు 2024 టి20 ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించాయి. ఇందులోభారత జట్టుకూడా ఉంది. గ్రూప్వన్‌నుంచి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా గ్రూప్2నుంచి ఇంగ్లండ్, భారత్,వెస్టిండీస్ క్వాలిఫై అయ్యాయి. బంగ్లాదేశ్ వేదికగా జరిగే ఈమెగా టోర్నీలో మొత్తం పదిజట్లు పాల్గొంటాయి. ఇందులో ఆరుజట్లు నేరుగా క్వాలిఫైకాగా పాయింట్లపట్టికలో మెరుగైన స్థానంలో ఉన్న పాకిస్థాన్‌కూడా ఈటోర్నీకి అర్హత సాధించింది. ఆతిథ్య జట్టుగా బంగ్లాదేశ్ క్వాలిఫై అయింది. 2024 ఆరంభంలో జరిగే గ్లోబల్ క్వాలిఫయర్‌లో మిగిలిన రెండు బెర్తులు ఖరారవుతాయి. 2023 టి20 ప్రపంచకప్‌లో భారత్‌కు నిరాశే ఎదురయింది. కీలకమైన సెమీస్‌లో బలమైన ఆసీస్‌పై చివరివరకూ పోరాడి ఐదుపరుగులతేడాతో ఓటమి పాలయింది. దక్షిణాఫ్రికాతో టైటిల్‌పోరులో ఆస్ట్రేలియా 19 పరుగుల తేడాతో విజయంసాధించి ఆరోసారి ఛాంపియన్‌గా నిలతిచినసంగతి తెలిసిందే.

# వాణిజ్యం

# బిలియనీర్ నంబర్‌వన్‌గా మళ్లీ ఎలాన్ మస్క్


**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** ప్రపంచ కుబేరుల జాబితాలో ఎలాన్ మస్క్ మరోసారి అగ్రస్థానానికి చేరారు. బ్లూమ్‌బెర్గ్ సూచి ప్రకారం సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి మస్క్ ఆస్తుల విలువ సుమారు 187.1 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతోఆయన ఇప్పటి వరకు ప్రథమ స్థానంలో ఉన్న ఎల్‌విఎంహెచ్ ఛైర్మన్ బెర్నార్డ్ ఆర్నాల్ట్‌ను వెనక్కి నెట్టేసినట్లైంది. ప్రస్తుతం ఆర్నాల్ట్ ఆస్తుల విలువ 185.3 బిలియన్ డాలర్లుగా ఉంది. తాజాగా టెస్లా షేర్ల విలువ పెరగడంతో మస్క్ మరోసారి ఈ సూచీలో అత్యున్నత స్థానానికి చేరారు. వాస్తవానికి గతేడాది నవంబరు–డిసెంబర్ మధ్యలో టెస్లా అధిపతి మస్క్ ఆస్తుల విలువ ఏకంగా 200 బిలియన్ డాలర్లు పతనమైంది. ఈ క్రమంలో చరిత్రలో అత్యంత భారీగా సంపదను కోల్పోయిన వ్యక్తిగా రికార్డు సృష్టించినట్లు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కూడా ప్రకటించింది. 2021లో నవంబర్‌లో 340 బిలియన్ డాలర్లున్న ఆస్తులు గతేడాది చివర్లో దాదాపు 137 బిలియన్ డారల్లకు పడిపోయాయి. దీంతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ ప్రపంచ కుబేరుడి స్థానం దక్కించుకున్నారు. మస్క్ కంపెనీ టెస్లా షేర్లు కొవిడ్, చైనా లాక్‌డౌన్‌ల కారణంగా 65శాతం విలువ కోల్పోయాయి. 2022 సంవత్సరం టెస్లాకు అత్యంత దారుణంగా గడిచిందని నిపుణులు చెబుతున్నారు. ఆ కంపెనీ దాదాపు 700 బిలియన్ డాలర్లు కోల్పోయింది. మస్క్ గతేడాది మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలుచేశారు. అనంతరం దాని పునర్ వ్యవస్థీకరణపై దృష్టిపెట్టారు. ఆ సంస్థ



రోజుకు 4 మిలియన్ డాలర్లు కోల్పోతోందని నవంబర్‌లో ట్విట్టర్‌లో పేర్కొన్నారు. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టి దాదాపు 50శాతం మందికిపైగా ఉద్యోగులను తొలగించారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో మొదలైన దేశీయ సూచీలు, కొద్ది సేపటికే నష్టాల్లోకి మళ్లాయి. రోజంతా ఒడుదుడుకులకు లోనయ్యాయి. జిడిపి గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో మెటల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 326.23 పాయింట్లు క్షీణించి 58,962.12 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 88.75 పాయింట్లు క్షీణించి 17,303.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఎంఅండ్ఎం, ఏసియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభపడగా, టాటా స్టీల్, రిలయన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు మరోసారి పరుగులు పెట్టాయి. కంపెనీ దివాలా ప్రక్రియపై ఎన్‌సిఎల్‌ఎటి స్టే విధించడంతో ఎఫ్అండ్ఒ విభాగంలో నుంచి తొలగించాలన్న నిర్ణయాన్ని ఎన్ఎస్ఇ ఉపసంహరించుకుంది. దీంతో సోమవారం 6.44 శాతం పెరగ్గా, మంగళవారం 6.26 శాతం మేర పుంజుకొని రూ.194.40 వద్ద నిలిచింది. అదానీ గ్యాస్, అదానీ ట్రాన్స్ మిషన్ మినహా ఆ గ్రూపునకు చెందిన షేర్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్ షేరు ఏకంగా 14.90శాతం లాభంతో రూ.177.85 పెరిగి రూ.1371 వద్ద స్థిర పడింది.




# వేదాంత షేరు పతనం

**ముంబై, ఫిబ్రవరి 28:** ప్రస్తుతం దేశంలోని చాలా కంపెనీలు తమ అప్పుల భారాన్ని తగ్గించుకోవడం కోసం సతమతమవుతున్నాయి. ఇటీవల అదానీ గ్రూప్ కంపెనీల విషయంలోనూ ఇన్వెస్టర్లు ఆందోళన చెందడానికి వెనుక అసలు కారణం కూడా అధిక రుణాలే. వరుసగా 8 ట్రేడింగ్ సెషన్ల నుంచి వేదాంత లిమిటెడ్ షేర్లు క్షీణించాయి. రానున్న కాలంలో గ్రూప్ 2 బిలియన్ డాలర్ల నిధులను సేకరించడం ప్రారంభం కానుందనే అంచనాల తరుణంలో స్టాక్ మంగళవారం ఏకంగా 9శాతం క్షీణించింది. ఇంట్రాడేలో ఈస్టాక్ 5.24 శాతం నష్టంలో రూ.272.30 వద్ద ట్రేడయింది. గత 8 రోజులుగా స్టాక్ ధర ఏకంగా 15శాతం పడిపోయింది. గ్లోబల్ రేటింగ్స్ సంస్థ ఎస్‌అండ్‌పి మైనింగ్ బిలియనీర్ అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంత రిసోర్సెస్ గురించి ఒక నివేదికలో పేర్కొంది. సమీప భవిష్యత్తులో కంపెనీ రెండు బిలియన్ డాలర్ల నిధులను సేకరించాలని చూస్తోందని అందులో తెలిపింది. దీని కోసం కంపెనీ ఇటీవల తన అంతర్జాతీయ జింక్ ఆస్తులను హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ విక్రయించాలని యోచిస్తోంది. అయితే దీనికి భారత ప్రభుత్వం అంగీకరించ లేదు. కేంద్రం మోకాలు అడ్డుపెడితే కంపెనీ క్రెడిట్ రేటింగ్ వెంటనే ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని రేటింగ్‌సంస్థ స్పష్టం చేసింది. దాదాపు 20 యేళ్ల కిందట ప్రైవేటీకరించబడిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ కంపెనీలో కేంద్ర ప్రభుత్వానికి దాదాపు 29.54శాతం వాటా ఉంది. అందువల్ల వేదాంత రిసోర్సెస్ తన ఆస్తులను విక్రయించాలనే ప్లాన్‌కు ప్రభుత్వం అనుకూలంగా లేదు. ఆస్తుల మదింపుతో సహా ప్రభుత్వం అనేక ఆందోళనలను లేవనెత్తింది. ఈ ఆస్తులను వేదాంత రిసోర్సెస్ దాదాపు 3 బిలియన్ డాలర్లకు విక్రయించాలని చూస్తోంది.

# ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 9శాతానికి వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ఆర్‌బిఐ వరుసగా కీలక రెపో రేటును పెంచుతూ వస్తుండడం బ్యాంకు డిపాజిట్లను ఆకర్షణీయంగా మార్చేసింది. గతేడాది మే నుంచి ఇప్పటి వరకు ఆర్‌బిఐ రెపోరేటును 2.50 శాతం పెంచింది. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఈ రేటు కీలకంగా పనిచేస్తుంది. అంతేకాకుండా ఫిక్స్‌డ్ డిపాజిట్ల రేట్లు కూడా రెపో రేటు ఆధారంగా చలిస్తుంటాయి. ప్రముఖ వాణిజ్య బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లు 7శాతంగా ఉంటే, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు గరిష్టంగా 9శాతం వరకు ఆఫర్ చేస్తున్నాయి. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు వివిధ కాల వ్యవధి కలిగిన ఎఫ్‌డిలపై 4.50–9శాతం మధ్య రేట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు అయితే అర శాతం అధికరేటు లభిస్తుంది. అంటే గరిష్టంగా 9.50శాతం రేటుకు ఎఫ్‌డి చేసుకోవచ్చు. 1001 రోజుల డిపాజిట్‌పై ఈ రేటు అమల్లో ఉంది. ఇసాఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4.50శాతం నుంచి గరిష్టంగా 8.10 శాతం వరకు ఎఫ్‌డిలపై రేట్లను అమలు చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు అరశాతం అదనపు రేటు లభిస్తుంది. 999 రోజుల డిపాజిట్లపై 8.10 శాతం అమల్లో ఉంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.75శాతం నుంచి 8.10 శాతం వరకు వివిధ కాలవ్యవధి డిపాజిట్లపై రేట్లను ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు అరశాతం అధిక రేటు లభిస్తుంది. ఫిన్ కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కనిష్టంగా 3శాతం, గరిష్టంగా 8.11శాతం రేటును ఎఫ్‌డిలపై ఆఫర్ చేస్తోంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.75శాతం నుంచి 8శాతం వరకు అమల్లో ఉన్నాయి. 560 రోజుల డిపాజిట్‌పై 8శాతం రేటు పొందవచ్చు. సీనియర్ సిటిజన్లకు ఇదే డిపాజిట్‌పై 8.75శాతం రేటును ఆఫర్ చేస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4శాతం నుంచి 8శాతం మధ్య రెట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు 0.75శాతం అధిక రేటును ఆఫర్ చేస్తోంది. 700 రోజుల డిపాజిట్‌పై సాధారణ కస్టమర్లు 8శాతం, 60 యేళ్లు నిండిన వారు 8.75శాతం రేటును పొందవచ్చు. సూర్యోదయ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 4.5శాతం నుంచి 8.51శాతం మధ్య రేట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు పావు శాతం అధిక రేటును ఇస్తోంది.




# ఆర్‌బిఐ గవర్నర్‌తో బిల్ గేట్స్ చర్చలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ప్రపంచ కుబేరుల్లో ఒకరు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు 'బిల్ గేట్స్ మంగళవారం ముంబైలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ని కలిసి విస్తృత చర్చలు జరిపారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఆర్‌బిఐ ఒక ట్వీట్ ద్వారా తెలిపింది. మోస్ట్ పాపులర్ బిజినెస్ మ్యాన్ అయిన బిల్ గేట్స్ ఆరోగ్యం, విద్య, ఇతర రంగాలలో వ్యాపార అవకాశాలను అన్వేషించడానికి భారతదేశంలో ప్రత్యేక పర్యటనలో ఉన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాల మాదిరిగానే భారతదేశంలో వనరులు పుష్కలంగా ఉన్నాయి. ప్రతి రంగంలోనూ భారతదేశంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఎంతటి పెద్ద సమస్యలనైనా ఒకేసారి ఎదుర్కొనే సత్తా భారతదేశానికి ఉందని, అనేక విషయాల్లో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించగలదని కూడా బిల్ గేట్స్ ఇండియాను కొనియాడారు. భారత్‌ను చూస్తే భవిష్యత్తుపై ఆశ కలుగుతోందని, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశమైనప్పటికీ, ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచే పనులు ఎన్నో చేయగలుగుతోందని ఇటీవల గొప్పగా ప్రశంసించారు.




# 4.5 లక్షల కోట్లకు సెమీకండక్టర్ల మార్కెట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** దేశీయంగా స్మార్ట్‌ఫోన్ల దగ్గరి నుంచి వేరబుల్ పరికరాల వరకు, కంప్యూటర్ల నుంచి డేటా స్టోరేజ్‌ల వరకు అన్ని రకాల ఉత్పత్తులకు భారీ గిరాకీ ఉంది. ఈ నేపథ్యంలో భారత సెమీకండక్టర్ మార్కెట్ 2026 నాటికి రూ.4.55 లక్షలకోట్లతో గణనీయమైన వృద్ధిని సాధించనుందని ఒక నివేదిక తెలిపింది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న డిమాండ్‌కు తోడు దేశీయంగా ప్రభుత్వం పిఎల్ఐ, డిఎల్ఐ వంటి పథకాల ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్న తరుణంలో ఈ వృద్ధిసాధ్యమని నివేదిక అభిప్రాయపడింది. ఇదేస్థాయి వృద్ధిని కొనసాగించడంవల్ల సెమీకండక్టర్ల గ్లోబల్ మార్కెట్లో భారత్ కీలకపాత్ర పోషించడంతో పాటు 2030 నాటికి రూ.7లక్షల కోట్లను అధిగమిస్తుందని తెలిపింది.

# కృత్రిమ మేధ రేసులో మెటా..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** బిగ్ టెక్ కంపెనీల మధ్య ఏఐ వార్ మొదలైంది. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ చాట్‌జిపిటితో ముందుకు వస్తుండగా, గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ బార్డ్ పేరిట చాట్‌జిపిటి తరహా ఏఐ టూల్‌ను అభివృద్ధిచేస్తోంది. ఈ విషయంలో తామేమీ తక్కువ కాదంటోంది ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా. ఇందుకోసం కంపెనీలో ఓ ఉన్నతస్థాయి ప్రొడక్ట్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు మెటా చీఫ్ ఎగ్జిక్యూటివ్ మార్గ్ జుకర్‌బర్గ్ తాజాగా ప్రకటించారు. ఇందులో భాగంగా తొలుత వాట్సాప్, ఇన్‌స్టాలో చాట్‌జిపిటి తరహా సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. కృత్రిమ మేధకు సంబంధించి ఓ టీమ్‌ను ఏర్పాటు చేశామని, దానికి మెటా చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ క్రిస్ కాక్స్ నేతృత్వం వహిస్తారని జుకర్‌బర్గ్ తెలిపారు. ఈ టీమ్ భవిష్యత్‌లో వివిధ రూపాల్లో ప్రజలకు సంబంధించి అన్ని అవసరాలు తీర్చేవిధంగా ఏఐ పర్సనాస్‌ను రూపొందించనుందని తెలిపారు. ఇందు కోసం కొంత ఫౌండేషన్ వర్క్ అవసరమన్నారు. ప్రస్తుతానికి టెక్ట్స్, ఇమేజెస్, విడియో, బహుళ మోడల్ రూపంలో అందించగలిగే అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఓ వైపు మాంద్యం భయాలు వెంటాడుతుండడం, వృద్ధి నెమ్మదించడం వంటి కారణాలతో వేలాది ఉద్యోగాలను బిగ్ టెక్ కంపెనీలు తొలగిస్తున్నాయి. మరోవైపు ఏఐపైనా దృష్టిపెడుతున్నాయి. ఈ విషయంలో ఒకదాన్ని మించి మరొకటి పోటీపడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ బింగ్ చాట్‌బాట్‌ను తీసుకురాగా, గూగుల్ కూడా బార్డ్‌ను ప్రకటించింది. స్నాప్‌చాట్ కూడా తమ యాప్‌లో చాట్‌జిపిటి తరహా బాట్‌ను జోడిస్తున్నట్లు ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.